www.aakshitha.com
People's voice
# ఆక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY
epaper.aakshitha.com
బుధవారం 23, ఏప్రిల్ 2025 | సంపుటి : 15 సంచిక : 179 | పేజీలు : 8 , + ట్యాబ్ 8 వెల : రూ.5.00
Nalgonda, Ranga Reddy, Hyderabad, Khammam, Warangal, Mahabub Nagar, Karim Nagar, Amaravathi, Uttarandhra | చీఫ్ ఎడిటర్ : యం.దాస్
akshithanews akshithatelugudaily

AKSHITHA TV
ప్రతిక్షణం... ప్రజాపక్షం






## తెలంగాణ ఇంటర్ ఫలితాలు విడుదల

వివరాలు 2లో..

- మరోమారు సత్తా చాటిన అమ్మాయిలు
- ఫస్టియర్ ఫలితాల్లో 65.96 శాతం ఉత్తీర్ణత
- సెకండియర్‌లో 65.65 శాతం ఉత్తీర్ణత నమోదు
- ఫలితాలు విడుదల చేసిన మంత్రి భట్టి

## కొందరు రేవంత్ సైన్యంలా పనిచేస్తున్నారు

- మూడేళ్లలో మళ్లీ అధికారంలోకి వస్తాం
- అప్పుడు తప్పు చేసిన వారిని వదిలిపెట్టం
- లగచర్ల బాధితులకు న్యాయం చేయాలి
- లేదంటే మరోమారు సుప్రీంను ఆశ్రయిస్తాం
- మీడియా సమావేశంలో కేటీఆర్ హెచ్చరిక

వివరాలు 2లో..





## ధరణి భారంగా మారడంతోనే భూభారతి

వివరాలు 2లో..

- భూమిలేని నిరుపేదలకు ఇందిరమ్మ పట్టాలు
- రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

ధరణి పోర్టల్ ప్రజలకు భారంగా మారిందని, అందుకే భూ భారతి తీసుకొచ్చాం అని రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు. ఇక, నలుగురు వ్యక్తులు చేసిన చట్టమే ధరణి.. ధరణి పోర్టల్ అమలు చేసే సమయంలో వంద రోజులు రిజిస్ట్రేషన్లు జరగలేదని ఆరోపించారు.



## రైతుల గురించి మాట్లాడే అర్హత బిఆర్ఎస్‌కు లేదు


పిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్

వార్త 2లో

## ముగిసిన సిఎం రేవంత్ రెడ్డి పర్యటన

### నేడు హైదరాబాద్‌కు తిరిగి రాక

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రిరేవంత్ రెడ్డి నేతృత్వంలోని తెలంగాణ రైజింగ్ ప్రతినిధి బృందం జపాన్ పర్యటన విజయవంతంగా ముగిసింది. ఈ పర్యటన ద్వారా రాష్ట్రానికి భారీ స్థాయిలో పెట్టుబడులు, ఉద్యోగావకాశాలు వచ్చాయి. ఇప్పటివరకు మొత్తం రూ.12,062 కోట్ల విలువైన పెట్టుబడులు, దాదాపు 30,500 ఉద్యోగాలు ఈ పర్యటన ద్వారా సాధ్యమయ్యాయి.



వార్త 6లో



## హిరోషిమాను సందర్శించిన సిఎం బృందం

### అణుదాడి మృతులకు నివాళి



వార్త 6లో



## నేడు హైదరాబాద్ స్థానిక ఎమ్మెల్సీ ఎన్నిక

మజ్లిస్, బిజెపి మధ్యే పోటీ
భారీగా ఏర్పాట్లు చేసిన అధికారులు

వార్త 2లో



## భారత్‌తో వాణిజ్య ఒప్పందం బలోపేతం

- ఇరు దేశాలు పరస్పరం ఇచ్చిపుచ్చుకునే ధోరణి
- రాజస్థాన్ పర్యటనలో యూఎస్ వైస్ వాన్స్ వెల్లడి

4లో



వార్త 2లో

## చిత్ర పరిశ్రమకు ప్రభుత్వ ప్రోత్సాహం

గద్దర్ అవార్డుల ఏర్పాటు అందుకే ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క

# ధరణి భారంగా మారడంతోనే భూభారతి

## భూమిలేని నిరుపేదలకు ఇందిరమ్మ పట్టాలు

## రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

**భువనగిరి, అక్షిత ప్రతినిధి :**

ధరణి పోర్టల్ ప్రజలకు భారంగా మారిందని, అందుకే భూ భారతి తీసుకొచ్చాం అని రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు. ఇక, నలుగురు వ్యక్తులు చేసిన చట్టమే ధరణి.. ధరణి పోర్టల్ అమలు చేసే సమయంలో వంద రోజులు రిజిస్ట్రేషన్లు జరగలేదని ఆరోపించారు. యాదాద్రి జిల్లాలోని వలిగొండ మండల కేంద్రంలో భూ భారతి అవగాహన సదస్సులో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. భూ భారతి చట్టం అందరి ఆమోదయోగ్యంతో చేశామని తేల్చి చెప్పారు. మే 1వ తేదీ నుంచి 28 జిల్లాలోని ఒక్కో మండలాన్ని పైలట్ ప్రాజెక్టుగా సెలెక్ట్ చేసుకుని అమలు చేస్తాం అని మంత్రి శ్రీనివాస్ రెడ్డి వెల్లడించారు. ఇక, రాష్ట్రంలో భూమి లేని నిరు పేదలకు ఇందిరమ్మ భూమీ పట్టాలు ఇస్తామని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు. కేసీఆర్ ఇచ్చిన హామీలు అమలు చేయలేదు.. కానీ, వీఆర్ఓ వ్యవస్థ రద్దు చేశాడని మండిపడ్డాడు. అధికారులు భూ భారతి చట్టాన్ని దుర్వినియోగం చేస్తే కఠి చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ భూ భారతి పోర్టల్ వాళ్ల ప్రతి ఒక్కరు సులభంగా భూ సమస్యలను పరిష్కారం చేసుకోవచ్చని చెప్పుకొచ్చారు.

# రైతుల గురించి మాట్లాడే అర్హత బిఆర్ఎస్‌కు లేదు

## పిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్

**నిజామాబాద్, అక్షిత ప్రతినిధి :**

నూతన సాంకేతిక పరిజ్ఞానం రైతులకు అందించటమే రైతు మహోత్సవం ప్రధాన లక్ష్యం అని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ తేల్చి చెప్పారు. నిజాం సాగర్, శ్రీరాం సాగర్ ప్రాజెక్టుల పూడికను తీయటానికి త్వరలో టెండర్లు పిలుస్తామని ఆయన వెల్లడించారు. అయితే, బీఆర్ఎస్ రైతుల వ్యతిరేక పార్టీ.. బీఆర్ఎస్ రైతులను నట్టేటా ముంచిందని ఆరోపించారు. రైతుల గురించి మాట్లాడే అర్హత బీఆర్ఎస్ పార్టీకి లేదని ఎమ్మెల్సీ మహేష్ గౌడ్ పేర్కొన్నారు. నిజామాబాద్ జిల్లాలో పర్యటించిన కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ మీడియాతో మాట్లాడుతూ.. మాది రైతు ప్రభుత్వం.. అందుకే నిజామాబాద్ లో రైతు మహోత్సవం నిర్వహిస్తున్నామన్నారు. నిజామాబాద్ జిల్లాలో కొత్త షుగర్ ఫ్యాక్టరీ ఏర్పాటు చేస్తామని ఎమ్మెల్సీ మహేష్ గౌడ్ తెలిపారు. 10 ఏళ్ళల్లో నిజామాబాద్ జిల్లాకు బీఆర్ఎస్ పార్టీ ఏం చేసిందో కేటీఆర్, కేసీఆర్ చెప్పాలని డిమాండ్ చేశారు. ఇక, బీఆర్ఎస్ పని అయిపోయింది.. మళ్ళీ మాదే అధికారం, రాబోయే ఎన్నికల్లో 90 నుంచి 100 సీట్లు- గెలిచి అధికారంలోకి వస్తామని ధీమా వ్యక్తం చేశారు. అలాగే, కేసీఆర్ ఫామ్ హౌస్ కి పరిమితం అయ్యారు.. ఇన్ డైరెక్ట్ గా బీజేపీకి మద్దతిచ్చి బీఆర్ఎస్ ఆత్మహత్య చేసుకుంది అని పేర్కొన్నారు. వచ్చే ఎన్నికల నాటికి తెలంగాణ ముఖ చిత్రంలో బీఆర్ఎస్ అనేది ఉండదని మహేష్ కుమార్ గౌడ్ చెప్పుకొచ్చారు.

# నేడు హైదరాబాద్ స్థానిక ఎమ్మెల్సీ ఎన్నిక

## మజ్లిస్, బిజెపి మధ్యే పోటీ

## భారీగా ఏర్పాట్లు చేసిన అధికారులు

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

హైదరాబాద్ జిల్లా స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికకు సర్వం సిద్ధమైంది. బుధవారం 23న జీహెచ్ఎంసీలో హైదరాబాద్ జిల్లా స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికలు జరగనున్నాయి. ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 4 వరకు పోలింగ్ జరగనుంది. ఈఎన్నికకు సంబంధించి 25న కౌంటింగ్ చేసి ఫలితాల ప్రకటిస్తారు. జీహెచ్ఎంసీ ప్రధాన కార్యాలయంలోనే పోలింగ్, కుటింగ్ కు ఏర్పాట్లు- చేశారు. న్నికకు ఎక్స్ అఫిషియో సభ్యులు, కార్పొరేటర్లకు రెండు వేరువేరు పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు- చేశారు. ఎంఐఎం, బీజేపీ పార్టీల మధ్య జరగనున్న ఎమ్మెల్సీ పోటీ జరగనుంది.. ఎంఐఎం అభ్యర్థిగా మీర్జా రియాజ్ ఉల్ హాసన్, బీజేపీ అభ్యర్థిగా గౌతమ్ రావు బరిలోకి దిగనున్నారు.. ఎన్నికలో మొత్తం ఓటర్ల సంఖ్య 112.. అందులో కార్పొరేటర్ల సంఖ్య 81.. ఎక్స్ ఆఫీషియో సభ్యుల సంఖ్య 31 ఉంది.. పార్టీల వారిగా బలాబలాలు చూస్తే.. ఎంఐఎంకు 41 కార్పొరేటర్లు, 9 ఎక్స్ ఆఫీషియో సభ్యులు మొత్తం 50 మంది ఓటర్లు ఉన్నారు. బీజేపీకి 18 కార్పొరేటర్లు, 6 ఎక్స్ ఆఫీషియో సభ్యులు మొత్తం 24 మంది ఓట్లు ఉన్నాయి. కాంగ్రెస్ కు ఏడుగురు కార్పొరేటర్లు, ఏడుగురు ఎక్స్ ఆఫీషియో సభ్యులు మొత్తం 14 మంది ఉండగా.. బీఆర్ఎస్‌కు15 కార్పొరేటర్లు, 9 ఎక్స్ ఆఫీషియో సభ్యులు మొత్తం 24 మంది ఓటర్లు ఉన్నారు. సరిపడ సంఖ్య బలం లేకున్నా తొలిసారి హైదరాబాద్ స్థానిక సంస్థల ఎన్నికల బరిలో నిలిచింది బీజేపీ.. 22 ఏళ్ళ తర్వాత హైదరాబాద్ జిల్లా స్థానిక సంస్థల ఎన్నికలకు పోలింగ్ జరగనుంది..

# చిత్ర పరిశ్రమకు ప్రభుత్వ ప్రోత్సాహం

## గద్దర్ అవార్డుల ఏర్పాటు అందుకే

## ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం చిత్ర పరిశ్రమను ప్రోత్సహిస్తోందని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అన్నారు. తెలుగు చిత్రాలను మాత్రమే కాదు.. ఉర్దూ చిత్రాలను కూడా ప్రోత్సహిస్తామని తెలిపారు. గద్దర్ తెలంగాణ చలన చిత్ర అవార్డులపై నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. తెలంగాణ గుండె చప్పుడును తన పాటల ద్వారా విశ్వవ్యాప్తం చేసిన గొప్ప వ్యక్తి గద్దర్. చిన్నారుల నుంచి వృద్ధుల వరకూ గద్దర్ బాణి, పాటలను అనుకరిస్తారు. గద్దర్ తన పాటలతో తెలంగాణ ఉద్యమానికి ఊపిరి పోశారు. ఆయన పేరు మీద అవార్డులు ప్రదానం చేయడం హర్షణీయం. హైదరాబాద్‌లో జరిగే చలన చిత్ర అవార్డులు ఘనంగా నిర్వహించాలి. అందుకు కావాల్సిన సహాయ సహకారాలను ప్రభుత్వం నుంచి అందిస్తామని అన్నారు. జూన్ 14న గద్దర్ తెలంగాణ ఫిల్మ్ అవార్డుల ప్రదానోత్సవం ఉంటుందని ఈ కార్యక్రమంలో పాల్గొన్న తెలంగాణ ఫిల్మ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఛైర్మన్ దిల్ రాజు పేర్కొన్నారు. హెచ్ఐసీసీ వేదిగా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు- తెలిపారు. 14 ఏళ్ల తర్వాత ప్రభుత్వం ఇస్తున్న ఈ పురస్కారాల ఎంపిక కోసం 15 మంది సభ్యులతో జ్యూరీ ఏర్పా-టైంది. జ్యూరీ కమిటీకి ఛైర్‌పర్సన్‌గా నటి జయసుధను ఎంపిక చేశారు. అన్ని విభాగాల్లో 1248 నామినేషన్లు రాగా వ్యక్తిగత కేటగిరీలో 1172, ఫీచర్ ఫిల్మ్, చిల్డ్రన్ ఫిల్మ్స్, డాక్యుమెంటరీ, ఫిల్మ్ క్రిటిక్స్, పుస్తకాలు తదితర కేటగిరిల్లో 76 దరఖాస్తులు అందినట్టు ఇటీవల వెల్లడించారు. అవార్డుల కోసం దరఖాస్తు చేసిన నామినేషన్లను ప్రస్తుతం జ్యూరీ సభ్యులు పరిశీలిస్తున్నారు.

# తెలంగాణ ఇంటర్ ఫలితాలు విడుదల

## మరోమారు సత్తా చాటిన అమ్మాయిలు

## ఫస్టియర్ ఫలితాల్లో 65.96 శాతం ఉత్తీర్ణత

## సెకండియర్‌లో 65.65 శాతం ఉత్తీర్ణత నమోదు

## ఫలితాలు విడుదల చేసిన మంత్రి భట్టి

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**







తెలంగాణ ఇంటర్ ఫస్టియర్, సెకండియర్ ఫలితాలు విడుదలయ్యాయి. ఇంటర్ ఫస్టియర్, సెకండియర్‌లో అమ్మాయిలు సత్తా చాటారు. ఫస్టియర్ ఫలితాల్లో 65.96 శాతం ఉత్తీర్ణత నమోదైంది. బాలికలు 73.83 శాతం, బాలురు 57.83 శాతం ఉత్తీర్ణత సాధించారు. ఫస్టియర్ పరీక్షలకు 4,88,430 మంది హాజరు కాగా 3,22,191 మంది ఉత్తీర్ణత సాధించారు. సెకండియర్‌లో 65.65 శాతం ఉత్తీర్ణత నమోదు కాగా, బాలికలు 74.21 శాతం, బాలురు 57.31 శాతం ఉత్తీర్ణత సాధించారు. సెకండియర్ పరీక్షలకు 5,08,582 మంది హాజరు కాగా, 3,33,908 మంది ఉత్తీర్ణత సాధించారు.మంగళవారం మధ్యాహ్నం 12 గంటలకు ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ఫిలాలు విడదల చేశారు. గతం కన్నా ఉత్తీర్ణత శాతం పెరిగింది. ఈ సారి ఇంటర్ ఫలితాలలో బాలికలదే హవా కొనసాగింది. 9.5 లక్షల మంది విద్యార్థులు ఇంటర్ పరీక్షలు రాశారు. గత నెల 5 నుంచి 25 వరకు ఇంటర్ పరీక్షలు జరిగిన సంగతి తెలిసిందే. ఫిబ్రవరి 3వ తేదీ నుంచి 22 వరకు ప్రాక్టికల్స్ నిర్వహించారు. ఇంటర్ ఫలితాలను విడుదల చేసిన అనంతరం ఆయన మాట్లాడారు. మొత్తం 9.97లక్షల మంది విద్యార్థులు పరీక్షలకు హాజరయ్యారని తెలిపారు. ఇక రీకౌంటింగ్, రీవెరిఫికేషన్‌కు సంబంధించిన వివరాలను ఇంటర్‌బోర్డు వెల్లడించింది. ప్రథమ సంవత్సరం ఫలితాల్లో మేడ్చల్ జిల్లా 77.21 శాతంతో మొదటి స్థానంలో.. 48.43 శాతంతో మహబూబాబాద్ జిల్లా చివరి స్థానంలో నిలిచాయి. ద్వితీయ సంవత్సరంలో ములుగు జిల్లా 80.12 శాతంతో టాప్‌లో ఉండగా.. కామారెడ్డి జిల్లా 54.93శాతంతో చివరి స్థానంలో నిలిచింది. ఇంటర్ ఫస్టియర్, సెకండియర్ ఫలితాలను డిప్యూటీ- సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, పొన్నం ప్రభాకర్ కలిసి విడుదల చేశారు. ఈ సందర్భంగా భట్టి విక్రమార్క మాట్లాడుతూ.. ఇంటర్ పాసైన విద్యార్థులకు రాష్ట్ర ప్రభుత్వం తరపున మనస్ఫూర్తిగా అభినందనలు తెలియజేసారు. భవిష్యత్‌లో కూడా విద్యార్థులంతా వారి ఉన్నత విద్య కోసం ఇంకా అడుగులు ముందుకు వేయాలని, వారి జీవితాల్లో అత్యుతన్నత స్థానాకలు ఎదగాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నటలు వెల్లడించారు. సీఎం రేవంత్ రెడ్డి ప్రత్యేకంగా జపాన్ పర్యటనలో ఉండి.. వారు నా ద్వారా ఈ సందేశాన్ని ఇవ్వాలని ప్రత్యేకంగా చెప్పారు. విద్యార్థులందరికీ సీఎం రేవంత్ తరపున అభినందనలు.. వారి భవిష్యత్ కోసం విద్యాశాఖ నిరంతరం పని చేస్తుందని సీఎం స్పష్టంగా తెలియజేయాలని కోరారు. విద్యార్థులందరికీ దగ్గరుండి బోధించిన అధ్యాపకులకు, పారదర్శకంగా ఫలితాలు ప్రకటించిన బోర్డుకు హృదయపూర్వకమైన అభినందనలు తెలియజేస్తున్నాని తెలుపుతూ భట్టి తన ప్రసంగాన్ని ముగించారు. ఇంటర్ పరీక్షలను ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా నిర్వహించామని బోర్డు కార్యదర్శి కృష్ణ ఆదిత్య తెలిపారు. 19 కేంద్రాల్లో పేపర్ల వాల్యుయేషన్ చేపట్టామన్నారు. రీ వెరిఫికేషన్, రీ కౌంటింగ్‌కు వారం గడువు ఇస్తున్నట్లు- చెప్పారు. మే 22 నుంచి సప్లిమెంటరీ పరీక్షలు నిర్వహిస్తామని తెలిపారు. రీ వెరిఫికేషన్‌కు రూ.600, రీ కౌంటింగ్‌కు రూ.100 ఫీజుగా నిర్ణయించినట్లు చెప్పారు. ఏప్రిల్ 23 నుంచి 30వ తేదీ వరకు దరఖాస్తు చేసుకోవచ్చు. రీకౌంటింగ్‌కు పేపర్‌కు రూ. 100 చొప్పున, రీవెరిఫికేషన్‌కు పేపర్‌కు రూ. 600 చొప్పున చెల్లించాల్సి ఉంటుంది. ఇదిలావుంటే ఇంటర్ పరీక్షల ఫలితాల విడుదల కోసం ముగ్గురు మంత్రులు రావడం, వారు కలిసి విడుదల చేయడం చర్చనీయాంశంగా మారింది. సాధారణంగా విద్యాశాఖ మంత్రి ఇంటర్ ఫలితాలను విడుదల చేస్తారు. విద్యామంత్రి లేని కారణంగా డిప్యూటి సిఎం భట్టి విక్రమార్క ఫలితాలు విడుదల చేస్తారని ముందే ప్రకటించారు. మంత్రి లేకుంటే ఉన్నత విద్యాశాఖ కార్యదర్శి లేదా సంబంధింత ఇంటర్మీడియట్ బోర్డు కార్యదర్శి ఫలితాలను ప్రకటించడం ఆనవాయితీ. అయితే విద్యాశాఖను తన వద్దే ఉంచుకున్న సీఎం రేవంత్ రెడ్డి జపాన్ పర్యటనలో ఉన్నారు. ఈ క్రమంలో డిప్యూటీ సీఎం, మరో ఇద్దరు మంత్రులు కలిసి ఫలితాలను విడుదల చేయడంపై సర్వత్రా విస్మయం వ్యక్తం చేస్తున్నారు. ఒక్క ఇంటర్ పరీక్ష ఫలితాల కోసం ఇంత హంగామా అవసరమా అని అసహనం వ్యక్తం చేస్తున్నారు. డిప్యూటీ- సీఎం ఫలితాలను విడుదల చేస్తారని ఇంటర్మీడియట్ బోర్డు ప్రకటించింది. అది కూడా సరిగ్గా మధ్యాహ్నం 12 గంటలకు అని చెప్పారు. కానీ డిప్యూటీ సీఎంతో పాటు ఇద్దరు మంత్రులు రావడం.. ఫలితాలను అర గంట ఆలస్యంగా విడుదల చేయడం అయోమయానికి గురి చేసింది.

# కొందరు రేవంత్ సైన్యంలా పనిచేస్తున్నారు

## మూడేళ్లలో మళ్లీ అధికారంలోకి వస్తాం

## అప్పుడు తప్పు చేసిన వారిని వదిలిపెట్టం

## లగచర్ల బాధితులకు న్యాయం చేయాలి

## లేదంటే మరోమారు సుప్రీంను ఆశ్రయిస్తాం

## మీడియా సమావేశంలో కేటీఆర్ హెచ్చరిక

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

కొందరు పోలీసులు రేవంత్ టీమ్‌లాగా పనిచేస్తున్నారని మాజీమంత్రి, బిఆర్ఎస్ వర్కింగ్ ప్రసిడెంట్ కెటిఆర్ అన్నారు.సీఎం రేవంత్‌రెడ్డి సర్కార్ వ్యవహార శైలిని, పోలీసుల తీరును ఎన్‌హెచ్ఆర్సీ తీవ్రంగా తప్పుబట్టింది. ఎన్‌హెచ్ఆర్సీ నివేదిక తర్వాతైనా రేవంత్‌రెడ్డి క్షమాపణలు చెప్పాలి. బాధ్యులైన పోలీసులను సర్వీసు నుంచి తొలగించాలి. లేదంటే సుప్రీం కోర్టును ఆశ్రయిస్తాం. హైకోర్టు స్టే ఇచ్చినా భూసేకరణ చేస్తున్నారని తెలిసింది. దానిని వెంటనే నిలిపివేయాలి. మూడేళ్లలో మా పార్టీ అధికారంలోకి వస్తుంది. అతి చేసే అధికారులపై కచ్చితంగా చర్యలు తీసుకుంటామని కేటీ-ఆర్ అన్నారు. లగచర్ల ఘటనపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్రంగా స్పందించారు. గిరిజనుల పట్ల జరిగిన అన్యాయాన్ని, పోలీసుల ప్రవర్తనను, రాష్ట్ర ప్రభుత్వ తీరును ఆయన తీవ్రంగా విమర్శించారు. లగచర్ల గ్రామస్తుల హక్కుల కోసం బీఆర్ఎస్ పోరాడుతుందంటూ ధంకా మోగించారు. బీఆర్ఎస్ బహిరంగ సభ కోసం లగచర్ల గిరిజన ఆడబిడ్డలు స్వచ్ఛందంగా లక్ష రూపాయలు విరాళంగా అందించారు. ఇది రాజకీయ సభలకు సాధారణంగా లభించే విరాళం కాదు, వారి ఆత్మబలమైన సంకేతం. బీఆర్ఎస్ లాంటి పార్టీ మాకు అండగా ఉంది కాబట్టే మేము ఈ సహాయం చేస్తున్నాం అని ఆడబిడ్డలు పేర్కొనడం విశేషం. ప్రభుత్వం 40 మంది లగచర్ల రైతులను అరెస్టు చేసి జైళ్లలో చిత్రహింసలకు గురిచేసిందని కేటీఆర్ ఆరోపించారు. ముఖ్యంగా హీర్యా నాయక్ అనే రైతుకు గుండెనొప్పి వచ్చినప్పుడు కూడా పోలీసులు కట్టేసిన సంకెళ్లతోనే ఆసుపత్రికి తరలించారని, ఇది మానవత్వానికి వ్యతిరేకమని మండిపడ్డారు. లగచర్ల ఘటనపై జాతీయ మానవ హక్కుల కమిషన్, ఎస్సీ-ఎస్టీ కమిషన్‌లు స్పందించాయని, పోలీసులు అప్రజాస్వామికంగా ప్రవర్తించారని రిపోర్ట్‌లో పేర్కొన్నట్లు కేటీఆర్ వెల్లడించారు. పోలీసులు ప్రయివేటు- సైన్యంలా, మానవ మృగాల్లా ప్రవర్తించారన్న ఆరోపణలు నిజమయ్యాయఅని వ్యాఖ్యానించారు. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీలో చెట్ల నరకడం, లగచర్ల రైతులపై దాడి వంటి అంశాలపై సుప్రీంకోర్టు నియమించిన కమిటీ-, జాతీయ మానవ హక్కుల సంఘం తీవ్ర విమర్శలు చేసినట్లు- కేటీఆర్ పేర్కొన్నారు. ఇది కాంగ్రెస్ ప్రభుత్వానికి నైతిక పరాభవంగా నిలిచిందన్నారు.రేవంత్ రెడ్డి స్థానిక ఎమ్మెల్యేగా, హోంమంత్రిగా, ముఖ్యమంత్రిగా ఉండడానికి అర్హత కోల్పోయారు. వెంటనే సీఎం పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేసారు. కొడంగల్ ప్రాంతంలోని ఆడబిడ్డలకు జరిగిన అవమానం వల్ల రేవంత్ రెడ్డి వారికి బహిరంగంగా క్షమాపణ చెప్పాలని కేటీఆర్ స్పష్టం చేశారు. లగచర్ల రైతులపై దాడి చేసిన పోలీసులను సర్వీసు నుండి తొలగించాలని డిమాండ్ చేసిన కేటీఆర్, చర్యలు తీసుకోకపోతే మళ్లీ సుప్రీంకోర్టును ఆశ్రయించాల్సి వస్తుందని హెచ్చరించారు. ప్రభుత్వంలో ఉన్నప్పుడు చేసిన తప్పులకు పదవీ విరమణ తర్వాత కూడా వదిలిపెట్టమని అధికారులకు హెచ్చరికలు చేశారు. ప్రభుత్వం లగచర్లలో భూసేకరణ చర్యలను తక్షణమే నిలిపివేయాలని బీఆర్ఎస్ డిమాండ్ చేసింది. ప్రజల భూములను బలవంతంగా స్వాధీనం చేసుకోవడం ప్రజాస్వామ్యానికి విరుద్ధమని విమర్శించింది.ఏప్రిల్ 27న నిర్వహించనున్న భారాస రజతోత్సవానికి వికారాబాద్ జిల్లా దుద్యాల మండలం లగచర్ల గ్రామానికి చెందిన మహిళలు విరాళం ఇచ్చారు. తెలంగాణ భవన్‌లో ఆ పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్‌కు ఆ మొత్తాన్ని అందజేశారు.



# వరంగల్ తూర్పు జర్నలిస్టుల శిభిరాన్ని సందర్శించిన మాజి మంత్రి ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య





## దీక్షలను రాజకీయం చేయదలుచు కోలేదు ఇండ్లులేని పేద వర్కింగ్ జర్నలిస్టులకు న్యాయం జరగాలి

వరంగల్, అక్షిత బ్యూరో:

వరంగల్ తూర్పు నియోజకవర్గం వర్కింగ్ జర్నలిస్టుల ఆధ్వర్యంలో గత తొమ్మిది రోజులుగా జరుగుతున్న దీక్షను మంగళవారం మాజీ మంత్రి ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య సందర్శించారు. తాను ఏ హొదా లో ఉన్న తనకున్న ఆత్మీయ సంబంధాలను మరువబోనని రాజకీయాలు ఎప్పటికీ శాశ్వతం కాదని తాను రాజకీయ లబ్ది కోసం రాలేదని ఈ సందర్భంగా ఆయన జర్నలిస్టులతో తొమ్మిది రోజులుగా జరిగిన దీక్షల సమీకరణలను అడిగి తెలుసు కున్నారు. అనంతరం అయన మాట్లాడుతూ ఉమ్మడి వరంగల్ జిల్లా పత్రికేయులతో వ్యక్తిగత సంబంధం ఉంది. ఆ అభిమానంతోనే జర్నలిస్టుల శిభిరాన్ని వ్యక్తిగత సందర్శించినట్లు తెలిపారు. దీక్షలు నిరసనలు శాంతియుతంగా చేయడం గాంధేయ మార్గమని న్యాయ పోరాటానికి ప్రతీ ఒక్కరి బాధ్యత అని అన్నారు. జర్నలిస్టుల న్యాయం కోసం తమ వంతు సహాయ సహకారాలు చేస్తానని ఈ సందర్భంగా ఆయన అన్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు వరంగల్ తూర్పు వర్కింగ్ జర్నలిస్టులు పాల్గొన్నారు.

# హజ్ యాత్రికులకు పూర్తి వ్యాక్సినేషన్



వరంగల్, అక్షిత బ్యూరో:

వరంగల్ ఐఎంఏ హాల్ లో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి సాంబశివరావు ఆధ్వర్యం లో మంగళవారం హజ్ యాత్రికులకు వ్యాక్సినేషన్ ప్రారంభించారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి సాంబశివరావు మాట్లాడుతూ హజ్ యాత్రికుల అసోసియేషన్ ప్రెసిడెంట్ సర్వర్ ఘాజి సహకారంతో హజ్ యాత్రికులకు సంబంధించిన వ్యాక్సినేషన్ చేసారు. ఈ వ్యాక్సినేషన్ వలన ఎవరికి ఎలాంటి ఆరోగ్య సమస్యలు రావని తెలిపినారు. పవిత్రమైన యాత్రలో పాల్గొని ఆరోగ్యవంతంగా తిరిగి రావలసిందిగా కోరినారు. కార్యక్రమం లో జిల్లా ఇమినైజేషన్ అధికారి డాక్టర్ ప్రకాష్ పర్యవేక్షణలో వైద్యులు డాక్టర్ ఆచార్య, డాక్టర్ జునైద్ ఖాన్, డాక్టర్ కిరణ్ ,డాక్టర్ భరత్ కుమార్ ,డాక్టర్ రహేలా తస్వీర్ ,డిప్యూటీ డెమో అనిల్ కుమార్, విద్యాసాగర్, రవీందర్, నితిన్ రెడ్డి, సంజీవ్ వైద్య సిబ్బంది 55 మందికి పూర్తి వ్యాక్సినేషన్ వేశారు.వివిధ జిల్లాల నుండి వచ్చిన హజ్ యాత్రికులకు క్వార్డరి వాలెంట్ మేనిగోకకల్ మీనింజైటీస్ వ్యాక్సిన్ , సీజనల్ ఇన్ఫ్లుంజ వ్యాక్సిన్, బయో ఓరల్ పోలియో వ్యాక్సిన్ ముడు రకాల వ్యాక్సినేషన్ లు వేశారు.

# రజతోత్సవ సభను జయప్రదం చేయాలి మాజీ ఎమ్మెల్యే నరేందర్



వరంగల్, అక్షిత బ్యూరో:

ఈ నెల 27 న నిర్వహించే బిఆర్ఎస్ పార్టీ రజతోత్సవ వేడుకల గురించి రేపు సాయంత్రం 40 వ డివిజన్ ఉర్సు పద్మశాలి భవన్ లో నిర్వహించే ముందస్తు సన్నాహక సమావేశం గురించి డివిజన్ కార్పొరేటర్ మారుపల్ల రవి ఆధ్వర్యంలో వారి నివాసం లో జరిగిన చర్చ సమావేశం కు హాజరైన వరంగల్ తూర్పు మాజీ ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్.

# ఇంటర్ ఫలితాలలో రేస్ కళాశాల ప్రభంజనం







## స్టేట్ 1ర్యాంకు సాధించిన వి అక్షయ ని అభినందిస్తున్న కళాశాల చైర్మన్ బాణాల వసంత వెంకటరెడ్డి

కోదాడ అక్షిత ప్రతినిధి

మంగళవారం విడుదల చేసిన ఇంటర్మీడియట్ పరీక్ష ఫలితాలలో కోదాడ పట్టణానికి చెందిన రేస్ ఐఐటి మెడికల్ అకాడమీ విద్యార్థులు రాష్ట్రస్థాయిలో తమ సత్తా చాటారు. కళాశాలకు చెందిన వంగవేటి అక్షయ హాల్ టికెట్ నెంబర్ (2552107410) ఎంపీసీ ప్రథమ సంవత్సరం నందు 470 మార్కులకు గాను 468 మార్కులతో రాష్ట్రంలో మొదటి ర్యాంకు సాధించింది. చిత్తార చరణ్ శ్రీ తేజ ,జీడిమెట్ల లేఖనా రెడ్డి, ముక్క చరణ్ సాయి గౌడ్ లు 467 మార్కులు సాధించి రాష్ట్రంలో ద్వితీయ స్థానంలో నిలిచారు. రెడ్డిమల్ల భార్గవి 466, మారెడ్డి మణిదీప రెడ్డి 465, మార్కులు సాధించారు. మొదటి సంవత్సరం బైపిసి విభాగం నందు ఉప్పెల్లి అలేఖ్య 440 మార్కులకు గాను 437 మార్కులు సాధించారు. షేక్ సుహానా 432 మార్కులు రాష్ట్రస్థాయిలో సాధించారు. సీనియర్ ఎంపీసీ విభాగం నందు ఈగోటి సన్నీ 1000 మార్కులకు గాను 994 మార్కులు సాధించి రాష్ట్రంలో ద్వితీయ ర్యాంకు సాధించింది. జనగం తేజస్వి 991 కట్టమూరి కీర్తన 990 మార్కులు సాధించగా సీనియర్ బైపిసి విభాగంలో పారెల్లి వర్షిత 975 దేవారం కీర్తన రెడ్డి 974 మార్కులు సాధించి ప్రభంజనం సృష్టించారు. ఈ సందర్భంగా రేస్ ఐఐటి మెడికల్ కళాశాల చైర్మన్ బాణాల వసంత వెంకటరెడ్డి రాష్ట్ర ర్యాంకులు సాధించిన విద్యార్థులను ప్రత్యేకంగా అభినందించారు. కృషి చేసిన ఉపాధ్యాయులను అధ్యాపక బృందానికి శుభాకాంక్షలు తెలిపారు. జాతీయస్థాయి మెయిన్స్ ఫలితాలలో ఇంటర్ ఫలితాలలో అత్యంత ర్యాంకులు మార్కులు సాధించడం అభినందనీయమన్నారు. రానున్న జేఈఈ అడ్వాన్స్ ఉమ్మడి తెలుగు రాష్ట్రాలలో ఎంసెట్ ఎఫ్ సెట్ ఫలితాలలో విద్యార్థులు ముందంజలో ఉంటారని ఆమె తెలిపారు. అనంతరం కళాశాల యజమాన్యం కోదాడ పట్టణంలో విద్యార్థులతో కలిసి భారీ ర్యాలీ నిర్వహించి బాణాసంచా కాలుస్తూ తమ ఆనందాన్ని వ్యక్తపరిచారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ,అధ్యాపక బృందం విద్యార్థులు పాల్గొన్నారు.

# బ్రిడ్జి నిర్మించారు... వదిలేశారు

## బ్రిడ్జ్ కు ఇరువైపులా సిమెంట్ రోడ్డులు నిర్మించరా?



మిర్యాలగూడ, ఏప్రిల్ 22 అక్షిత ప్రతినిధి :

బ్రిడ్జి నిర్మాణం పూర్తి అయి 23 నెలలు అవుతున్న రాకపోకలు జరిపేందుకు నేటి వరకు సౌకర్యాలు ఏర్పాటు చేయకపోవడంతో రెండు వార్డుల కాలనీవాసులు ఇబ్బందులు పడుతున్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో నిర్మించిన బ్రిడ్జిపై నుంచి రాకపోకలు జరిగే విధంగా తగు చర్యలు తీసుకోవాలని అధికారులు దృష్టికి పలుసార్లు వినతులు సమర్పించినప్పటికీ ఎలాంటి స్పందన కనిపించలేదని కాలనీవాసులు వాపోయారు.మిర్యాలగూడ మున్సిపాలిటీ పరిధిలో 43 వార్డు-29 వ వార్డుకు మధ్య వారిదిగా బ్రిడ్జ్ ను గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో 15 మే 2023 రోజున గీతా మందిర్ ఓవర్ హెడ్ ట్యాంక్పక్కన స్ట్రామ్ వాటర్ డ్రైన్ పైన బ్రిడ్జి నిర్మాణం 20 లక్షల రూపాయల వ్యయంతో అప్పటి ఎమ్మెల్యే భాస్కర్ రావు, మున్సిపల్ చైర్మన్ భార్గవ్ లు ప్రారంభించారు. బ్రిడ్జి పనులు పూర్తయి రెండు సంవత్సరాలు కావస్తున్న ఆ బ్రిడ్జి పైనుంచి రాకపోకలు ప్రారంభించేందుకు నాటి ప్రజా ప్రతినిధులు, అధికార యంత్రాంగం పట్టించుకోలేదని విమర్శలు వినిపిస్తున్నాయి. ఏది ఏమైన అధికారంలో ఉన్నా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో నైనా బ్రిడ్జి పైనుంచి రాకపోగాలను త్వరితగతంగా ప్రారంభించాలని కాలనీవాసులు కోరుతున్నారు. బ్రిడ్జ్ కు ఇరువైపులా సిమెంటు రోడ్డులను నిర్మాణం చేపట్టాలని, అందుకు అనుగుణంగా నిధులు మంజూరు చేయాలని వార్డు ప్రజలు కోరుతున్నారు. మున్సిపల్ పాలకవర్గం పదవీకాలం ముగియడంతో ప్రస్తుతం మున్సిపాలిటీలో ప్రత్యేక అధికారుల పాలన కొనసాగుతున్న నేపథ్యంలో 43వ వార్డు, 29 వ వార్డు వారిదిగా ఉన్న బ్రిడ్జి పైనుంచి రాకపోకలు ప్రారంభించేందుకు సంబంధిత అధికారులు ఆ స్థలాన్ని సందర్శించాలని, సిమెంటు రోడ్డు నిర్మాణముతో పాటు డ్రైనేజీ సౌకర్యం మౌలిక సౌకర్యాల కల్పనకు తగు చర్యలు తీసుకోవాలని కాలనీవాసులు కోరుతున్నారు. ఈ విషయంలో స్థానిక మున్సిపల్ కమిషనర్ ఎండీ.యూసుఫ్ ను వివరణ కోరగా రోడ్డు నిర్మాణానికి అంచనా వేశామని అనుమతి రాగానె రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభిస్తామన్నారు.






# రైతులు ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించుకోవాలి...!

## ధాన్యం కొనుగోలు కేంద్రం పరిశీలన...!! జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) రోహిత్ సింగ్...!!!

జనగామ/ బచ్చన్నపేట/ కొడవటూర్, అక్షిత ప్రతినిధి:

మంగళవారం, జనగామ జిల్లాలోని బచ్చన్నపేట మండలంలోని కొడవటూర్ గ్రామంలో నిర్వహిస్తోన్న ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని అదనపు కలెక్టర్ (రెవెన్యూ) రోహిత్ సింగ్ సందర్శించి, పరిశీలించారు.ఈ సందర్భంగా రైతులు కేంద్రంలో ఆరబోసిన ధాన్యం తేమ శాతం, తదితర మౌలిక సదుపాయాల గురించి ఆరా తీశారు. అలాగే సరిపడా టార్పాలిన్లు, గన్ని సంచులు... అందుబాటులో ఉండే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. కొనుగోలు చేసిన ధాన్యం కాంటా అవ్వగానే ఎప్పటికప్పుడు రైస్ మిల్లులకు తరలించాలని... ఎలాంటి అలసత్వం తగదని, ఓపీఎంఎస్ లో వెంటనే నమోదు చేయాలని కేంద్ర నిర్వాహకులను ఆదేశించారు. అనంతరం కొనుగోలుకు సంబంధించిన రిజిస్టర్ లను తనిఖీ చేసి, సంబంధిత సిబ్బందికి తగు సూచనలు చేశారు. రైతులు ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల వద్దనే అమ్ముకొని, మద్దతు ధర పొందాలని తెలిపారు. ఈ కేంద్రం పరిశీలనలో డీటీ సీఎస్ శ్రీనివాస్, ఐకెపి సిసి సత్యనారాయణ, వివో అధ్యక్షురాలు మల్లం శోభ, నిర్వహణ కమిటీ సభ్యులు... గ్రామ రైతులు... ఇతర సంబంధిత అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



# భూ భారతి చట్టం తో భూముల సమస్యలకు పరిష్కారం

## కలెక్టర్ ఎమ్మెల్యే

వరంగల్, అక్షిత బ్యూరో:

భూ భారతి చట్టంతో భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని నర్సంపేట శాసనసభ్యులు ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి అన్నారు.మంగళవారం వరంగల్ జిల్లా నర్సంపేట నియోజకవర్గం చెన్నారావుపేట, ఖానాపూర్ మండలాల రైతు వేదికల వద్ద నిర్వహించిన భూ భారతి చట్టం -2025 అవగాహన సదస్సులకు ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి, జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద ముఖ్య అతిధులుగా హాజరయ్యారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ సంధ్యారాణి , ఆర్డీవో ఉమారాణి , మండల ప్రత్యేక అధికారులు బాలకృష్ణ, సౌజన్య, తహసిల్దార్లు ఫణి కుమార్, కిరణ్ , ఎంపీడీవోలు మండల అగ్రికల్చర్ అధికారులు తో పాటు నర్సంపేట మార్కెట్ చైర్మెన్ పాలాయి శ్రీనివాస్ తదితర నాయకులు పాల్గొన్నారు.




www.aakshitha.com People's voice అక్షిత జాతీయ దినపత్రిక AKSHITHA NATIONAL DAILY

# ప్రపంచానికి ప్రతి పదార్థం లెనిన్

## సంపాదకీయం...

**మనం చరిత్ర చదివేప్పుడు యోధులు, రాజనీతిజ్ఞులు, దేశాధినేతలు, వ్యూహకర్తలు ఇలా రకరకాలుగా చెప్పుకుంటాం. కొందరిని కొన్నింటికి ప్రతీకలుగా అభిమానిస్తాం. అనుసరిస్తాం. కానీ ఇందులో ప్రతి వర్ణనలో ఇమిడిపోయేవారు చాలా అరుదుగా వుంటారు. అలాంటి అరుదైన మహా నేత, నిర్మాత, సిద్ధాంత సూత్రాల సంధాత, విప్లవాల ప్రయోక్త వ్లదిమీర్ ఇల్యీచ్ లెనిన్. యువకుడుగా విద్యార్థిగా అధ్యయనశీలిగా, ఉద్యమ నిర్మాతగా, వ్యూహశిల్పిగా, విప్లవకారుడుగా, అంతిమంగా చరిత్ర అప్పటి వరకూ ఎరగని అరుణారుణ సామ్యవాద మహారాజ్య నిర్మాతగా నిలిచిపోయిన మహనీయుడు లెనిన్. కమ్యూనిస్టు ఉద్యమంలోనూ సిద్ధాంత కోవిదులూ, సమర సేనానులు అంటూ కనిపిస్తుంటారు గానీ లెనిన్ ఈ రెండింటి మేలు కలయిక. మార్క్స్, ఎంగెల్సుల విప్లవ సిద్ధాంతాన్ని ఆకళింపు చేసి, ఆధునీకరించి, అన్వయించి విజయం సాధించడమే గాక విశ్వవ్యాప్తం చేసిన విజ్ఞాన ఖని. విప్లవ మేధ. యోధ. ఈ రోజు ఆయన 155వ జయంతి. 1870 ఏప్రిల్‌లో ఆయన పుట్టారు.**



లెనిన్ పెట్టుబడిదారీ విధానపు అత్యున్నత దశగా సామ్రాజ్యవాదమనే భావనను తీసుకొచ్చి ద్రవ్య పెట్టుబడి రూపాలను ఆవిష్కరించి మార్క్సిస్టు సిద్ధాంతాన్ని సుసంపన్నం చేసిన ధీశాలి. సిద్ధాంతం విజయం సాధించాలంటే ఆచరణలోకి తెచ్చే అగ్రగామి దళం లాంటి శ్రామికవర్గ పార్టీ వుండాలని బోధించడడమే గాక మిగిలిన పాలక వర్గ పార్టీలకు భిన్నంగా దాన్ని ఎలా నిర్మించుకోవాలో కూడా ఆచరించి చూపిన దార్శనికుడు. దాన్ని ప్రచారంతో ఆ జనంలోకి తీసుకువెళ్లేందుకు ప్రచార సాధనాలు వుండాలని ప్రజాశక్తి వంటి ప్రజా పత్రికల వరవడికి నాంది పలికాడు. ఇందులో ఒక్కొక్కటి చేయడానికే ఒక జీవిత కాలం చాలదు గానీ ఇవన్నీ చేసి యాభయ్యవ పడిలోనే శాశ్వతంగా తుది శ్వాస విడిచిన అమరజీవి లెనిన్. వ్యక్తిగా జారు చక్రవర్తిని అంతం చేయడం కోసం ప్రయత్నించి ఉరికంబం ఎక్కిన అన్నను ఆరాధిస్తూనే ఆ మార్గం సరైంది కాదని తెలుసుకోగలిగిన ప్రతిభావంతుడు. ఉద్యమ సహచరి కృపస్కయాను విప్లవ పథంలో తోడుగా చేసుకున్న ప్రేమికుడు. తన తర్వాత సోషలిజాన్ని ముందుకు తీసుకుపోవడం కోసం స్టాలిన్ వంటి వారికి బాధ్యతలు అప్పగించి దూరంగా గడిపిన త్యాగశీలి. 'సామ్రాజ్యవాదం-పెట్టుబడిదారీ విధానపు అత్యున్నత దశ' (1916) అనే తన మహత్తర గ్రంథంలో లెనిన్ తొలిసారిగా 19వ శతాబ్దపు లక్షణాలను క్రోడీకరించాడు. ఈ దశలో పెట్టుబడిదారీ విధానం గుత్త స్వభావం సంతరించుకుంటుంది. దేశాల ఆర్థిక వ్యవస్థల్లో గుత్త సంస్థలే కీలక పాత్ర వహిస్తాయి. గుత్తాధిపత్యం సామ్రాజ్యవాద దశ మొదటి లక్షణం. సరుకుల ఎగుమతి బదులు పెట్టుబడి ఎగుమతి రెండో లక్షణం. బ్యాంకులు, ఆర్థిక సంస్థలు కలగలసిన ఫైనాన్స్ పెట్టుబడి ప్రాబల్యం పెరగడం మూడో లక్షణం. నాలుగో లక్షణం వివిధ దేశాల గుత్త సంస్థలు చేతులు కలిపి గొలుసుకట్టుగా ఏర్పడ్డం. చివరి లక్షణం ఈ క్రమంలో అగ్ర స్థాయి పెట్టుబడిదారీ దేశాలు ప్రపంచ భూభాగాన్ని తమ మధ్య పంచుకోవడం ఆ పంపకాలలో వాటాలు పెంచుకోవడానికి పునర్విభజనకు యుద్ధాలు సృష్టించడం-ఇవీ లెనిన్ వివరించిన అంశాలు. వీటి ఆధారంగా తమ దేశంలో కర్తవ్యాలను వాటిని సాధించే రాజకీయ శక్తిగా కార్మికవర్గ పార్టీని ఆయన అంకురార్పణ చేశాడు. ఇరవయ్యవ శతాబ్ది ప్రారంభంలోనే రష్యా ప్రపంచ విప్లవ శక్తులకు ప్రధాన ప్రేరణ అయింది. 1898లో రష్యన్ సోషల్ డెమోక్రటిక్ పార్టీ ఏర్పడింది. 1903లో పార్టీ రెండవ మహాసభలో పార్టీ నాయకత్వానికి జరిగిన ఎన్నికలలో లెనిన్ భావాలను బలపరచేవారు అధికంగా ఎన్నికైనారు. అందుకు వ్యతిరేకంగా తప్పుడు సిద్ధాంతాలను బోధించేవారు ఓడిపోయారు. ఈ రెండు వర్గాలను బోల్షివిక్ (మెజారిటీ), మెన్షివిక్ (మైనారిటీ) అన్నారు. 1905 డిసెంబర్‌లో కార్మికులు 1905లో రష్యా సైనికుల సాయుధ తిరుగుబాటు చేయగా అది విఫలమైంది. అయినా ఎన్నో గుణపాఠాలు నేర్పింది. ముఖ్యంగా కార్మికులలో ఐక్యత అవసరాన్ని చెప్పింది. "1905 డ్రెస్ రిహార్సల్ లేకపోతే 1917 అక్టోబర్ విప్లవం అసాధ్యమై వుండేది" అని లెనిన్ అన్నారు. 20వ శతాబ్ది ప్రారంభం నాటికే ప్రపంచ అగ్రరాజ్యాల మధ్య శతృత్వాలు, ఘర్షణలు పరాకాష్టకు చేరుకున్నాయి. సామ్రాజ్యవాదులు కొత్తగా వలసలు ఏర్పరచుకోవడానికి ఎక్కడా భూభాగం అందుబాటులో లేదు. అలాంటి తరుణంలో సంభవించిన వివిధ ఘటనలు ప్రపంచయుద్ధ పరిస్థితికి దారితీశాయి. చివరకు 1914 ఆగస్టు 1న మొదటి ప్రపంచ యుద్ధం ప్రజ్వరిల్లింది. అవకాశవాద కార్మిక నేతలు తమ తమ దేశాలలో పాలకులను బలపర్చే విధానం తీసుకున్నారు. 1914లో నెదర్లాండ్స్‌లో వున్న లెనిన్ కార్మికోద్యమానికి నూతన విప్లవ కార్యక్రమాన్ని ప్రతిపాదించాడు. ఇది సామ్రాజ్యవాద యుద్ధమంటూ అవకాశవాద పోకడలను ఖండించాడు. సామ్రాజ్యవాద యుద్ధాన్ని అంతర్యుద్ధంగా మార్చాలని పిలుపునిచ్చారు. అక్టోబర్ 25, 26 తేదీల (కొత్త తేదీ నవంబర్ 7) మధ్య తెల్లవారుతుండగా సైనికులు, నావికులు రష్యా చక్రవర్తుల నివాస భవనమైన వింటర్ ప్యాలెస్‌ను స్వాధీనం చేసుకున్నారు. జార్ చక్రవర్తి కూల్చివేత అనంతరం కూడా లెనిన్ ఓపికతో అనేక వ్యూహాలు అనుసరించారు. అయితే తాత్కాలిక ప్రభుత్వం చేతుల్లో నుంచి సోవియట్లకు అధికారం బదలాయించేందుకు జరిగిన అన్ని ప్రయత్నాలు విఫలమయ్యాకే విప్లవం అవసరమైంది. దానిపై పెట్టుకున్న ఆశలు వమ్మయినందువల్లనే ప్రజలు విప్లవాన్ని సంపూర్ణంగా బలపరిచారు. నవంబర్ 7వ తేదీన 2 కోట్ల మంది ఓటర్లకు ప్రాతినిధ్యం వహించే సోవియట్ల ప్రతినిధులు లెనిన్ నాయకత్వాన నూతన ప్రభుత్వాన్ని ఎన్నుకున్నారు. సోవియట్ ప్రభుత్వం ఏమాత్రం ఆలస్యం చేయకుండా మొదటగా శాంతి కోసం విజ్ఞప్తి చేసే డిక్రీ ఆమోదించింది. ప్రజాతంత్రబద్ధమైన న్యాయమైన శాంతి కోసం సంప్రదింపులకు సిద్ధంగా వున్నట్లు యుద్ధంలో పాల్గొనే దేశాలకు తెలియచేసింది. భూస్వాములకు, చర్చిలకు సంబంధించిన పొలాలను, పశుసంపదను ఎలాంటి పరిహారం లేకుండా స్వాధీనం చేసుకునే మరో డిక్రీ, 8 గంటల పనిదినంపై ఇంకో డిక్రీ ఆమోదించింది. జాతుల స్వయం నిర్ణయాధికార హక్కును, విడిపోయే స్వేచ్ఛను గుర్తించే డిక్రీ ఇంకోటి. సోవియట్ రష్యా విప్లవ విజయానంతరం కూడా అనేక అగ్నిపరీక్షలను ఎదుర్కోవలసి వచ్చింది. కూలిపోయిన కెరెన్‌స్కీ ప్రభుత్వం విప్లవ వ్యతిరేక ప్రతీఘాత శక్తులను ఎగదోసింది. వైట్ గార్డులనే పేరిట వారు గ్రామాల్లో చేరి తీవ్ర బీభత్సకాండ సృష్టించారు. వాటన్నిటి మధ్యనా లెనిన్ ఎంతో చాకచక్యంగానూ సిద్ధాంతబద్ధంగానూ సమయోచితమైన ఎత్తుగడలు అనుసరించారు.

## భాస్కో స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో మహిళలకు అవగాహన సదస్సు

**- ముఖ్య అతిథులుగా ఆర్టీఐ ఫోరం రాష్ట్ర అధ్యక్షులు బత్తుల గణేష్**

**- హాజరైన విలిడ్ ప్రోగ్రాం రాష్ట్ర కన్వీనర్ మల్లేశ్వరి**





**యాదాద్రి భువనగిరి అక్షిత ప్రతినిధి**

మండల పరిధిలోని తిమ్మాపురం గ్రామంలో భాస్కో సేవా కేంద్రం స్వచ్ఛంద సంస్థ దేశాలనుసారం నీడ్స్ ఎన్జీవో అధ్యక్షులు కానుగంటి శ్రీశైలం ఆధ్వర్యంలో మహిళలకు అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఆర్టీఐ ఫోరం రాష్ట్ర అధ్యక్షులు బత్తుల గణేష్ మరియు వీలిడ్ ప్రోగ్రాం రాష్ట్ర కన్వీనర్ మల్లేశ్వరి హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో మహిళల జీవనశైలి, ఆరోగ్యం, పరిశుభ్రత, మహిళల సాధనకత అంశాలపై అవగాహన చేశారు. ఈ సమావేశంలో గ్రామానికి చెందిన మహిళా సంఘాల సభ్యులు హాజరై తదితర అంశాలపై అవగాహన పొందారు. ఈ కార్యక్రమంలో కౌకుంట్ల మధుసూదన్ రెడ్డి, అధ్యక్షురాలు దాసరి శ్రీలత, లక్ష్మి, టి.పావని, టి. శోభారాణి, కె.మమత, కె.సరిత, ఎస్.భాగ్యమ్మ, కె. లక్ష్మమ్మ, కె.మంజుల, తదితరులు పాల్గొన్నారు.



# భారత్‌తో వాణిజ్య ఒప్పందం బలోపేతం




## ఇరు దేశాలు పరస్పరం ఇచ్చిపుచ్చుకునే ధోరణి

## రాజస్థాన్ పర్యటనలో యూఎస్ వైస్ వాన్స్ వెల్లడి

**జయపుర, అక్షిత ప్రతినిధి :**

భారత్‌తో వాణిజ్య ఒప్పంద చర్చలకు రోడ్‌మ్యాప్ ఖరారైందని అమెరికా ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ తెలిపారు. మన బంధాన్ని బలోపేతం చేసుకోవడానికే మేం ఇక్కడకు వచ్చామని వాన్స్ స్పష్టం చేశారు. మీరు ఇలాగే చేయాలని అని పాఠాలు చెప్పడానికి మేం రాలేదని కూడా స్పష్టం చేశారు. రాజస్థాన్ రాజధాని జైపుర్‌లో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. గతంలో అలా జరిగింది. తక్కువ వేతనాలకు కార్మికులను అందించే దేశంగా భారత్‌ను గత ప్రభుత్వాలు చూశాయి. విమర్శలు చేశాయి. మన రెండు దేశాలు శ్రామిక శక్తిని గౌరవించే భాగస్వాములని గుర్తు చేశారు. ప్రజాస్వామ్య ప్రపంచంలో అత్యంత ప్రజాదరణ పొందిన ప్రభుత్వం ఇదే. మోదీకున్న ప్రజామోద రేటింగ్‌లు నాకు అసూయ కలిగించేలా ఉన్నాయి. ఇదే విషయాన్ని మోదీ వద్ద ప్రస్తావించాను. యూఎస్ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రపంచ దేశాలపై టారిఫ్‌లు విధించిన తరుణంలో వాన్స్ ఈ వ్యాఖ్యలు చేయడం గమనార్హం. ప్రస్తుతం భారత్ పర్యటనలో ఉన్న వాన్స్ వాణిజ్య ఒప్పందం దిశగా ప్రధాని మోదీతో చర్చలు జరిపిన సంగతి తెలిసిందే. వాణిజ్య చర్చలకు సంబంధించిన నిబంధనలను అమెరికా, భారత్ అధికారికంగా ఖరారు చేశాయి. ట్రంప్-మోదీ దార్శనికతను సాకారం చేసుకునే దిశగా ఇది కీలక అడుగని నేను భావిస్తున్నాను. మన దేశాల మధ్య ఒప్పందానికి ఇది రోడ్‌మ్యాప్‌గా మారనుందని వాన్స్ అన్నారు. అమెరికాతో పాటు- భారత్ అభివృద్ధి చెందాలని ట్రంప్ కోరుకుంటు-న్నారు. మన రెండు దేశాల భాగస్వామ్యం వృద్ధి చెందాలన్నదే ట్రంప్ ఆకాంక్ష. ఇక భారత శిల్పాకళా నైపుణ్యం నన్ను అబ్బురపరిచింది. భారత్.. చరిత్ర, సంప్రదాయాలతో సుసంపన్నమైంది. భవిష్యత్తు పట్ల భారత్ దార్శనికత మెచ్చుకోదగినది. అభివృద్ధి చెందేందుకు భారత్‌లో ఎన్నో అవకాశాలున్నాయి. అలాగే ఏదో సాధించాలనే తపన భారతీయుల్లో అధికం అని వాన్స్ కొనియాడారు. కాగా.. అమెరికాకు వివిధ దేశాల నుంచి వచ్చే దిగుమతులపై అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ పన్నుల మోత మోగించిన సంగతి తెలిసిందే. అన్ని దేశాల వారూ తమ ఉత్పత్తులను అమెరికా మార్కెట్లో విక్రయించుకోవచ్చని.. అయితే కనీసం 10శాతం సుంకం చెల్లించాలని ఆయన స్పష్టం చేశారు. భారత్ తమ ఉత్పత్తులపై 52 శాతంసుంకం విధిస్తున్నందున, తాము 26శాతం సుంకం విధిస్తున్నట్లు స్పష్టం చేశారు. అయితే ఆ తర్వాత ప్రతీకార సుంకాలను 90 రోజుల పాటు- వాయిదా వేస్తూ నిర్ణయం తీసుకున్నారు. భారత్, అమెరికా మధ్య ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పందం కుదిరేందుకు తగిన సమయం లభిస్తుందని అప్పట్లో అభిప్రాయం వ్యక్తమైంది. అనుకున్నట్టుగానే ఇప్పుడు ఆ దిశగా అడుగులు పడుతున్నాయి. వాన్స్ రాకతో ఇరు దేశాల మధ్య ఉన్న పొరపొచ్చాలు తొలగిపోనున్నాయని భావిస్తున్నారు.





www.aakshitha.com
People's voice
అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY

# ఆట



## అభిషేక్?కు యువీ స్ట్రిక్ట్ రూల్స్!

**అక్షిత ప్రతినిధి :**

సన్?రైజర్స్? యంగ్ ఓపెనర్ అభిషేక్ శర్మ- మాజీ క్రికెటర్ యువరాజ్ సింగ్?కు మంచి బాండింగ్ ఉంది. తన కెరీర్?లో యువీది కీలక పాత్ర ఉందని అభిషేక్ ఇప్పటికే పలు సందర్భాల్లో చెప్పాడు. అయితే ఇదే విషయంపై యువరాజ్ తండ్రి యోగ్?రాజ్ మాట్లాడాడు. కెరీర్? ప్రారంభంలో అభిషేక్?ను యువీ ఎలా కంట్రోల్?లో పెట్టాడో తాజాగా పాల్గొన్న ఓ స్పోర్ట్స్? పాడ్?కాస్ట్?లో చెప్పుకొచ్చాడు. అభిషేక్?ను క్రమశిక్షణగా ఉంచడంలో యువరాజ్ శ్రద్ధ తీసుకున్నాడట. లేట్ నైట్ పార్టీలు, గర్ల్‌ఫ్రెండ్స్ అనే వాటికి తావు లేకుండా కఠిన నిబంధనలు పెట్టాడని యోగ్‌రాజ్ పేర్కొన్నాడు. సమయానికి పడుకోవడం, పొద్దున్నే నిద్ర లేవడం వంటివి అలవాటు చేశాడని చెప్పాడు. ఒక్కోసారి చెప్పినట్లు వినకపోతే వారిపై అరిచేవాడట కూడా.'అభిషేక్?ను తన తండ్రి కంట్రోల్ చేయలేకపోయాడు. కానీ, యువరాజ్ తనకు క్రమశిక్షణగా ఉండడం నేర్పించాడు. లేట్ నైట్ పార్టీలు, గర్ల్?ఫ్రెండ్స్? అనేవి లేకుండా తనను లాక్ చేశాడు. ఓ రోజు రాత్రి 9 అవుతున్నా అభిషేక్ పడుకోలేదని యువీకి తెలిసింది. వెంటనే అభిషేక్?కు ఫోన్ చేసి 'ఎక్కడ ఉన్నావు?' అని కోపంగా తనపై అరిచాడు. వెంటనే పడుకోవాలని లేదంటే తాను ఇంటికి వస్తానని భయపెట్టాడు. అలాగే అభిషేక్?ను రోజూ ఉదయం 5 గంటలకే నిద్ర లేపాలని తన తండ్రికి కూడా చెప్పాడు. అలా అతడి కెరీర్? విషయంలో యువీ ఎంతో శ్రద్ధ తీసుకున్నాడు' అని యోగ్?రాజ్ పేర్కొన్నాడు. బీసీసీఐ రీసెంట్?గా 2025- 26 సంవత్సరానికి సెంట్రల్ కాంట్రాక్ట్? లిస్ట్? ప్రకటించింది. ఇందులో అభిషేక్?కు చోటు దక్కింది. గ్రేడ్ సీ లోస చోటు లభించింది. కాగా, ప్రస్తుత ఐపీఎల్?లో అదరగొడుతున్నాడు. టోర్నీలో ఇప్పటికే ఓ సెంచరీ సహా 232 పరుగులు చేశాడు.

# సొంతగడ్డ పిచ్‌లపై వివాదాస్పద వ్యాఖ్యలు

## కామెంటేటర్లు భోగ్లే, డౌల్ లపై చర్యలు

**అక్షిత ప్రతినిధి :**

ఐపీఎల్ కామెంటేటర్లు సైమన్ డౌల్, హర్షా భోగ్లే లపై అనధికార నిషేధం పడినట్లుగా తెలుస్తోంది. ముఖ్యంగా కోల్ కతా నైట్ రైడర్స్ ఆడే మ్యాచ్ ల్లో ఈ ప్రభావం ఉండనున్నట్లు తెలుస్తోంది. కేకేఆర్ సొంతగడ్డ అయిన కోల్ కతా ఈడెన్ గార్డెన్స్ స్టేడియంలో వీరిద్దరి ప్రవేశానికి బెంగాల్ క్రికెట్ సంఘం (క్యాబ్) ఆంక్షలు విధించినట్లు తెలుస్తోంది. ఈడెన్ గార్డెన్స్ పిచ్ పై గతంలో వీరిద్దరూ చేసిన వ్యాఖ్యల నేపథ్యంలోనే ఈ చర్యలు తీసుకున్నట్లు సమాచారం. సోమవారం గుజరాత్ టైటాన్స్, కేకేఆర్ జట్ల మధ్య జరిగిన మ్యాచ్ లో వీరిద్దరూ కామెంటరీ ప్యానెల్లో కనిపించలేదు. గతంలో వీరు చేసిన వ్యాఖ్యల నేపథ్యంలో ఈడెన్ లో మ్యాచ్ ల సందర్భంగా ఈ ఇద్దరు కామెంటేటర్లను నిషేధించాలని క్యాబ్ కార్యదర్శి నరేశ్ ఓజా లేఖ రాశారు. ఈ నేపథ్యంలో బీసీసీఐ చర్యలు తీసుకున్నట్లు తెలుస్తోంది. సొంతగడ్డపై ఆడుతున్న జట్ల విషయంలో వీరిద్దరూ గతంలో వ్యాఖ్యలు చేశారు. సొంతగడ్డపై మ్యాచ్ ఆడుతున్నప్పుడు ఆయా జట్లకు అనుకూలంగా పిచ్ ను రూపొందించాల్సిన బాధ్యత ఆయ క్రికెట్ సంఘాల క్యూరెటర్లదేనని డౌల్ వ్యాఖ్యానించాడు. స్టేడియాన్ని అద్దెకి తీసుకుని, కోట్లాది రూపాయలు ఫీజుల, ఇతర రుసుములను ఆయ జట్లు చెల్లిస్తుంటాయని పేర్కొన్నాడు. ఈ నేపథ్యంలో సొంతగడ్డకు మేలు చేకూర్చేలా పిచ్ ను రూపొందించాలని డౌల్ వ్యాఖ్యానించాడు. అలా వీలు కాకపోతే తమ వేదికపు వేరే చోటకి మార్చుకోవచ్చని సూచించాడు. ఒక సొంతగడ్డపై అనుకూలమైన పిచ్ రూపొందించాల్సిన బాధ్యత ఆయ క్రికెట్ సంఘాలదేనని భోగ్లే వ్యాఖ్యానించాడు. ఇలా జరగని నేపథ్యంలోనే కేకేఆర్ మ్యాచ్ లు ఓడిపోతోందని నర్మగర్భంగా వ్యాఖ్యానించాడు. ఒక సొంతగడ్డపై తమకు అనకూలంగా పిచ్ లు రూపొందించడం లేదని చెన్నై సూపర్ కింగ్స్, కేకేఆర్ జట్లు గతంలో ఆరోపించాయి. ముఖ్యంగా స్పిన్ ఫ్రెండ్లీ పిచ్ లను రూపొందించాలని కోరగా, క్యాబ్ క్యూరెటర్ సుయాన్ ముఖర్జీ అందుకు విరుద్ధమైన పిచ్ ను ఇచ్చాడని కేకేఆర్ కెప్టెన్ అజింక్య రహానే గతంలో అసహనం వ్యక్తం చేశాడు . వరుణ్ చక్రవర్తి, సునీల్ నరైన్, మొయిన్ అలీ తదితర వరల్డ్ క్లాస్ స్పిన్నర్లు ఉన్న నేపథ్యంలో స్పిన్ కు అనుకూలమైన పిచ్ రూపొందించాలని కేకేఆర్ కోరుతోంది. అయితే బీసీసీఐ గైడ్ లైన్ల మేరకు పిచ్ ను రూపొందిస్తామని ముఖర్జీ పేర్కొంటుండటంతో ఈ తకరారు వచ్చింది. తాజాగా ఇది కామెంటేటర్లపై ఎఫెక్ట్ చూపించింది. ఒకపై ఈడెన్ లో కేకేఆర్ ఆడే మ్యాచ్ ల్లో డౌల్, భోగ్లే కామెంటరీ చేయకపోవచ్చని, అయితే క్వాలిఫయర్-2, ఫైనల్ మ్యాచ్ కు మాత్రం వీరిద్దరూ కామెంటరీ చెప్పే అవకాశమున్నట్లు సమాచారం.









# తులం రూ.1,00,000!

**దేశీయ మార్కెట్‌లో సరికొత్త స్థాయికి బంగారం ధరలు**

**24 క్యారెట్ 10 గ్రాములు రూ.99,800గా నమోదు**

**దేశ, విదేశీ ప్రతికూలతలతో రేట్లు పరుగులు**

**అంతర్జాతీయంగా 3,397 డాలర్లు పలికిన ఔన్స్**

**పసిడి ధరల పరుగు ఆగేలా లేదు. ఇలాగే ఉంటే ఇత్తడిని చూసే పుత్తడి అని మురిసిపోవాలేమో.**

సంపన్నులకే దడ పుట్టించేలా ప్రస్తుతం బంగారం రేట్లు పెరుగుతూపో తున్నాయి. ఇక సామాన్యుల సంగతి చెప్పనే అక్కర్లేదు.లక్ష రూపాయల మార్కుకు కూతవేటు దూరంలో తులం విలువ పలుకుతున్నది మరి. ఢిల్లీలో 24 క్యారెట్ 10 గ్రాములు ఆల్‌టైమ్ హైని తాకుతూ రూ.99,800గా నమోదైంది.

**న్యూఢిల్లీ, అక్షిత ప్రతినిధి :**

గతకొంత కాలంగా తులం బంగారం ధర లక్ష రూపాయలకు చేరబోతున్నదంటూ వినిపించిన అంచనాలు నిజమయ్యాయి. దేశీయ మార్కెట్‌లో సోమవారం 24 క్యారెట్ (99.9 స్వచ్ఛత) 10 గ్రాముల విలువ రూ.1,650 ఎగిసి లక్ష రూపాయల సైకలాజికల్ మార్కుకు చేరువై ఏకంగా రూ.99,800 పలికింది. దీంతో ఇక టార్గెట్ రూ.1.50 లక్షలుగా మారింది. అయినా గోల్డ్ రేట్ల దూకుడును చూస్తుంటే ఈ రికార్డూ ఎంతో దూరంలో లేదనిపిస్తున్నదిప్పుడు. పసిడి ధరలకు ఆకాశమే హైద్దెంది మరి. దేశ, విదేశీ ప్రతికూల పరిస్థితుల నడుమ రోజుకో రికార్డును సృష్టిస్తున్నాయి. ఈ ఏడాది మొదలు ఇప్పటిదాకా తులం రేటు రూ.20,850 పెరగడం గమనార్హం.

### ఇదీ సంగతి..

కరెన్సీ మార్కెట్‌లో అమెరికన్ డాలర్ బలహీనపడటం, అమెరికా-చైనా వాణిజ్య యుద్ధం కొనసాగుతుండటం.. గోల్డ్ మార్కెట్‌ను షేక్ చేస్తున్నది. స్టాక్ మార్కెట్లలో ఒడిదుడుకులు నెలకొనడంతో మదుపరులు తమ పెట్టుబడులను పసిడి వైపునకు మళ్లిస్తున్నారు. ఇక బహిరంగ మార్కెట్‌లో ధరల పెరుగుదలతో కొనుగోలుదారుల నుంచి పెద్దగా గిరాకీ లేకున్నా.. జ్యుయెల్లర్స్, రిటైలర్స్ నుంచి డిమాండ్ కనిపిస్తున్నది. ఈ క్రమంలోనే మార్కెట్‌లో పుత్తడి ధరలు దౌడు తీస్తున్నాయని మెజారిటీ నిపుణుల విశ్లేషణ. కాగా, అగ్రరాజ్య అధ్యక్షుడు ట్రంప్ ప్రతీకార సుంకాల ప్రభావం చైనా మినహా మిగతా దేశాలపై ఆగినా.. ప్రపంచ ఆర్థిక వ్యవస్థకు మాత్రం ఆ సెగ తగులుతూనే ఉన్నది. ఈ క్రమంలో ఆయా దేశాలతో జరుగుతున్న అమెరికా ట్రేడ్ డీల్స్‌నుబట్టి భవిష్యత్తులో బంగారం రేట్ల పెరుగుదలలో వేగం ఉంటుందని అంచనా వేస్తున్నారు.

### హైదరాబాద్‌లో..

హైదరాబాద్‌లోనూ బంగారం రేట్లు పరుగులు పెడుతున్నాయి. 24 క్యారెట్ తులం రూ.770 పుంజుకొని రూ.98,350గా నమోదైంది. 22 క్యారెట్ (99.5 స్వచ్ఛత) రూ.700 పెరిగి రూ.90,150గా ఉన్నది. ఇక ఢిల్లీలో కిలో వెండి ధర రూ.98,500గా ఉన్నది. ఇదిలావుంటే మల్టీ కమోడిటీ ఎక్స్ఛేంజ్‌పై జూన్ డెలివరీకిగాను ఫ్యూచర్స్ ఇండెక్స్‌లో గోల్డ్ 10 గ్రాములు 96,875గా నమోదైంది. ఇక అంతర్జాతీయంగా స్పాట్ మార్కెట్‌లో ఔన్స్ గోల్డ్ విలువ తొలిసారి 3,397.18 డాలర్లకు చేరింది.



www.aakshitha.com
People's voice
అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY

# బిజినెస్..

## ఎకోరెన్‌పై అనుమానాలెన్నో!

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

రాష్ట్రంలో సోలార్ ప్లాంట్ల ఏర్పాటుకు ఇటీవల కుదుర్చుకున్న అవగాహన ఒప్పందంపై సందేహాలు వ్యక్తమవుతున్నాయి. ఎకోరెన్ ఎనర్జీ ఇండియా లిమిటెడ్ ఏకంగా రూ.27 వేల కోట్ల పెట్టుబడుల పెట్టేందుకు ముందుకొచ్చింది. అసలీ ఈ కంపెనీ తెలంగాణకు ఎలా వచ్చింది? ఇంతటి భారీ స్థాయిలో పెట్టుబడులు పెట్టే సత్తావున్నదా? అన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. రాజకీయ సంబంధాలతో అడుగుపెట్టిందా..? లేక నిజంగానే ఈ కంపెనీకు అంత ఆర్థిక సత్తా ఉందా? ఇదేమైనా డొల్ల కంపెనీయా..? అని విద్యుత్తు రంగ నిపుణులు చర్చించుకుంటున్నారు. రాష్ట్రంలో రూ.27 వేల కోట్ల పెట్టుబడులు పెట్టేందుకు ఇటీవలే ఎకోరెన్ ఇండియా ఎనర్జీ లిమిటెడ్.. టీజీ రెడ్‌కోతో ఒప్పందం కుదుర్చుకుంది. రాష్ట్రవ్యాప్తంగా 3,279 మెగావాట్ల విండ్ %-% సోలార్ హైబ్రిడ్ ప్రాజెక్టతోపాటు 1,650 మెగావాట్ల ఫ్లోటింగ్ సోలార్ ప్రాజెక్ట్స్, 650 మెగావాట్ల గ్రౌండ్ మౌంటెడ్ సోలార్ పవర్ ప్లాంట్ల ఏర్పాటు చేయడానికి రాష్ట్ర ప్రభుత్వంతో ఒప్పందాన్ని కుదుర్చుకుంది.

**బాబు డైరెక్షన్‌లోనేనా.**

ఏపీలో చంద్రబాబు ప్రభుత్వం కొలువుదీరగానే ఎకోరెన్ ఎనర్జీ సంస్థ ఏపీలో పెట్టుబడులు పెట్టేందుకు జెట్ స్పీడ్‌తో ఆగమేఘాల మీద అనుమతులొచ్చాయి. శ్రీ సత్యసాయి అనంతపురం జిల్లాల్లో రూ.1,600 కోట్లకు పైగా పెట్టుబడులకు ఏపీ సర్కారు గ్రీన్ సిగ్నలిచ్చింది. ఈ కంపెనీ ప్రమోటర్ అయిన యెర్నేని లక్ష్మీప్రసాద్ డైరెక్టర్‌గా ఉన్న అనంతపూర్ ఎనర్జీ ప్రైవేట్ లిమిటెడ్‌కు కూడా ప్రభుత్వం రూ.970 కోట్ల పెట్టుబడులకు రెడ్‌కార్పెట్ పరిచింది. ఆ వెంటనే ఇదే సంస్థ రూ.27వేల కోట్లను పెట్టుబడి పెడతామని తెలంగాణకు వచ్చింది. వాస్తవానికి ఈ సంస్థ 2010లో ఏర్పాటైనట్టు తెలుస్తున్నది. ఇంత తక్కువ వ్యవధిలో అంత టర్నోవర్ ఎలా సాధించిందన్న దానిపై అనుమానాలొస్తున్నాయి. ఎకోరెన్ అనుబంధ సంస్థ అయిన బోరియాస్ రెన్యువబుల్ ఎనర్జీ ప్రైవేట్ లిమిటెడ్, సోలార్ ఎనర్జీ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా మధ్య తలెత్తిన వివాదం సెంట్రల్ ఎలక్ట్రిసిటీ అథారిటీ వద్దకు చేరింది. కర్ణాటకలోని బళ్లారిలో 175 మెగావాట్ల పవన విద్యుత్తు ప్లాంట్లను ఏర్పాటుచేసిన సంస్థ రూ.2.77కు యూనిట్ చొప్పున సరఫరా చేస్తామన్నది.

# వలిగొండ కస్తుర్బా గాంధీ బాలికల విద్యాలయాన్ని తనిఖీ చేసిన ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జ్ ఎస్. శిరీష

- విద్యార్థులకి ఎలాంటి లోటు రాకుండా చూసుకోవాలి



**యాదాద్రి భువనగిరి అక్షిత ప్రతినిధి**

మండల్ లీగల్ సర్వీసెస్ అథారిటీ ఆధ్వర్యంలో వలిగొండ మండలంలోని లోతుకుంట లో గల కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం రామన్నపేట ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జ్ ఎస్.శిరీష ఆకస్మికంగా తనిఖీ చేశారు. అక్కడ వసతులు ఏర్పాట్లు భోజనం డార్మెటరీ బాత్రూంలను తనిఖీ చేశారు. విద్యార్థులతో ముఖాముఖి గా మాట్లాడి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం మాట్లాడుతూ పిల్లలకు ఎలాంటి లోటు రాకుండా ప్రభుత్వం పెట్టిన నిబంధనలకు అనుగుణంగా పిల్లలకి సేవలు అందించాలని వారు కోరారు. ఈ తనిఖీలో లీగల్ వాలంటీర్స్ బత్తుల గణేష్, కానుగంటి శ్రీశైలం, నైట్ డ్యూటీ ఇన్చార్జి అన్నపూర్ణ, తదితరులు పాల్గొన్నారు.

# కామ్రేడ్ వి ఐ లెనిన్ కి నివాళులర్పించిన మారిశెట్టి వెంకటేశ్వరరావు



**ఖమ్మం /అక్షిత బ్యూరో :**

ఖమ్మం జిల్లా నేలకొండపల్లి గ్రామంలోని కర్నాటి క్రిష్ణయ్య నగర్ లో కామ్రేడ్ వి ఐ లెనిన్ 155 వ జయంతి వేడుకలను కర్నాటి క్రిష్ణయ్య నగర్ వాసులు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి మండల సిపిఐ సహాయ కార్యదర్శి మారిశెట్టి వెంకటేశ్వరరావు పాల్గొని కామ్రేడ్ వి ఐ లెనిన్ చిత్ర పటానికి పూల మాల వేసి నివాళులర్పించారు. ఈసందర్భంగా మారిశెట్టి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ విశ్వ మానవాళి విముక్తి కోసం పోరాడి రష్యాలో మొట్ట మొదటి దోపిడీ లేని కార్మిక రాజ్యం స్థాపించిన మహనీయుడు కామ్రేడ్ లెనిన్ అని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు గుడిమెట్ల శ్రీనివాసరావు, రంగు వేణు మహేశ్వర అప్పారావు భూక్యా హరి షేక్ పాషా దేశబోయిన శ్రీనివాసరావు తదితరులు పాల్గొని నివాళులు అర్పించారు.

# సాధన మానసికల వికలాంగుల కేంద్రాన్ని తనిఖీ చేసిన జూనియర్ సివిల్ కోర్టు ఎస్.శిరీష

- మెరుగైన సౌకర్యాలు అందించాలి



**యాదాద్రి భువనగిరి అక్షిత ప్రతినిధి**

మండల లీగల్ సర్వీస్ అథారిటీ రామన్నపేట ఆధ్వర్యంలో వలిగొండ మండలంలోని టేకుల సోమవారం గ్రామంలో గల సాధన మానసికల వికలాంగుల ఆశ్రమం ను రామన్నపేట ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జ్ ఎస్.శిరీష ఆకస్మికంగా సందర్శించారు. అక్కడ వికలాంగులకు కల్పిస్తున్నటువంటి సౌకర్యాలు, వసతులు, సదుపాయాలపై ఆరా తీసి పరిశీలించారు. అనంతరం అక్కడ రిజిస్టర్లు, డాక్యుమెంట్లు పరిశీలించి, వారికి పలు సూచనలు చేశారు. ఈ తనిఖీలు బత్తుల గణేష్ కానుగంటి శ్రీశైలం ఆశ్రమ ఇంచార్జ్ లు మీనాక్షి, జ్యోతి, తదితరులు పాల్గొన్నారు.

# భూ భారతితో శాశ్వత పరిష్కారం

ఖమ్మం /అక్షిత బ్యూరో :

ఖమ్మం జిల్లా మధిర నియోజకవర్గం ముదిగొండ మండలం కేంద్రంలోని నవతేజ ఫంక్షన్ హాల్ నందు నిర్వహించిన భూభారతి చట్టంపై అవగాహన సదస్సులో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భూమి ఉన్న ప్రతి రైతులకు హక్కు కల్పించాలనే సదుద్దేశంతో ప్రభుత్వం భూభారతి చట్టాన్ని రూపొందించిందని పేర్కొన్నారు. భూసమస్యల పరిష్కారం కోసం కోర్టుల చుట్టూ తిరిగి డబ్బు సమయం వృధా అయ్యదే తప్ప సమస్య పరిష్కారమయ్యేది కాదన్నారు. భూ భారతి చట్టంతో ఎన్నో ఏండ్లుగా పేరుకుపోయిన సమస్యలకు పరిష్కారం లభించనుందని తెలిపారు. భూభారతి పై రైతులు ప్రజలకు అవగాహన కల్పించేందుకు సదస్సులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ రాజేశ్వరి డిఆర్ఓ పద్మశ్రీ యంఆర్ఓ సునీత యంపిడిఓ వాల్మీకి తదితరులు పాల్గొన్నారు.



# రాజీవ్ యువ వికాసం అమలుకు బ్యాంకర్‌లు సహకరించాలి...!

## భూ గర్భ జలాల పరిరక్షణ అందరి బాధ్యత...!!

## జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్...!!!





**జనగామ, అక్షిత ప్రతినిధి:**

మంగళవారం కలెక్టరెట్ లోని కాన్ఫరెన్స్ హాల్ లో అదనపు కలెక్టర్ పింకేష్ తో కలిసి జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ రాజీవ్ యువ వికాస పథకం గురించి బ్యాంకర్లతో, వాల్టా చట్టం ప్రకారం జిల్లా లో చేపట్టాలిసిన చర్యల పైన వివిధ శాఖల అధికారులతో రివ్యూ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ...రాజీవ్ యువ వికాసం పథకం కింద వచ్చిన దరఖాస్తులను పరిశీలించి అర్హుల జాబితా రూపొందించాలని అన్నారు. నిరుద్యోగ యువతకు స్వయం ఉపాధి కల్పించే దిశగా ప్రభుత్వం చేపట్టిన రాజీవ్ యువ వికాసం పథకంలో వచ్చిన దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించి జాబితా రూపొందించే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. మండల ప్రత్యేక అధికారుల ఆధ్వర్యంలో ఎంపీడీవోలు, బ్యాంకు మేనేజర్లు కమిటీ సభ్యులు తమ మండలాల్లోని కార్యాచరణ రూపొందించుకొని ప్రతి దరఖాస్తును క్షేత్రస్థాయిలో పరిశీలించి అర్హులైన వారి జాబితా రూపొందించాలన్నారు. క్షేత్రస్థాయిలో దరఖాస్తుల పరిశీలన పారదర్శకంగా జరగాలని అనంతరం జిల్లా స్థాయి కమిటీకి జాబితాలను అందించాలన్నారు. బ్యాంకర్లు సమన్వయంతో ఆధార్ కార్డు, రేషన్ కార్డు, ఆదాయ ధ్రువీకరణ పత్రం, శాశ్వత డ్రైవింగ్ లైసెన్స్, పట్టాదారు పుస్తకం, సదరం సర్టిఫికెట్ మరియు ఇతర దృవీకరణ పత్రాలను క్షుణ్ణంగా పరిశీలించాలని తెలిపారు. పథకం అమలకు బ్యాంకర్లు సహకరించాలని కలెక్టర్ కోరారు.

**భూగర్భ జలాల పరిరక్షణ అందరి బాధ్యత**

భూగర్భ వనరులను కాపాడుతూ.. నీటిని సంరక్షించేందుకు ప్రభుత్వం రూపొందించిన వాల్టా చట్టం ని జిల్లా లో పకడ్బందీగా అమలు చేయాలని కలెక్టర్ తెలిపారు. భూగర్భ జలాల పరిరక్షణ పై మంగళవారం భూగర్భ జలాల పరిరక్షణ కమిటీ సమీక్ష సమావేశాన్ని కలెక్టర్ నిర్వహించారు. ఈ సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ... భూగర్భ జలాలను పరిరక్షించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరి మీద ఉందని తెలిపారు. భూగర్భ జలాలను కాపాడుతూ, వాటిని పెంపొందించడం లో భాగంగా వివిధ శాఖల అధికారులు తీసుకుంటున్న చర్యలకు సంబందించిన నివేదిక లను సమర్పించాలని కలెక్టర్ ఆదేశించారు. జిల్లాలోని గృహాలు, పరిశ్రమలు, వ్యవసాయ క్షేత్రాల్లో ఇంకుడు గుంతలు, ఫామ్ పౌండ్ లు విస్తృతంగా నిర్మాణాలు చేపట్టాలన్నారు. నీరు ఎక్కువ ఎక్కడ నిలబడుతుంది , ఇంకుడు గుంతలు ఎక్కడ నిర్మించాలి అనేది గుర్తించి నిర్మాణాలు చేపట్టాలని ఇంకుడు గుంతల నిర్మాణాల్లో ప్రజలను పెద్ద ఎత్తున భాగస్వాములను చేయాలని కలెక్టర్ సూచించారు. ప్రతి గృహంలో ఇంకుడు గుంతలు ఏర్పాటు చేయు విధంగా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు.

ఇంకుడు గుంతల నిర్మాణం సరైన రీతిలో చేపట్టాలని నీరు ఇంకుడు గుంతలోకి వెళ్ళు విధంగా నిర్మాణాలు ఉండాలన్నారు. జిల్లాలోని ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలలు వసతి గృహాల్లో ఇంకుడు గుంతల నిర్మాణాలను చేపట్టాలన్నారు. పట్టణ ప్రాంతాల్లో కమర్షియల్ ప్రదేశాలలో ఇంకుడు గుంతల నిర్మాణానికి తగిన ప్రదేశాలు గుర్తించాలన్నారు. నీటి వృధా పై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. భూగర్భ జలాలను పెంపొందించేందుకు.. ఇంకుడు గుంతలు త్రవ్వటం, విస్తృతంగా చెట్లు నాటడం ద్వారానే భూగర్భ జలాలను పెంపొందించవచ్చని కలెక్టర్ తెలిపారు. అన్ని శాఖల అధికారులు, ప్రజలు అందరూ భూగర్భ జలాలను పెంపొందించేందుకు తగిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. ఈ సమావేశం లో పిడి డిఆర్డిఏ వసంత, డి పి ఓ స్వరూప, అన్ని సంక్షేమ శాఖల జిల్లా స్థాయి అధికారులు, లీడ్ బ్యాంకు మేనేజర్, బ్యాంకర్ లు పాల్గొన్నారు.

# ముగిసిన సిఎం రేవంత్ రెడ్డి పర్యటన

## నేడు హైదరాబాద్‌కు తిరిగి రాక

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి:**

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రిరేవంత్ రెడ్డి నేతృత్వంలోని తెలంగాణ రైజింగ్ ప్రతినిధి బృందం జపాన్ పర్యటన విజయవంతంగా ముగిసింది. ఈ పర్యటన ద్వారా రాష్ట్రానికి భారీ స్థాయిలో పెట్టుబడులు, ఉద్యోగావకాశాలు వచ్చాయి. ఇప్పటివరకు మొత్తం రూ.12,062 కోట్ల విలువైన పెట్టుబడులు, దాదాపు 30,500 ఉద్యోగాలు ఈ పర్యటన ద్వారా సాధ్యమయ్యాయి. మారుబెని కంపెనీ : హైదరాబాద్ ఫ్యూచర్ సిటీ–లో నెక్స్ట్ జనరేషన్ ఇండస్ట్రియల్ పార్క్ ఏర్పాటుకు మారుబెని కంపెనీతో ఒప్పందం కుదిరింది. ప్రారంభ పెట్టుబడి: ...1,000 కోట్లు, మొత్తం అంచనా పెట్టు–బడి: ...5,000 కోట్లు– ఉద్యోగాలు: 30,000. హైదరాబాద్‌లో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ డేటా సెంటర్ క్లస్టర్ ఏర్పాటుకు ఒప్పందం. పెట్టు–బడి: ...10,500 కోట్లు. తోషిబా ట్రాన్స్ మిషన్ డిస్ట్రిబ్యూషన్ సిస్టమ్స్ ఇండియా : రుద్రారంలో విద్యుత్ పరికరాల తయారీ ఫ్యాక్టరీ ఏర్పాటుకు ఒప్పందం. పెట్టు–బడి: ...562 కోట్లు– జపాన్‌లో 500 ఉద్యోగ నియామకాలకు టామ్‌కామ్, టెర్న్, రాజ్ గ్రూప్ సంస్థల మధ్య ఒప్పందం కుదిరింది. జపాన్ పర్యటన ముగించుకున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బుధవారం హైదరాబాద్‌కు తిరుగు ప్రయాణం కానున్నారు. హైదరాబాద్ చేరుకున్న తర్వాత, నేరుగా సంగారెడ్డికి వెళ్లనున్నారు. సంగారెడ్డి ఎమ్మెల్యే జగ్గారెడ్డి కుమార్తె ఎంగేజ్‌మెంట్ కార్యక్రమంలో సీఎం హాజరుకానున్నారు.



# హిరోషిమాను సందర్శించిన సిఎం బృందం

## అణుదాడి మృతులకు నివాళి

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి**



ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మంగళవారం జపాన్ లో బిజీబిజీగా గడిపారు. పెట్టుబడులు రాబట్టడమే లక్ష్యంగా జపాన్ వెళ్లిన తెలంగాణ రైజింగ్ టీమ్ హిరోషిమా నగరాన్ని సందర్శించింది. సీఎం రేవంత్రెడ్డి మంత్రి శ్రీధరాబాబుతో కలిసి జాతిపిత, శాంతిదూత మహాత్మగాంధీ విగ్రహానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. అనంతరం హిరోరోషిమా పీస్ మెమోరియల్ పార్క్, అటామిక్ బాంబ్ డోమ్ ను వారు సందర్శించారు. రెండో ప్రపంచ యుద్ధంలో అణు బాంబు దాడిలో మరణించిన వారి స్మృతి చిహ్నం వద్ద పూలమాల వేసి సీఎం రేవంత్ రెడ్డి నివాళులర్పించారు. హిరోషిమా అసెంబ్లీని కూడా సందర్శించారు. సిఎం రేవంత్ బృందం జపాన్‌లోని హిరోషిమా ప్రిఫెక్చర్‌ను సందర్శించింది. హిరోషిమా ప్రిఫెక్చరల్ అసెంబ్లీ హాల్ సందర్శనకు వెళ్లిన బృందానికి అసెంబ్లీ స్పీకర్ తకాషి నకమోటో, వారి శాసనసభ్యుల బృందం ఘనంగా స్వాగతించింది. ముఖ్యమంత్రి వెంట ఐటీ–, పరిశ్రమల శాఖ మంత్రి డి. శ్రీధర్ బాబు, అధికారులు జయేష్ రంజన్, వి. శేషాద్రి, అజిత్ రెడ్డి, విష్ణు వర్ధన్ రెడ్డి అసెంబ్లీని సందర్శించారు. శాసనసభ్యుల సమావేశాన్ని ఉద్దేశించి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ 'హిరోషిమాకు రావటం గౌరవంగా ఉంది. హిరోషిమా అంటే ఆశ. ప్రజలు కలిసికట్టుగా పనిచేస్తే ఏదైనా సాధ్యమని ప్రపంచానికి నిరూపించిన నగరం. హిరోషిమా మాదిరిగానే ప్రజలు ఆశలు, ఆకాంక్షలు, పోరాటానికి చిహ్నం తెలంగాణ. దూరదృష్టితో విజయం సాధించిన రాష్ట్రం' అని అన్నారు. 'శాంతి, స్థిరత్వం, సమృద్ధి వంటి విలువలను పంచుకుందామని మంత్రి శ్రీధర్బాబు హిరోషిమా ప్రభుత్వానికి పిలుపునిచ్చారు. పెట్టు–బడులకు కాకుండా పరస్పర సహకారం, భాగస్వామ్యం గురించి మాట్లాడటానికి వచ్చామని, కలిసికట్టు–గా మెరుగైన, పచ్చని, సమగ్రమైన ప్రపంచాన్ని నిర్మిద్దామని అన్నారు. ఇప్పటికే యాభైకి పైగా జపాన్ కంపెనీలు తెలంగాణలో అద్భుతంగా పనిచేస్తున్నాయని, మరిన్ని కంపెనీలను మంత్రి స్వాగతించారు. క్లీన్ ఎనర్జీ, ఎలక్ట్రిక్ర్ మొబిలిటీ–, ప్రిసిసన్ మ్యానుఫాక్చరింగ్, గ్రీన్ హైడ్రోజన్ రంగాల్లో గొప్ప అవకాశాలున్నాయని అన్నారు. తెలంగాణను సందర్శించి, రాష్ట్ర ప్రగతిని స్వయంగా చూడాలని హిరోషిమా ప్రభుత్వ అధికారులు, పారిశ్రామికవేత్తలను మంత్రి ఆహ్వానించారు.



www.aakshitha.com
People's voice
అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY
www.aakshitha.com





# ఇదే జీవితమంటే.. బ్రెయిన్ సర్జరీ

జూనియర్ సమంతగా గుర్తింపు తెచ్చుకొని ఆ తర్వాత బిగ్ బాస్ షోతో మంచి పాపులారిటీ తెచ్చుకున్న అందాల భామ అషూ రెడ్డి. కొన్నేళ్లపాటు యాంకర్‌గానూ రాణించిన ఈ భామ రామ్ గోపాల్ వర్మతో రచ్చ చేసి అందరి దృష్టిని ఆకర్షించింది. ఇక సోషల మీడియాలో ఈ అమ్మడు చేసే సందడి మాములుగా ఉండదు. కేక పెట్టించే అందాలతో కుర్రకారుని తనవైపుకి తిప్పుకుంటుంది. ఛల్ మోహనరంగ, బాయ్‌ఫ్రెండ్ ఫర్ హైర్, ఎ మాస్టర్ పీస్ వంటి చిత్రాలలోను నటించి అలరించింది. అయితే అషూ రెడ్డి బయటకి ఆనందంగా కనిపించిన ఆమె చావు చివరి అంచు వరకు వెళ్లి వచ్చిందన్న విషయం చాలా మందికి తెలియదు.



# దేశంలోనే అతిపెద్ద మహిళా కాప్ ఫ్రాంచైజీ




యష్‌రాజ్ ఫిల్మ్స్‌వారి 'మర్దానీ' ఫ్రాంచైజీ ఎంతటి విజయాన్ని సాధించిందో తెలిసిందే. ఈ పదేళ్లలో వచ్చిన రెండు సీజన్లూ బ్లాక్‌బస్టర్స్‌గా నిలిచాయి. దేశంలోని అతిపెద్ద మహిళా కాప్ ఫ్రాంచైజీగా 'మర్దానీ' రికార్డులకెక్కింది. ప్రస్తుతం 'మర్దానీ' మూడో సీజన్‌కు సంబంధించిన అప్‌డేట్‌ను మేకర్స్ విడుదల చేశారు. న్యాయంకోసం నిస్వార్థంగా పోరాడే డేర్ డెవిల్ శివానీ శివాజీరాయ్‌గా రాణీముఖర్జీ మళ్లీ ఈ 'మర్దానీ 3'లో కనిపించనున్నారనీ, వచ్చే ఏడాది ఫిబ్రవరి 27న హోలీ పండుగ కానుకగా ఈ సినిమా విడుదల కానున్నదని సోమవారం ఓ ప్రకటన ద్వారా మేకర్స్ తెలియజేశారు. చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీకలా 'మర్దానీ 3' ఉంటుందని వారు తెలిపారు. ఈ సందర్భంగా విడుదల చేసిన ఫస్ట్‌లుక్ పోస్టర్ మాస్‌ని ఆకట్టుకునేలా ఉంది.



# ఫౌజీ బడ్జెట్ 700కోట్లు?

ప్రభాస్ 'ఫౌజీ' సినిమా బడ్జెట్ అక్షరాలా 700కోట్లట. ఆ సినిమాలో కీలక పాత్ర పోషిస్తున్న ప్రముఖ బాలీవుడ్ నటుడు మిథున్ చక్రవర్తి ఓ ఛానల్‌కిచ్చిన ఇంటర్వ్యూలో ఈ విషయాన్ని స్వయంగా వెల్లడించారు. 'నాకు సంబంధించిన సన్నివేశాల చిత్రీకరణ కోసం ప్రత్యేకంగా నెలరోజుల క్రితం ట్రయల్ షూట్ నిర్వహించారు. అనుకోకుండా ఆ షూట్‌లో నా చేయి ఫ్రాక్చర్ అయ్యింది. దాంతో నెలరోజులు రెస్ట్ తీసుకున్నా. ఈ నెల చివరి నుంచి డేట్స్ ఇచ్చా. నాకోసం ప్రభాస్ తన డేట్స్ మార్చుకుని, ఈ నెల చివరి నుంచి నాతోపాటు ఆయన కూడా షూటింగ్‌లో పాల్గొనబోతున్నారు.అంత పెద్ద స్టార్ అలా చేయడం నాకెందుకో హార్ట్ టచింగ్‌గా అనిపించింది. 'ఫౌజీ' అత్యంత భారీ బడ్జెట్‌తో రూపొందుతోన్న సినిమా. ఈ ప్రాజెక్ట్‌కి దాదాపు రూ.700 కోట్లు ఖర్చు చేసేందుకు మేకర్స్ ప్లాన్ చేస్తున్నారు' అని తెలిపారు మిథున్ చక్రవర్తి. ఇదిలావుంటే.. కొన్ని రోజుల క్రితం షూటింగులన్నింటికీ బ్రేక్ ఇచ్చేసి వెకేషన్ అంటూ ఇటలీ వెళ్లారు ప్రభాస్. మూడ్నాలుగు రోజుల్లో మళ్లీ ఆయన తిరిగి ఇండియా చేరుకోనున్నారు. ప్రస్తుతం ప్రభాస్ హీరోగా నటిస్తున్న ది రాజాసాబ్, ఫౌజీ సినిమాలు చిత్రీకరణ దశలో ఉన్నాయి. ప్రభాస్ ఇండియా రాగానే వీటి షూటింగులపై క్లారిటీ రానుంది. మిథున్ మాటలను బట్టి ఆయన ముందు 'ఫౌజీ' సెట్‌లోకి ఎంటరవుతారని అర్థమవుతోంది.



# ఆ లైక్ వెనక మర్మమేమిటో..?

అగ్ర కథానాయిక సమంత ఓ ఇన్‌స్టాగ్రామ్ పోస్ట్‌కు కొట్టిన లైక్ ఇప్పుడు హాట్‌టాపిక్‌గా మారింది. సోషల్‌మీడియాలో చురుగ్గా ఉండే ఈ భామ మహిళాసాధికారతతో పాటు వారిలో స్ఫూర్తినింపే అంశాల పట్ల అభిప్రాయాలను వ్యక్తం చేయడానికి ఎప్పుడూ ముందుంటుంది. అలాగే మహిళల ఆరోగ్యం, ఫిట్‌నెస్ సంబంధిత అంశాలను కూడా తన పోస్టుల్లో ప్రస్తావిస్తుంటుంది. తాజాగా ఆమె వైవాహిక బంధాలు విఫలం కావడం గురించి 'సక్సెస్‌వెర్స్' అనే ఓ ఇన్‌స్టా ఖాతా షేర్ చేసిన పోస్ట్‌కు లైక్ కొట్టింది. 'జీవిత భాగస్వామి అయిన భార్య అనారోగ్యానికి గురైతే.. పురుషులు ఆమెను వదిలివేయాలని ప్రయత్నాలు చేస్తున్నారు. ఇందుకు భిన్నంగా మహిళలు మాత్రం అనారోగ్యానికి గురైన భర్త పక్షాన ఉండాలని కోరుకుంటున్నారు' అంటూ ఆ పోస్ట్‌లో పేర్కొన్నారు. ఈ పోస్ట్‌కు సమంత లైక్ కొట్టడం సోషల్‌మీడియాలో చర్చనీయాంశమైంది.



# అట్లీ సినిమా కోసం లుక్‌టెస్ట్

అల్లు అర్జున్ కథానాయకుడిగా అట్లీ దర్శకత్వంలో తెరకెక్కనున్న పాన్ వరల్డ్ యాక్షన్ ఎంటర్‌టైనర్ కోసం ప్రిపరేషన్స్ మొదలయ్యాయి. కొద్దిరోజుల క్రితమే ఈ సినిమాకు సంబంధించిన అధికారిక ప్రకటన వెలువడింది. 'పుష్ప' ఫ్రాంచైజీ తర్వాత అల్లు అర్జున్ నటిస్తున్న చిత్రమిదే కావడంతో దేశావ్యాప్తంగా ఉన్న ఆయన అభిమానులు ఈ సినిమా కోసం ఆతృతగా ఎదురుచూస్తున్నారు. దర్శకుడు అట్లీ తనదైన శైలి మాస్, యాక్షన్ అంశాలతో ఈ చిత్రాన్ని తెరకెక్కించబోతున్నారని తెలిసింది. ఈ సంవత్సరాంతంలో ఈ సినిమా సెట్స్‌మీదకు రానుంది. ఈ సినిమా ప్రిపరేషన్‌లో భాగంగా కొద్దిరోజుల క్రితం హీరో అల్లు అర్జున్, దర్శకుడు అట్లీ ముంబయి వెళ్లారు. త్వరలో అల్లు అర్జున్ పాత్రకు సంబంధించిన లుక్‌టెస్ట్, కాన్సెప్ట్ షూట్‌ను తీయబోతున్నారని తెలిసింది. అల్లు అర్జున్ లుక్ విషయంలో దర్శకుడు అట్లీ ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నాడని, రెండుమూడు ఆప్షన్స్‌ను పరిశీలిస్తున్నారని సమాచారం. సైన్స్ ఫిక్షన్‌గా ఈ చిత్రాన్ని తెరకెక్కించబోతున్నారని, భారతీయ సినిమాలో ఇప్పటివరకు రాని వినూత్నమైన కాన్సెప్ట్ ఇదని చెబుతున్నారు.

# పొంగులేటి క్యాంపు ఆఫీస్ ఇంచార్జ్ తంబూరి దయాకర్ రెడ్డి అనుచిత వ్యాఖ్యలను ఖండించిన మేడా




**ఖమ్మం /అక్షిత బ్యూరో :**

మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి రాజకీయ అరేంగేట్రం నుండి తనకు చేదోడు వాదోడుగా వుంటూ అనతి కాలంలోనే ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రజలకు తలలో నాలుకగా మారిన పొంగులేటి క్యాంపు ఆఫీస్ ఇంచార్జ్ తంబూరి దయాకర్ రెడ్డి పై నేలకొండపల్లి మండలానికి చెందిన బిఆర్ యస్ నాయకుడు చేసిన వ్యాఖ్యలను నేషనల్ ట్రైబల్ ఫెడరేషన్ తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కాంగ్రెస్ పార్టీ నాయకులు మేడా విజయ్ కుమార్ తీవ్రంగా ఖండించారు.నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ అందరితో కలివిడిగా మెలుగుతూ తన దగ్గరకు వచ్చిన ప్రజలకు చేతనైన సహాయం చేస్తాడనే మంచి పేరు సంపాదించుకున్న ఆఫీస్ ఇంచార్జీ దయాకర్ రెడ్డి. కార్యకర్తలు అర్ధరాత్రి ఫోన్ చేసిన స్పందించే మనిషిపై అనుచిత వ్యాఖ్యలు చేయడం సరికాదని మేడా అన్నారు ఇలానే అనుచిత వ్యాఖ్యలు చేస్తే కాంగ్రెస్ కార్యకర్తలు పొంగులేటి శ్రీనివాసరెడ్డి అభిమానులు చూస్తూ ఊరుకోరని మేడా అన్నారు.

# సివిల్స్ టాపర్ వరంగల్ విద్యార్థిని



**వరంగల్, అక్షిత బ్యూరో:**

యూ,పీ,ఎస్సి సివిల్స్ ఫలితాల్లో వరంగల్ శివనగర్ కు చెందిన ఈట్టబోయిన సాయి శివాని ఆల్ ఇండియా 11వ ర్యాంక్ సాధించారు.తండ్రి రాజు మెడికల్ రిప్రజెంటేటివ్ గా పనిచేస్తున్నారు.. ఈ సరస్వతీ పుత్రిక గ్రూప్స్ పరీక్షల్లోనూ సత్తా చాటారు.తెలంగాణ ప్రభుత్వం 'రాజీవ్ గాంధీ సివిల్స్ అభయహస్తం' కింద అందజేసిన రూ.లక్ష ఆర్థిక సాయాన్ని పొందారు. ఆ డబ్బుతోనే సివిల్స్ పరీక్షలకు ప్రిపేరై రాష్ట్రానికి ఖ్యాతి తెచ్చారు.ఈట్టబోయిన సాయి శివాని ని కలిసి ప్రముఖ అడ్వకేట్ అల్లం నాగరాజు స్థానికులు అభినందించారు.

# రైతుల సమస్యలపై కలెక్టర్ ని కలిసిన ఎమ్మెల్సీ తాతా మధు సండ్ర వెంకట వీరయ్య



**ఖమ్మం /అక్షిత బ్యూరో :**

ఖమ్మం జిల్లా రైతులు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలను కలెక్టర్ కి తెలియజేసిన ఎమ్మెల్సీ ఖమ్మం జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు తాతా మధుసూదన్ మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య.ముఖ్యంగా సత్యుపల్లి నియోజకవర్గంలో ఇందిరమ్మ లబ్ధిదారులు జాబితాలో గృహలక్ష్మి లబ్ధిదారులకు అవకాశం కల్పించాలని ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రాజకీయ నాయకులు జోక్యం చేసుకుంటున్నారని రైతులకు సరైన న్యాయం చేకూరేలా చర్యలు తీసుకోవాలని తెలియజేశారు.1638 సన్నరకం వరి ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలలో ధాన్యాన్ని సేకరించాలి కానీ కొనుగోళ్లు కేంద్రాల్లో 1638 సన్నరకం ధాన్యం కొనుగోలు జరగటం లేదని 1638 సన్నరకం ధాన్యం కొనుగోలు జరిగేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ను కోరారు.ఈ కార్యక్రమంలో పెనుబల్లి మండల పార్టీ అధ్యక్షులు కనగాల వెంకటరావు మోహన్ రావు అశోక్ మల్లిదు వెంకన్న ఆసిఫ్ పాషా మరియు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ప్రాధాన్యతలను గుర్తించి పనిచేయండి

## భూభారతి చట్టం అమలు బాధ్యత కలెక్టర్లదే

## ఇందిరమ్మ ఇళ్లను తక్షణం పూర్తి చేయించండి

## కలెక్టర్లను ఆదేశించిన మంత్రి పొంగులేటి





**హైదరాబాద్, అక్షిత బ్యూరో :**

ప్రభుత్వ ఆలోచనలు, ప్రాధాన్యతలకు అనుగుణంగా పనిచేయాలని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వానికి ప్రతిష్టాత్మకమైన ఇందిరమ్మ ఇండ్లు, భూభారతి చట్టం అమలుపై కలెక్టర్లు మరింత ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. తెలంగాణ రాష్ట్ర సచివాలయం నుంచి మంగళవారం నాడు చీఫ్ సెక్రటరీ శ్రీమతి శాంతికుమారితో కలిసి భూభారతి ,ఇందిరమ్మ ఇండ్లు, ఎల్ ఆర్ ఎస్ తదితర అంశాలపై కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రజలకు అవసరమైన చిరస్మరణీయమైన భూభారతి చట్టాన్ని తీసుకువచ్చామని ఈ చట్టాన్ని అమలు చేయవలసిన బాధ్యత కలెక్టర్లదేనని స్పష్టం చేశారు. భూభారతి చట్టంపై పైపైనే కాకుండా లోతుగా అధ్యయనం చేసి ప్రజల్లోకి వెళ్లాలని కలెక్టర్సకు సూచించారు. భూభారతి పైలట్ ప్రాజెక్ట్ అమలుచేస్తున్న నాలుగు మండలాల్లోని 56 రెవెన్యూ గ్రామాలకు గాను 16 గ్రామాల్లో ఈనెల 17వ తేదీ నుంచి రెవెన్యూ సదస్సులు నిర్వహించడం జరిగిందని, ఇప్పటివరకు ఈసదస్సుల్లో భూ సమస్యలకు సంబంధించి ఖమ్మం జిల్లా నేలకొండపల్లిలో 1076, నారాయణపేట జిల్లా మద్దూర్ లో 233, కామారెడ్డి జిల్లా లింగంపేట 810 ,ములుగు జిల్లా వెంకటాపురంలో 3786 మొత్తం 5,905 దరఖాస్తులు వచ్చాయని తెలిపారు.ఈనెల 30వ తేదీలోగా పైలట్ మండలాల్లో రెవెన్యూ సదస్సులను పూర్తిచేయాలని కలెక్టర్లకు సూచించారు. ఈ నాలుగు పైలట్ మండలాల్లో వచ్చిన అనుభవాలను దృష్టిలో పెట్టుకొని మే మొదటి వారంలో హైదరాబాద్ మినహా మిగిలిన 28 జిల్లాల్లోని ఒక్కో మండలాన్ని పైలట్ మండలంగా తీసుకొని 28 మండలాల్లో భూభారతి చట్టాన్ని అమలు చేస్తామని తెలిపారు. దీనికిముందు ఆ నాలుగు మండలాల్లోని తహశీల్దార్ నేతృత్వంలోని అధికారుల బృందం, ఈ 28 మండలాల్లోని తహశీల్దార్, డిప్యూటీ- తహశీల్దార్, మరో ఇద్దరు అధికారులకు భూభారతి చట్టంపై వర్క్‌షాపు నిర్వహించడం జరుగుతుందన్నారు.రాష్ట్రంలో 605 మండలాలకు గాను 159 మండలాల్లో భూభారతిపై అవగాహనా సదస్సులు నిర్వహించడం జరిగిందన్నారు. సిసిఎల్ఎ స్థాయిలో పెండింగ్‌లో ఉన్న ధరణి దరఖాస్తులను కూడా పైలట్ మండలాల్లోని రెవెన్యూ సదస్సులలో చేర్చాలని సూచించారు. వర్షా కాలాన్ని దృష్టిలో పెట్టుకొని యుద్ధప్రాతిపదికన ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపిక పక్రియను మే మొదటివారంలోగా పూర్తిచేసి నిర్మాణాలను వేగవంతం చేయాలని మంత్రిగారు కలెక్టర్లను ఆదేశించారు. నియోజకవర్గానికి 3500 ఇండ్ల చొప్పున లబ్ధిదారులను ఎంపిక చేయాలని, 200 దరఖాస్తులకు ఒక గెజిటెడ్ అధికారిని నియమించి అర్హులకే ఇందిరమ్మ ఇండ్లు అందేలా చూడాలని, అనర్హులను ఎంపిక చేస్తే ఆ గెజిటెడ్ అధికారిదే బాధ్యత వహించాల్సి ఉంటుందన్నారు. ఇందిరమ్మ ఇండ్లను 400 చదరపు అడుగులకు తగ్గకుండా 600 చదరపు అడుగులకు మించకుండా నిర్మాణం జరిగితేనే డబ్బులు విడుదల చేయాలని సూచించారు. నిర్మాణదశలను బట్టి లబ్ధిదారులకు ప్రతిసోమవారం నాడు వారి ఖాతాలోనే నేరుగా డబ్బులను జమచేయాలని సూచించారు. లబ్ధిదారులకు తక్కువ ధరకు స్టీల్ సిమెంట్ ఇచ్చేవిధంగా త్వరలో పరిశ్రమల శాఖామంత్రి శ్రీధర్‌బాబుతో కలిసి ఆయా పరిశ్రమల యాజమాన్యాలతో సమావేశం నిర్వహిస్తామని వెల్లడించారు. ఎల్ ఆర్ ఎస్ కు గడువు ఈనెల 30 వ తేదీతో ముగుస్తుందని మరో సారి గడువు పెంచే ఆలోచన ప్రభుత్వానికి లేదని మంత్రిగారు స్పష్టం చేశారు. మరో వారంరోజుల వ్యవధి మాత్రమే ఉందని ప్రభుత్వం కల్పించిన 25 శాతం రాయితీని ఉపయోగించుకోవాలన్నారు. ఎల్.ఆర్.ఎస్ అమలులో కలెక్టర్ల పనితీరు అభినందనీయమన్నారు. ఈ సమావేశంలో స్టాంప్స్, రిజిస్ట్రేషన్ ఐజీ జ్యోతి బుద్ధప్రకాష్, ఎమ్ ఎ యూడీ మున్సిపల్ శాఖ ముఖ్యకార్యదర్శి దానకిశోర్ ,హౌసింగ్ కార్పోరేషన్ ఎండీ విపి గౌతమ్, సిసిఎల్ ఎ డైరెక్టర్ మకరంద్, తదితరులు పాల్గొన్నారు.

# కాశ్మీర్‌లో పెట్రేగిని ముష్కరులు

కాల్పుల్లో 27 మంది

పర్యాటకులు మృతి

మరో 20 మంది

పరిస్థితి విషమం

**శ్రీనగర్, అక్షిత బ్యూరో :**

జమ్మూకశ్మీర్‌లో ఉగ్రవాదులు మరోసారి పేట్రేగిపోయారు. హిందూ పర్యాటకులు లక్ష్యంగా జరిపిన కాల్పుల్లో 27మంది బలయ్యారు. అనంత్‌నాగ్ జిల్లా పహల్గాంలో పర్యటకులే లక్ష్యంగా దాడులకు తెగబడ్డారు. మినీ స్విట్జర్లాండ్‌గా పేరొందిన బైసరన్ ప్రాంతంలో విహారానికి వచ్చిన వారిపై పాశవిక దాడికి పాల్పడ్డారు. ఈ ఘటనలో 27 మంది పర్యాటకులు ప్రాణాలు కోల్పోగా.. మరో 20 మంది పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలుస్తోంది. ఇటీవల కాలంలో జమ్మూకశ్మీర్‌లో అతిపెద్ద ఉగ్ర ఘటన ఇదేనని ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లా పేర్కొన్నారు. మంగళవారం మధ్యాహ్నం 3 గంటల ప్రాంతంలో బైసరన్ ప్రాంతంలో ఉన్న దాదాపు 40 మంది పర్యటకులను అటవీ ప్రాంతం నుంచి వచ్చిన ఉగ్రవాదులు ఒక్కసారిగా చుట్టుముట్టారు. అనంతరం విచక్షణా రహితంగా కాల్పులకు తెగబడ్డారు. దీంతో కొంతమంది అక్కడికక్కడే కుప్పకూలగా.. అనేక మంది తీవ్ర గాయాలపాలయ్యారు. రక్తపు మడుగులో పడిఉన్న మృతదేహాలతో స్థానికంగా భీతావహ వాతావరణం నెలకొంది. తమ వారిని కాపాడాలంటూ పలువురు విజ్ఞప్తి చేస్తున్న దృశ్యాలు బయటకు వచ్చాయి. ఈ ప్రాంతానికి కేవలం కాలినడకన లేదా గుర్రాలపై మాత్రమే చేరుకునే అవకాశం ఉండటంతో బాధితులను తరలించడం కష్టమైంది. బైసరన్‌లో కాల్పుల శబ్దం వినిపించడంతో వెంటనే అప్రమత్తమైన భద్రతా బలగాలు హుటాహుటిన ఘటనా ప్రాంతానికి తరలివెళ్లాయి. గాయపడిన వారిని హెలికాప్టర్ ద్వారా ఆస్పత్రికి తరలించారు. అప్పటికే స్థానికులు గుర్రాల సాయంతో పలువురిని తీసుకెళ్లినట్లు సమాచారం. తొలుత మృతుల సంఖ్య తక్కువగానే ఉన్నట్లు పేర్కొన్నప్పటికీ.. ప్రస్తుతం 27కి చేరినట్లు తెలుస్తోంది. గాయపడిన వారిలో మరికొందరి పరిస్థితి కూడా విషమంగా ఉన్నట్లు సమాచారం. మరోవైపు.. కాల్పుల ఘటనతో పహల్గాం వీధులు నిర్మానుష్యంగా మారాయి. పర్యటకులు సైతం సురక్షిత ప్రాంతాలకు తరలివెళ్లినట్లు తెలిసింది. 38 రోజుల పాటు కొనసాగే అమర్‌నాథ్ యాత్ర జులై 3 నుంచి ప్రారంభం కానుంది. దేశవ్యాప్తంగా లక్షల మంది యాత్రికులు రెండు మార్గాల్లో ఇక్కడకు చేరుకుంటారు. అనంత్‌నాగ్ జిల్లాలో పహల్గాం మార్గంలోనే 48 కి.మీ మేర ఉండగా.. 14కి.మీ మార్గం గండేర్బల్ జిల్లా నుంచి ఉంటుంది. ఈ నేపథ్యంలో పర్యటకులపై ఉగ్రవాదులు దాడికి తెగబడటం ఆందోళన కలిగిస్తోంది. ఇప్పటికే ఈ ఘటనపై ప్రధాని మోదీ హోంమంత్రి అమిత్ షాతో మాట్లాడారు. అమిత్ షా ఉన్నతస్థాయి విచారణచేపట్టారు. అనంతరం ఆయన ఘటనా స్థలికి బయలు దేరారు.

# సౌదీ పర్యటనకు భారత ప్రధాని మోడి

## జెట్ ఫైటర్లతో ఘనంగా స్వాగతించిన సౌదీ

**న్యూఢిల్లీ, అక్షిత బ్యూరో :**

ప్రధాని నరేంద్రమోదీ మంగళవారం సౌదీ అరేబియా పర్యటనకు వెళ్లారు. ఈ సందర్భంగా అరుదైన సందర్భం చోటుచేసుకుంది. ఎన్నడూ లేనివిధంగా ఆ దేశం మోదీని ప్రత్యేకంగా స్వాగతించింది. మోదీ ప్రయాణిస్తున్న విమానం సౌదీ అరేబియా గగనతలంలోకి ప్రవేశించగానే.. రాయల్ సౌదీ ఎయిర్‌ఫోర్స్‌కు చెందిన ఎఫ్-15 విమానాలు దానిని అనుసరించి, సగౌరవంగా స్వాగతించాయి. దీనికి సంబంధించిన వీడియోను విదేశాంగశాఖ షేర్ చేసింది. రెండు దేశాల మధ్య రక్షణ సహకారాన్ని మరింత బలోపేతం చేసుకునే దిశగా అడుగులు పడతాయని ఈ ఆత్మీయ స్వాగతం చాటుతోంది. ప్రధాని రెండు రోజుల పర్యటనలో భాగంగా ఈ రోజు సౌదీ వెళ్లారు. ఇంధనం, వాణిజ్యం, రక్షణ వంటి పలు కీలక రంగాల్లో పరస్పర సహకారాన్ని మరింత బలోపేతం చేసుకోవడం లక్ష్యంగా ఈ పర్యటన సాగనుంది. మోదీ, సౌదీ అరేబియా యువరాజు మొహమ్మద్ బిన్ సల్మాన్‌ల నడుమ ఇటీ-వల జరిగిన చర్చల తర్వాత ఇరుపక్షాల మధ్య పలు ఒప్పందాలు కుదిరాయి. భారత్, సౌదీ అరేబియాల మధ్య ఇప్పటికే బలమైన వ్యూహాత్మక భాగస్వామ్యం ఉంది. సౌదీ అరేబియా యువరాజు మొహమ్మద్ బిన్ సల్మాన్ ఆహ్వానం మేరకు ప్రధాని మోదీ జెడ్డాలో ల్యాండ్ అయ్యారు. దీనిపై ప్రధాని ఎక్స్ వేదికగా స్పందించారు. 'ఈ పర్యటన రెండు దేశాల మధ్య స్నేహాన్ని మరింత బలోపేతం చేయనుంది. ఈ రోజు, రేపు పలు కార్యక్రమాల్లో పాల్గొనేందుకు ఎదురుచూస్తున్నానని చెప్పారు. మోదీ ఆ దేశానికి వెళ్లడం ఇది మూడోసారి కావడం విశేషం. ఇటీవల సౌదీతో మనబంధం బలోపేతం కావడంతో మోడీకి ఆదరణ పెరుగుతోంది.



Edited, Printed, Published & Owned by Mathangi Guruvaiah, and Printed at Spoorthi Publications, H.No.7-1059/1, Bangarugadda, Miryalaguda, Nalgonda District - Telangana, and Published at H.No.7-1059/1,Bangarugadda, Miryalaguda, Nalgonda District - Telangana. Editor : Mathangi Guruvaiah, Email : akshithadaily@gmail.com, Cell: 9000556444 RNI NO.APTEL/2011/37073

## చిన్నారులకు అక్షరాభ్యాసం




వార్త 8లో



www.aakshitha.com
People's voice
# అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY

## తెలంగాణ దిక్సూచి

బుధవారం, 23 ఏప్రిల్ 2025 పేజీలు : 8

# రైతుల మేలుకే భూ భారతి

భూ భారతి చట్టంపై నిర్వహిస్తున్న అవగాహన సదస్సులలో భాగంగా మ్యుటేషన్లు, డి ఫామ్ పట్టాలు, అన్ సైన్డ్ ఖాతాలకు సంబంధించిన సమస్యలను క్షేత్రస్థాయిలో గుర్తించినట్లు జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి తెలిపారు.



వార్త 2లో



## పౌష్టికాహారం ద్వారానే చిన్నారుల ఎదుగుదల

వార్త 8లో



## బాధితుల నుండి వినతులను స్వీకరించిన కొండా మురళి

వార్త 8లో

## పారిశుధ్య కార్మికులకు టోపీలు పంపిణీ

వరంగల్, అక్షిత బ్యూరో:

గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ లో పారిశుద్ధ్య సిబ్బంది గా విధులు నిర్వహిస్తున్న కార్మికుల కి సోమవారం బల్దియా ప్రధాన కార్యాలయంలో మేయర్, గుండు సుధారాణి కమిషనర్ డా. అశ్విని తానాజీ వాకడేలు వేసవి కాలంలో రక్షణకు గాను ఇరువురు సంయుక్తంగా వారికి టోపీలను అందజేశారు. ఈ కార్యక్రమంలో సి ఎం హెచ్ ఓ డా.రాజారెడ్డి, ఇంచార్జ్ సిటీ ప్లానర్ రవీందర్ రాడేకర్, ఏ సి పి శ్రీనివాస్ రెడ్డి, ఏం హెచ్ ఓ డా.రాజేష్ పాల్గొన్నారు.



# పౌష్టికాహారంతోనే రోగనివారణ సాధ్యం




వార్త 2లో




## ఏప్రిల్ 27 న వరంగల్ సభకు వేలాదిగా తరలి రావాలి

వార్త 8లో

# రైతుల మేలుకే భూ భారతి

**నల్గొండ, అక్షిత ప్రతినిధి :**

భూ భారతి చట్టంపై నిర్వహిస్తున్న అవగాహన సదస్సులలో భాగంగా మ్యుటేషన్లు, డి ఫామ్ పట్టాలు, అన్ సైన్డ్ ఖాతాలకు సంబంధించిన సమస్యలను క్షేత్రస్థాయిలో గుర్తించినట్లు జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి తెలిపారు. మంగళవారం మంత్రి హైదరాబాద్ నుండి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఏ .శాంతి కుమారి, రాష్ట్ర స్థాయి ఉన్నతాధికారులతో కలిసి భూ భారతి , ఇందిరమ్మ ఇండ్లు, ఎల్ఆర్ఎస్, తదితర అంశాలపై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. భూ భారతి చట్టంపై జిల్లాలలో నిర్వహిస్తున్న అవగాహన సదస్సులపై జిల్లా కలెక్టర్ల అభిప్రాయాన్ని మంత్రి కోరిన సందర్భంలో నల్గొండ జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి తన పరిశీలనలను మంత్రికి వివరిస్తూ నల్గొండ జిల్లాలో మొత్తం 33 మండలాలకు గాను, ఇప్పటివరకు 11 మండలాలలో భూ భారతిపై అవగాహన సదస్సులు పూర్తి చేయడం జరిగిందని , ఆయా మండలాలలో సదస్సుల నిర్వహణ సందర్భంగా, ప్రత్యేకించి దేవరకొండ, నాగార్జునసాగర్ వంటి నియోజకవర్గాలలో డి ఫామ్ పట్టాలు, ఆన్ సైన్డ్ ఖాతాలు,మ్యుటేషన్ల కు సంబంధించి సమస్యలు తమ దృష్టికి వచ్చినట్లు తెలిపారు .ఈ విషయాలన్నింటిపై త్వరలోనే పైలెట్ ప్రాజెక్టు జిల్లాల కలెక్టర్లతో నిర్వహించే సమావేశంలో సమీక్షించి తగు చర్య తీసుకుంటామని మంత్రి తెలిపారు. తక్కిన జిల్లాలలో ఎంపిక చేసిన పైలెట్ మండలాలలో చేపట్టే భూ భారతి చట్టం అమలుపై రెండు రోజులపాటు హైదరాబాదులో వర్క్ షాప్ నిర్వహించేందుకు నిర్ణయించడం జరిగిందని, రాష్ట్ర ముఖ్యమంత్రితో చర్చించిన అనంతరం వర్క్ షాపు వివరాలు తెలియజేయడం జరుగుతుందని, ఈలోగా పైలెట్ మండలాల నుండి తహసిల్దార్, డిప్యూటీ తహసిల్దార్లను వర్క్ షాప్ కు పంపించేందుకు సంసిద్ధంగా ఉండాలన్నారు.

ప్రత్యేకించి నల్గొండ జిల్లాలో డి ఫామ్ పట్టాలకు సంబంధించి ఒరిజినల్ గా ఉన్న భూమి , పట్టాలు ఇచ్చిన భూమి, తదితర పూర్తి వివరాలను తయారు చేయాలని తెలిపారు. భూభారతి అవగాహన సదస్సుల అనంతరం పైలెట్ మండలాలతో పాటు, తక్కిన మండలాలలో సైతం భూ భారతి చట్టం అమలుకు సంబంధించి నిర్వహించే వర్క్ షాపు అవసరాన్ని ఆయన జిల్లా కలెక్టర్ల ద్వారా అడిగి తెలుసుకున్నారు. ఈ నెల 30 నాటికి పైలెట్ ప్రాజెక్టు పూర్తవుతుందని,ఈ 4 పైలెట్ మండలాల అనుభవంతో భూ భారతి చట్టాన్ని ఇంకా పకడ్బందీగా అమలు చేయడం జరుగుతుందని తెలిపారు. భూ భారతి చట్టం రైతులకు ఎంతగానో ఉపయోగపడుతుందని, దీనిని అమలు చేసే బాధ్యత పూర్తిగా అధికారులపై ఉందని, అందువల్ల అధికారులు చట్టం పట్ల పూర్తిగా లోతుకు వెళ్లి అధ్యయనం చేసి రైతులకు మేలు చేయాలని కోరారు. ఇందిరమ్మ ఇండ్ల సమీక్ష సందర్భంగా మొదటి దశ ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో భాగంగా ప్రతి 200 ఇండ్లకు ఒక గెజిటెడ్ అధికారి నియామకం, నియోజకవర్గాల వారిగా ఇన్చార్జి అధికారుల నియామకం, ఆయా గ్రామాల వారీగా ఇందిరమ్మ ఇండ్లను కేటాయిస్తూ ఇన్చార్జి మంత్రి ఆమోదంతో జాబితాల తయారీ , తదితర విషయాలపై ఆయన సమీక్షించారు. సాధ్యమైనంత త్వరగా ఇండ్ల కేటాయింపులు చేసి ఇన్చార్జి మంత్రి ఆమోదంతో జాబితాలను పంపించాలన్నారు. ఇందిరమ్మ ఇండ్లకు సంబంధించిన పనులకు రెవెన్యూ, తాగునీటి సరఫరా శాఖల సిబ్బంది సేవలను తీసుకోవద్దని మంత్రి తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల కేటాయింపు పరిశీలన పూర్తి నాణ్యతగా ఉండాలని, జాగ్రత్తగా పరిశీలించి ఎంపిక చేయాలని అన్నారు. ఇందిరమ్మ ఇండ్లకు ఇసుకను అందుబాటులో ఉంచాలని తెలిపారు. దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా ఇందిరమ్మ ఇండ్లకు రాష్ట్ర ప్రభుత్వమే పూర్తిగా ఐదు లక్షల రూపాయలను ఇచ్చి ఇందిరమ్మ ఇండ్లు కట్టిస్తున్న విషయాన్ని లబ్ధిదారులకు, ప్రజలకు తెలియజేయాలని, ఇదే విషయమై ప్రతి మండలంలో ఒక నమూనా ఇంటిని కట్టించడం జరిగిందని, అవసరమైతే ఆ నమూనా ఇండ్లను చూపించే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. పట్టణ ప్రాంత లబ్ధిదారులు పట్టణాలకు 5,6 కిలోమీటర్ల దూరంలో ఇందిరమ్మ ఇల్లు కట్టించి ఇస్తే వెళ్లేందుకు సుముకత చూపకపోవడం వల్లపట్టణ ప్రాంతంలోని మురికివాడల్లో కనీసం 500 ఇండ్లు ఒకే చోట నిర్మించే విధంగా జిల్లా అధికారులు గుర్తించాలని, ప్రత్యేకంగా పూర్వపు ఉమ్మడి జిల్లా కేంద్రాలలో మూడు అంతస్తుల నిర్మాణం చేపట్టేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఇందిరమ్మ ఇండ్లకు సంబంధించి మే 5 లోగా ఇదివరకే నిర్దేశించిన ప్రక్రియ మొత్తం పూర్తి కావాలని ఆయన ఆదేశించారు . ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాన్ని కూడా వెంటనే చేపట్టాలని, వర్షాకాలం ప్రారంభమవుతే లబ్ధిదారులు ఇబ్బంది పడతారని తెలిపారు. నిర్దేశించిన సమయంలోగా ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాన్ని పూర్తి చేయాలని ఇళ్ల నిర్మాణం చేపట్టిన వారికి తక్షణమే నిధులు విడుదల చేయడం జరుగుతుందని, ప్రతి శనివారం సంబంధిత జిల్లా కలెక్టర్లు వివరాలను అప్లోడ్ చేస్తే ప్రతి సోమవారం గృహ నిర్మాణ శాఖ సెక్రెటరీ ద్వారా నిధులను విడుదల చేయడం జరుగుతుందని మంత్రి స్పష్టం చేశారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఏ. శాంతి కుమారి ఆయా అంశాలపై సూచనలు చేశారు.జిల్లా నుండి జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి తో పాటు ,మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ అమిత్, ఆర్డీవోలు వై.అశోక్ రెడ్డి, రమణారెడ్డి, శ్రీదేవి, గృహ నిర్మాణ శాఖ పిడి రాజకుమార్, జిల్లా పరిషత్ సీఈవో ప్రేమ్ కరణ్ రెడ్డి,రెండవ యూనిట్ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ వెంకటేశ్వర్లు, తదితరులు ఈ వీడియో కాన్ఫరెన్స్ కు హాజరయ్యారు.







# పౌష్టికాహారంతోనే రోగనివారణ సాధ్యం

**మిర్యాలగూడ, ఏప్రిల్ 22 అక్షిత ప్రతినిధి :**

పౌష్టికాహారంతోనే రోగనివారణ సాధ్యమవు తుందని మిర్యాలగూడ ఎంపిడిఓ ఎం.శేషగిరిశర్మ అన్నారు. ఐసీడీఎస్ మిర్యాలగూడ అర్బన్ ప్రాజెక్ట్ పరిధిలోని చిల్లపురం సెక్టార్ వాటర్ ట్యాంక్ తండా అంగన్వాడి కేంద్రం పరిధిలో పోషణ పక్షం కార్యక్రమం షెడ్యూల్ ప్రకారం ఐసీడీఎస్ ప్రాజెక్టు ఆఫీసర్ రేఖల మమత ఆదేశానుసారం షెడ్యూల్లో భాగంగా అంగన్వాడి కేంద్రంలో మంగళవారం ప్రీస్కూల్ సంసిద్ధ కార్యకలాపాలు గ్రాడ్యుయేషన్ డే నిర్వహించడంపై ప్రోత్సహించే ఆట ఆధారిత అభ్యాసంపై పిల్లలకు ప్రదర్శన కార్యక్రమము నిర్వహించారు. అంగన్వాడి కేంద్రంలో పిల్లల పోర్ట్ పోలియోను ప్రదర్శించారు. కార్యక్రమంలో ముఖ్య అతిథి శర్మ మాట్లాడుతూ గర్భిణులు, బాలింతలకు 1000 రోజుల ప్రాముఖ్యతను గూర్చి గర్భిణీ గర్భం ధరించిన నాటి నుండి తీసుకోవలసిన సమతుల ఆహారం, ఆరోగ్య తనిఖీలు, హిమోగ్లోబిన్ 12 కంటే తక్కువ ఉండకుండా పౌష్టికాహార ప్రాముఖ్యత సమతుల ఆహారం తీసుకోవాలని కోరారు. వైద్యశాఖ ఇస్తున్న ఐరన్ పోలిక్ యాసిడ్ టాబ్లెట్లను గర్భిణీ బాలింతలు ఉపయోగించాలని అవగాహన కల్పించారు. అదేవిధంగా సెక్టార్ సూపర్వైజర్ వాణి మాట్లాడుతూ గర్భిణీలకు బిపి అదుపులో ఉండేలాగా జాగ్రత్త వహించాలని, గర్భిణీ ప్రసవించిన తర్వాత బిడ్డకు గంటలోపు ముర్రుపాలు పట్టాలని వేరే ఏ ద్రావణాలు ఇవ్వరాదని ఆరు నెలలు నిండిన బిడ్డకు అందించే అనుబంధ పోషకాహారం గురించి వివరించి చెప్పారు. చిల్డ్రన్ కార్యక్రమ నిర్వహణను గూర్చి వివరించారు. ప్రీస్కూల్ సిలబస్ గురించి ప్రీస్కూల్ కార్నర్స్ గురించి ప్రీస్కూల్ వర్క్ బుక్స్. పిల్లలకు ఆటపాటలతో అందించే అభ్యాసన గురించి ప్రీస్కూల్ పిల్లల తల్లులకు తెలిపారు. గర్భిణీలు, బాలింతలు కౌమార బాలికలు, పిల్లలకు రక్తహీనత గురించి అవగాహన కల్పించి పోషణ ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీఓ ఎం.రమేష్, సూపర్వైజర్ వాణి గ్రామ కార్యదర్శి జ్యోతి, అంగన్వాడీ టీచర్లు బుజ్జి, నాగలక్ష్మి అంగన్వాడి హెల్పర్లు, ద్వాలి, వైద్యారోగ్యశాఖ ఆశా కార్యకర్త మంగమ్మ పాల్గొన్నారు.

# లెనిన్ చూపిన మార్గం ఆచరణీయం

మిర్యాలగూడ, ఏప్రిల్ 22 అక్షిత ప్రతినిధి :

లెనిన్ చూపిన మార్గంలో నడవాలని సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యులు డబ్బికార్ మల్లేష్ కోరారు. లెనిన్ 155 వ జయంతి సందర్భంగా మంగళవారం స్థానిక సీపీఎం కార్యాలయంలో లేనిన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లెనిన్ పెట్టుబడిదారీ విధానపు అత్యున్నత దశగా సామ్రాజ్యవాదమని భావనలను తీసుకువచ్చి ద్రవ్య పెట్టుబడి రూపాలను ఆవిష్కరించి మార్క్సిస్టు సిద్ధాంతాన్ని సుసంపన్నం చేసిన దిశాలి అన్నారు. సిద్ధాంతం విజయం సాధించాలంటే ఆచరణలోకి తెచ్చే అగ్రగామి దళం లాంటి శ్రామిక వర్గ పార్టీ ఉండాలని బోధించడమే గాక పాలకవర్గ పార్టీలకు భిన్నంగా దాన్ని ఎలా నిర్మించుకోవాలో కూడా ఆచరించి చూపిన దార్శనికుడు లెనిన్ అన్నారు. దాన్ని ప్రచారంతో జనంలోకి తీసుకెళ్లేందుకు ప్రచార సాధనాలు ఉండాలని ప్రజా పత్రికల వరవడికి నాంది పలికారు.. ఇందులో ఒక్కొక్కటి చేయడానికి ఒక్క జీవితకాలం చాలదన్నారు. అయినా చెప్పిన మాటలన్నీ నేటి సమాజంలో అమలవుతున్నాయన్నారు. ఆయన చెప్పిన సామ్రాజ్యవాదం ద్రవ్య పెట్టుబడి విశ్వరూపం దాల్చి ప్రపంచీకరణ పేరిట పెత్తనం చేసి ఇప్పుడు అంతర్గత సంక్షోభంలో కూరుకుపోయిన తీరు అమెరికా నుంచి తెలుగు రాష్ట్రాల్లో రొయ్యల వ్యాపారం వరకు కనిపిస్తేనే ఉందన్నారు. ఆయన మార్గంలో నడిచినప్పుడే సమసమాజం నిర్మాణం అవుతుందన్నారు కార్యక్రమంలో సిపిఎం ఒన్, టూ టౌన్ కార్యదర్శులు డాక్టర్ మల్లు గౌతమ్రెడ్డి, బవాండ్ల పాండు, నాయకులు రవినాయక్, శశిధర్రెడ్డి, ఆయూబ్, కోటి రెడ్డి, పఠాని శ్రీను, లక్మీనారాయణ, పాపి రెడ్డి పాల్గొన్నారు.



# భూ సమస్యల పరిష్కారమే లక్ష్యంగా "భూ భారతి"...!

## భూ భారతిలో అధికారాల వికేంద్రీకరణ...!!

## నిర్ణీత గడువులోపు భూమి మ్యుటేషన్ దరఖాస్తుల పరిష్కారం...!!!

## జియో మ్యాపింగ్ తో పక్కాగా భూమి హద్దుల నిర్ణయం...!!!!

## జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్...!!!!!

**జనగామ/ నర్మెట/ తరిగొప్పుల, అక్షిత ప్రతినిధి:**

భూ సమస్యల పరిష్కారమే లక్ష్యంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన భూ భారతి చట్టంపై రైతులు సంపూర్ణ అవగాహన ఏర్పర్చుకోవాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ సూచించారు. మంగళవారం, జనగామ జిల్లాలోని నర్మెట మండలం... అమ్మాపూర్ రోడ్డులో గల కేఎస్ఆర్ గార్డెన్స్ లో, అలాగే తరిగొప్పుల మండలం... రైతు వేదికలో భూ భారతి - ఆర్ఓఆర్ చట్టంపై అవగాహన సదస్సులను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అదనపు కలెక్టర్ (రెవెన్యూ) రోహిత్ సింగ్ తో కలిసి జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... భూ సమస్యలను పరిష్కరించేందుకు గాను ప్రభుత్వం రూపొందించిన భూ భారతి (ఆర్ఓఆర్) చట్టం - 2025 జనవరిలో గెజిట్ రూపంలో వచ్చిందని, సమగ్ర అంశాలను పొందుపరుస్తూ ప్రభుత్వం ఏప్రిల్ 14న ఈ చట్టాన్ని ప్రవేశపెట్టిందని కలెక్టర్ వివరించారు. ఈ చట్టంలోని అంశాలపై గ్రామాల్లో విస్తృతంగా





చర్చిస్తూ, తోటి రైతులకు కూడా అవగాహన కల్పించాలని పిలుపునిచ్చారు. భూ సమస్యలు కలిగిన రైతులు ఏడాది కాలం లోపు భూ భారతి పోర్టల్ ద్వారా దరఖాస్తులు చేసుకోవాలని సూచించారు. భూ భారతి చట్టం ప్రకారం భూ సంబంధిత సమస్యలను నిర్దిష్ట గడువు లోపు పరిష్కరించడం జరుగుతుందని తెలిపారు. ధరణిలో లేని రెండంచెల అప్పీల్ వ్యవస్థ ఈ భూ భారతి చట్టంలో ఉందని, అంతేకాకుండా ఈ చట్టంలో కొత్తగా ల్యాండ్ ట్రిబ్యునల్ కూడా అందుబాటులో ఉంటుందని పేర్కొన్నారు. ధరణిలో రెవెన్యూ కోర్టులను తొలగించడం వల్ల భూ వివాదాల విషయంలో రైతులు సివిల్ కోర్టులను ఆశ్రయించాల్సి వచ్చేదని గుర్తు చేశారు. దీని వల్ల రైతులు ఇబ్బందులు పడుతున్న విషయాన్ని గుర్తించిన రాష్ట్ర ప్రభుత్వం ప్రస్తుత భూ భారతి చట్టం ద్వారా రెవెన్యూ కోర్టులను పునరుద్ధరించిందని వెల్లడించారు. భూ సమస్యలను స్థానికంగానే పరిష్కరించుకునేందుకు తహసీల్దార్, రెవెన్యూ డివిజన్ అధికారికి, కలెక్టర్ కు అధికారాలు కల్పించారని తెలిపారు. ఆర్థిక స్థోమత లేని పేద రైతులకు ఉచిత న్యాయ సహాయం కూడా సమకూర్చడం జరుగుతుందని తెలిపారు. అలాగే ప్రతి గ్రామంలో రెవెన్యూ రికార్డులు తయారు చేసి, ప్రతి సంవత్సరం గ్రామాల్లో రికార్డులు ప్రదర్శించడం (డిస్ ప్లే) జరుగుతుందన్నారు. రెవెన్యూ వ్యవస్థను బలోపేతం చేసేందుకు ప్రతి గ్రామంలో గ్రామ పరిపాలన అధికారులను నియమించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు. ప్రస్తుతం ధరణిలో ఉన్న భూ రికార్డులు, భూ భారతి చట్టంలో కొనసాగుతాయని తెలిపారు. భూ హక్కుల రికార్డుల్లో సెక్షన్ - 4(4) కింద తప్పుల సవరణకు అర్హులైన వారు జిల్లాలో నూతన చట్టం అమల్లోకి వచ్చిన ఏడాదిలోగా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. లపెండింగ్ లో ఉన్న సాధా బైనామా పరిష్కారం కోసం భూ భారతి చట్టంలో ప్రభుత్వం అవకాశం కల్పించిందన్నారు. అంతకుముందు భూ భారతి చట్టం ద్వారా రైతులకు చేకూరే ప్రయోజనాల గురించి కలెక్టర్ ఒక్కో అంశం వారీగా పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అవగాహన కల్పించారు. అదే విధంగా సదస్సుకు వచ్చిన రైతులు, తమ సందేహాలను అడుగగా, వాటిని కలెక్టర్ నిశితంగా వివరించి, నివృత్తి చేశారు. ఈ అవగాహన సదస్సులో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ సుహాసిని, ఆర్డీఓ గోపీరామ్, తహసీల్దార్ లు మహిపాల్ రెడ్డి, రామానుజ చారి, ఇతర సంబంధిత అధికారులు, సిబ్బంది, అధిక సంఖ్యలో రైతులు, రైతు సంఘాల నాయకులు, సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.



# పరీక్షల్లో ఫెయిల్ అవ్వడం జీవితంలో ఓటమి కాదు?

**చేర్యాల, అక్షిత ప్రతినిధి:**



పదిలో కానీ ఇంటర్ లో గాని కొందరు విద్యార్థులు పరీక్షల్లో ఫెయిల్ అవ్వడం జీవితంలో ఓటమి కాదని, అది కేవలం మీ మార్గం సరిచేసుకోవాల్సిన అవకాశం ఉందని, ఇట్టి విషయాన్ని విద్యార్థులు గమనించాలని బిఆర్ఎస్ ఆకునూరు గ్రామ శాఖ అధ్యక్షులు పాల బాలరాజు అన్నారు. మంగళవారం ఇంటర్మీడియట్ ఫలితాలు వచ్చిన సందర్భంగా, చేర్యాల మీడియాతో ఫెయిల్ అయిన విద్యార్థులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ విజయం ఒక్క పరీక్షతో నిర్ణయించబడదని, ఆత్మవిశ్వాసం కోల్పోకుండా, మరల ప్రయత్నిస్తూనే ఉండాలని, అవకాశం మళ్ళీ వస్తుంది కాబట్టి ఫెయిల్ అయిన విద్యార్థులు నిరాశతో అధర్య పడవద్దని అన్నారు. ఇంటర్‌లో ఒకసారి ఫెయిలైనంత మాత్రాన, మీ జీవితం ఆగిపోలేదని, ఇది మీ జీవితంలోని ఒక చిన్న దశ మాత్రమేనని, ఇంకా మీరు సాధించవలసిన చాలా ఉందని, తొందరపడి మీ జీవితాన్ని నాశనం చేసుకోవద్దని, పట్టుదలతో కష్టపడి చదివి మరలా పరీక్షలు రాసి ఉన్నత స్థాయికి ఎదిగి, మీ తల్లిదండ్రుల కన్న కలలను నెరవేర్చాలని ఆయన విద్యార్థులకు సూచించారు.

# వేసవి వడగాలులు నియంత్రణకు చర్యలు

**వరంగల్, అక్షిత బ్యూరో:**

వేసవి వడగాలులు నియంత్రణకు ప్రణాళికాబద్ధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ డాక్టర్ సత్య శారద అన్నారు. మంగళవారం జిల్లా కలెక్టరేట్‌లో వేసవి వడగాల్పుల నేపథ్యంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై కలెక్టర్ డాక్టర్ సత్య శారద అదనపు కలెక్టర్ జి. సంధ్యారాణితో కలసి అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వడగాలులపై ప్రజలకు అవగాహన కల్పిస్తూ వివిధ ప్రచార మాధ్యమాల ద్వారా విస్తృత ప్రచారం చేయాలని అన్నారు. జూలై వరకు ఆశా కార్యకర్తల నుంచి జిల్లాస్థాయి అధికారి వరకు ప్రతి ఒక్కరూ అవసరమైన మేరకు ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉండేలా చూడాలన్నారు. వడగాలుల వల్ల వచ్చే ప్రమాదాలు, నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరిస్తూ ప్రచార బోర్డులు ఏర్పాటు చేయాలని అన్నారు. సమ్మర్‌కు సంబంధించి జిల్లా, మండలస్థాయిలో కమిటీలు ఏర్పాటు చేయాలన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో పట్టణాల్లో తాగునీటి సరఫరాకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా జాగ్రత్త వహించాలన్నారు. స్వచ్ఛంధ సంస్థల సహకారంతో ముఖ్యమైన పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో చల్లని తాగునీరు, చాలివేంద్రాలు ఏర్పాటు చేయాలని అన్నారు. సాంస్కృతిక సారథి కళాకారులతో వడగాల్పులపై ప్రచారం చేయాలని అన్నారు. అంగన్‌వాడీ కేంద్రా ల్లో టీచర్ల ద్వారా గ్రామాల్లో ప్రచారం చేయాలన్నారు. ఉపాధిహామీ పనులకు సంబంధించి సమయాలను మార్చుకోవాలన్నారు. ఈ సమావేశంలో డిఆర్ఓ విజయలక్ష్మి , జెడ్పి సీఈఓ రామి రెడ్డి, డిఎంహెచ్ఓ సాంబశివరావు, పిడి హౌసింగ్ గణపతి, డిసిఓ నీరజ, ఆర్డీవోలు సత్యపాల్ రెడ్డి ఉమారాణిలు అధికారులు పాల్గొన్నారు.



# భూమిలేని పేదలందరికీ ఆత్మీయ భరోసా అందించాలి

## వ్యకాస రాష్ట్ర కార్యదర్శి నారీ ఐలయ్య



**అక్షిత న్యూస్, వేములపల్లి:**

భూమిలేని పేదలందరికీ ఆత్మీయ భరోసా కింద రూ.12,500 ఇవ్వాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి రాష్ట్ర నారి ఐలయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.మంగళ వారం వేములపల్లి మండలం శెట్టిపాలెం గ్రామంలో జరుగుతున్న మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పనులను పరిశీలించారు.ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ కేంద్రం లోని బిజెపి ప్రభుత్వం మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేస్తూ, పథకం లేకుండా చేయడంలో భాగంగా ప్రతి ఏడాది బడ్జెట్ లో నిదులు తగ్గిస్తూ వస్తుందన్నారు.ఏడాదికి 2,5 లక్షల కోట్ల రూపాయల కేటాయించాల్సిన నిధులను 2025 సంవత్సరానికి గాను కేవలం 73వేల కోట్లు మాత్రమే కేటాయించడం జరిగిందన్నారు. వంద రోజులు జరగవలసిన ఉపాధి పనులు సగం రోజులు జరుగడం లేదన్నారు. ప్రతికూలికి దినసరి వేతనం రూ.307 ఇవ్వాల్సి ఉండగా కేవలం 100 నుంచి 200 రూపాయలు మాత్రమే ఇస్తున్నారన్నారు. అవి కూడా గత సంవత్సరం 25 వేల కోట్లు బకాయి ఉన్నాయని ఈ సంవత్సరం పనులు ప్రారంభమై నెలలు గడుస్తున్న ఇంతవరకు పైసా కూడా కూలీలకు పడలేదన్నారు. వేసవి ఎండలతో అనేక ఇబ్బందులతో ఉపాధి పనికి వెళ్తున్న కార్మికులకు కనీసం మౌలిక సౌకర్యాలు కల్పించడం లేదని,మరోవైపు రాష్ట్ర ప్రభుత్వం భూమి లేని ప్రతి కూలికి 12,500 రూపాయలు ఇస్తామని పట్టణాల్లో ఉపాధి కూలీలకు పని కల్పిస్తామని 150 రోజులు పని కల్పిస్తు 400 రూపాయలు రోజుకూలి ఇస్తామని వాగ్దానం చేసి నేటికీ అమలు చేయలేదని . కౌలు రైతులకు 15వేల రూపాయలు ఇస్తామన్న హామీని నిలబెట్టుకోవాలని, పెన్షన్స్ 2వేల రూపాయల నుండి 4వేల రూపాయలకు పెంచిఇస్తామని, మహిళలకు 2500 రూపాయలు ఇస్తామన్నారని ఇచ్చిన ఏ ఒక్క హామీని ఇంతవరకు అమలు చేయలేదని విమర్శించారు.మరోవైపు పట్టణంలోని కార్మిక హక్కులను కాలరాస్తూ కార్మిక చట్టాలను రద్దు చేస్తూ ప్రభుత్వ రంగ పరిశ్రమలన్నింటి ఆదాని, అంబానీలకు తాకట్టు పెడుతూ కారు చౌకగా కట్టబెడుతూ దేశ సంపదను లూటీ చేస్తున్నారు కేంద్ర ప్రభుత్వం మోడీ ప్రధాని కార్పొరేట్ శక్తులు కట్టవలసిన 16 లక్షల కోట్ల రూపాయలు రద్దు చేయడం దుర్మార్గమైన చర్య మరోవైపు లాభాలు వచ్చే ఐదు లక్షల కోట్ల విలువ గలిగిన పరిశ్రమలను కారు చౌకగా కట్టబెడుతున్నారు. మరోవైపు రాష్ట్రం ప్రభుత్వం , ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలు అమలు చేయడంలో విఫలం అయ్యిందన్నారు. అర్హత కలిగిన ప్రజలందరికి ఇళ్ల స్థలాలు ఇచ్చి ఇల్లు నిర్మించాలని ఖాళీ స్థలాల వారికి ఐదు లక్షల రూపాయలు మంజూరు చేయాలని ఆత్మీయ భరోసా పథకం అందరికీ అందించాలని రాష్ట్ర ప్రభుత్వాని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు బొజ్జ చిన్న వెంకులు జిల్లా సహాయ కార్యదర్శి పెంట మల్ల సుకన్య, ఉపాధి కూలీల సంఘం గ్రామ అధ్యక్షులు బొంత పుల్లయ్య, కార్యదర్శి బంటు పద్మ నాయకులు బొడ్డు పద్మ, పల్లపు రాములు,కోల లచ్చయ్య, మచ్చ అంజయ్య, గడ్డం యుగంధర్, బంటు శ్రీను, పి వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు లో వోల్టేజ్ సమస్య ఉండదు...

**లక్ష్మాపూర్ సబ్ స్టేషన్ లో నూతన బ్రేకర్ ప్రారంభం....**

**ఎస్సీ వేణుమాధవ్....**



**జనగామ/బచ్చన్నపేట, అక్షిత ప్రతినిధి:**

జనగామ జిల్లా బచ్చన్నపేట మండలంలోని లక్ష్మాపూర్ సబ్ స్టేషన్ లో బోనకొల్లు నూతన బ్రేకర్ ను, ఎస్ సి వేణుమాధవ్ ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ, రైతులకు నాణ్యమైన విద్యుత్తును మరియు ఎలాంటి లో వోల్టేజ్ సమస్యలు లేకుండా అందించడమే లక్ష్యంగా లక్ష్మాపూర్ సబ్ స్టేషన్ లో నూతన బ్రేకర్ ను, వివిధ కార్యక్రమాలు చేపట్టామని అన్నారు, ఈ కార్యక్రమంలో డి ఇ ,గణేష్, డి ఇ ,లక్ష్మి నారాయణరెడ్డి, ఏ డి ఈ, డి వేణుగోపాల్, ఏ ఈ రాజ్ కుమార్, ఎన్ సురేష్ లైన్ ఇన్స్పెక్టర్, కే శ్రీనివాస్ రెడ్డి లైన్మెన్, పరశురాం జూనియర్ లైన్మెన్, ఆంజనేయులు కట్టర్, సిబ్బంది పాల్గొన్నారు, లక్ష్మాపూర్ సబ్ స్టేషన్ లో లోల్టేజీ, సమస్య తీర్చినందుకుగాను ఎస్. సి వేణుమాధవ్ కు ఏ ఈ రాజ్ కుమార్ కు సిబ్బందికి, రైతుల తరఫున బండ నాగరం మాజీ సర్పంచ్ కొప్పురప్పుశ్రీలత, శ్రీనివాస్ రెడ్డి లు అభినందనలు తెలిపారు.

# సమాజాభివృద్ధికి మహిళలు ఎంతో కీలకం : ఎమ్మెల్యే యశస్విని రెడ్డి

**రాయపర్తి అక్షిత ప్రతినిది**

స్వర్ణ భారతి మండల సమైక్య సభ్యులు మంగళవారం నాడు స్థానిక ఎమ్మెల్యే యశస్విని రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిశారు స్వర్ణ భారతి మండల సమైక్య అధ్యక్షురాలు శ్రీరాముల నీరజ, కార్యదర్శి ప్రణీత, కోశాధికారి ఎండి రేష్మ లు మండలంలో క్రియాశీలకంగా ఉన్న 14వేల మంది మహిళా సంఘాల సభ్యుల అభివృద్ధికి అవసరమైన సహకారాన్ని అందించాల్సిందిగా సమైక్య సభ్యులు, మహిళా సంఘాల అభివృద్ధికి ప్రభుత్వం నుండి మరింత సహకారం అందేలా చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యేను కోరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి సానుకూలంగా స్పందించి మహిళల అభివృద్ధి మన సమాజ పురోగతికి కీలకము వారి ఆర్థిక సామాజిక స్థితి గతులు మెరుగుపడాలంటే ప్రభుత్వ సహకారంతో పాటు సమాజం కూడా బాధ్యతగా ముందుకు రావాలని, మీరు చేస్తున్న పని అభినందనీయం మీకు పూర్తి సహకారం ఉంటుందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు ఈదులకంటి రవీందర్ రెడ్డి, మాజీ టీపీసీసీ కార్యదర్శి బిల్లా సుధీర్ రెడ్డి, ఎస్సీ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు గబ్బెట బాబు,మండల నాయకులు ఉల్లెంగుల నరసయ్య, ఆకుల సురేందర్రావు, చిర్ర మల్లయ్య, ఐరెడ్డి ఎల్లారెడ్డి, ఉల్లెంగుల యాదగిరి, మాచర్ల ప్రభాకర్, మహిళా సంఘాల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



# ఇంటర్ పరీక్ష ఫలితాలలో రాయపర్తి గురుకుల కళాశాల ప్రభంజనం

**అక్షిత ప్రతినిది**

ప్రభుత్వ గురుకుల కళాశాల విద్యార్థు లు కార్పొరేట్ కళాశాలల విద్యార్థులకు ఏమాత్రం తీసుపోరని రాయపర్తి గురుకుల పాఠశాల విద్యార్థులు నిరూపించారు. మంగళవారం నాడు ప్రకటించిన ఇంటర్మీడియట్ ఫలితాలలో అత్యున్నత మార్కులు సాదించి ప్రతిభను చాటారు. ఇంటర్ ద్వితీయ సంవత్సరం బైపిసి విభాగంలో జి అశ్విత 981 మార్కులు ఎంపీసి విభాగంలో జి పవిత్ర 954 ఒకేషనల్ విభాగంలో ఎ లయశ్రీ 991 మార్కులు సాధించి కళాశాల టాపర్లుగా నిలిచిచారు. అదేవిధంగా ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరం ఫలితాల్లో బైపిసి విభాగంలో సిహెచ్ వర్షిత 435 ఎంపీసి విభాగంలో జి శ్రీనిధి 445 ఒకేషనల్ విభాగంలో కె హర్షిత 492 మార్కులు సాధించి ప్రథమ సంవత్సరం టాపర్లుగా నిలిచారు. కళాశాలలో ప్రథమ సంవత్సరం 96%, ద్వితీయ సంవత్సరం 98% ఉత్తీర్ణత సాధించారని ప్రిన్సిపల్ సరిత అన్నారు. ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు అభినందనలు తెలిపి వారి విజయానికి కారణమైన అధ్యాపకులను కళాశాల ప్రిన్సిపల్ సరిత ప్రశంసించారు.



# ఇంటర్ ఫలితాల్లో ప్రభంజనం సృష్టించిన అర్వపల్లి యువ నాగశ్రీ

**ఖమ్మం/అక్షిత బ్యూరో :**

రాష్ట్ర ప్రభుత్వం మంగళ వారం ప్రకటించిన ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సర పరీక్ష ఫలితాల్లో అర్వపల్లి నగేష్ శ్రీలక్ష్మి ల కుమార్తె యువ నాగశ్రీ అత్యున్నతమైన ప్రతిభ కనపరిచారు.నాగశ్రీ ఎంపీసీ విభాగంలో మొత్తం 1000 మార్కులకు 953 మార్కులు సాధించి ప్రభంజనం సృష్టించారు. స్థానిక ఎస్ ఆర్ కాలేజ్, రోటరీ నగర్ లో విద్యను అభ్యసించిన నాగశ్రీ ఎంపీసీ మొదటి సంవత్సరం ఫలితాలలో 470 కి 463 మార్కులు సాధించి ఎంపీసీ ద్వితీయ సంవత్సరం లో మొత్తం 953 మార్కులు సాధించి ప్రతిభ కనబరిచారు. ఇంటర్మీడియట్ ఫలితాలలో విశేష ప్రతిభ కనబరిచిన



అరవపల్లి యువ నాగశ్రీని పలువురు విద్యావేత్తలు ఉపాధ్యాయులు జర్నలిస్టులు శ్రేయోభిలాషులు అభినందించారు.

# ఇంటర్ ఫలితాల్లో జయ విద్యార్థుల ప్రతిభ

**సూర్యాపేట, అక్షిత ప్రతినిధి:**



సూర్యాపేట మంగళవారం వెలువడిన ఇంటర్మీడియట్ వార్షిక పరీక్ష ఫలితాల్లో తమ కళాశాల విద్యార్థులు రాష్ట్రస్థాయిలో ఉత్తమ ప్రతిభను కనబరిచినట్లు జిల్లా కేంద్రంలోని జయ జూనియర్ కళాశాల కరస్పాండెంట్ జయ వేణుగోపాల్ తెలిపారు. ఆ కళాశాలలో ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో ఉత్తమ ప్రతిభను కనబరిచిన విద్యార్థులను ఘనంగా సన్మానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరంలో ఎంపీసీ గ్రూపులో జి.మనో వర్షిత 468, డి.సిరి 468, ఆర్.సిద్ధార్థ 468, ఎండి.సాదియా 467, బి.శ్రీవర్ష 466, జి.శ్రీనిఖ 466, అశువర్ధన్ రెడ్డి 466, ఎండి.ముస్కాన్ 466, ఎండి అజీజ్ యుఆర్ రెహమాన్ 466, ఎన్.శ్రీలక్ష్మి 465, ఎస్.నిహారిక 465, జి.లాస్య 465, ముజ్ తబాఖాన్ 465 మార్కులను సాధించినట్లు తెలిపారు. 460కు పైగా మార్కులను 46 మంది, 450కు పైగా మార్కులను 70 మంది విద్యార్థులు సాధించినట్లు తెలిపారు. బైపిసి గ్రూపులో జె.శ్రీనిత్య 432, ఎం.విజిత 430, జె.మానస 430 మార్కులు సాధించినట్లు తెలిపారు. ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరంలో ఎంపీసీ గ్రూపులో కె.యామిని 992, వి.బిందు మాధవి 991, అమిత్ సూర్య 989, బి.రిషిక 989, టీ.అమూల్య 988, ఎస్.నక్షత్ర 988, జి.తేజశ్రీ 987, శ్రీ హన్సితశ్రీ 987, హన్సిని 986, ప్రియదర్శిని 985, కె.సింధూర 984, కావ్యశ్రీ 982, బి.లాస్య 982, ఉజ్వన్ 981 మార్కులను సాధించినట్లు చెప్పారు. 980కి పైగా మార్కులను 13 మంది, 950కి పైగా మార్కులను 43 మంది విద్యార్థులు సాధించినట్లు తెలిపారు. బైపిసి గ్రూపులో టీ.తరుణ్ 983, జెవి. అవినిష్ 980 మార్కులను సాధించారని చెప్పారు. ఉత్తమ ప్రతిభను కనబరిచిన విద్యార్థులను, ఈ ఫలితాల సాధనకృషిచేసిన అధ్యాపకులనుఅభినందించారు. తమకు సహకరిస్తున్న విద్యార్థుల తల్లిదండ్రులకు ధన్యవాదాలు తెలిపారు. విద్యార్థులను అభినందించిన వారిలో కళాశాల డైరెక్టర్లు బింగి జ్యోతి, జెల్లా పద్మ, అధ్యాపకులు, సిబ్బంది తదితరులు ఉన్నారు.

# ప్రప్రథమ సోషలిస్టు నాయకుడు లెనిన్

## లెనిన్ 155వ జయంతి కార్యక్రమం

**భూధాన్ పోచంపల్లి, అక్షిత ప్రతినిధి:**

కమ్యూనిస్టు యోధుడు, కార్మిక వర్గ రాజ్య స్థాపకుడు కామ్రేడ్ లెనిన్ అని, ఆయన జయంతి రోజే ఈ దేశంలో సీపీఐ(ఎం-ఎల్) పార్టీ ఆవిర్భవించిందని పోచంపల్లి ప్రగతిశీల యువజన సంఘం కార్యదర్శి పగడాల శివ, మండల నాయకులు గోరుగంటి ముత్యాలు అన్నారు. లెనిన్ జయంతి, సీపీఐ(ఎం-ఎల్) పార్టీ ఆవిర్భావం సందర్భంగా పోచంపల్లి మండలం దంతూరి గ్రామంలో లెనిన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా శివ,ముత్యాలు మాట్లాడుతూ 20వ శతాబ్దంలో వచ్చిన పెద్ద మార్పు రష్యా విప్లవమని, అందులో ప్రధాన పాత్రధారి లెనిన్ అని, 1917లో జరిగిన అక్టోబర్ విప్లవం ప్రధాన నాయకుడు. రష్యన్ సోవియట్ సోషలిస్ట్ రిపబ్లిక్ లేదా 'బోల్షెవిస్ట్ రష్యా' దేశానికి మొదటి అధినేతగా సేవలందించిన వారు, రష్యా కార్మిక రంగాన్ని ఏకం చేసి, పట్టణ ప్రాంత ప్రజలను కదిలించాడనీ, ఆయన జయంతి



రోజే భారత దేశంలో సీపీఐ(ఎం-ఎల్) పార్టీ ఆవిర్భావం జరిగిందని, రివిజనిజంతో తెగదెంపులు చేసుకొని ప్రతిఘటన పోరాట వెలుగులో ఈ దేశ విప్లవోద్యమాన్ని కొత్త పుంతలు తొక్కిందని, ఈ దేశంలో దోపిడీ, పీడన పోయినప్పుడే ఈ ప్రజలకు అసలైన స్వేచ్ఛ దొరికినప్పుడే భారత దేశానికి స్వాతంత్ర్యం అని, నక్సల్బరీలో మొదలైన పోరాటం శ్రీకాకుళం గోదావరి లోయలో విస్తరించిందని, దేశాలు స్వతంత్రాన్ని, ప్రజలు విప్లవాన్ని కోరుకున్ననాడే ఈ ప్రజల జీవితాలు మారుతాయని, ప్రజల్ని ఆ దిశగా సన్నద్ధం చేయడానికి ఎం-ఎల్ పార్టీలు కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పోతగాళ్ల నర్సింహులు, పాక లింగస్వామి, కొత్త యాదయ్య, గంగ దారి అంజయ్య, డాక్టర్ సైదులు,సిద్ధగోని మల్లయ్య, కొత్త సత్తయ్య, పగడాల సతీష్, కిషన్ తదితరులు పాల్గొన్నారు.

# భూ భారతి-కొత్త ఆర్ఓఆర్ చట్టంతో భూ సమస్యల శాశ్వత పరిష్కారం లభిస్తుంది

**-జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**

**-ఆర్డీవో తహసీల్దార్ కార్యాలయాల్లో సహాయక కేంద్రాలు**

**-రఘునాథపాలెం రైతు వేదికలో భూ భారతి - కొత్త ఆర్ఓఆర్ చట్టం పై ఏర్పాటుచేసిన అవగాహన సదస్సులో పాల్గొన్న జిల్లా కలెక్టర్**

**ఖమ్మం**

ప్రభుత్వం అమలు చేయనున్న భూ భారతి - కొత్త ఆర్ఓఆర్ చట్టంతో భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ తెలిపారు. మంగళవారం రఘునాథపాలెం గ్రామ రైతువేదికలో రఘునాథపాలెం మండలానికి సంబంధించి భూ భారతి -కొత్త ఆర్ఓఆర్ చట్టంపై ఏర్పాటుచేసిన అవగాహన సదస్సులో జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అపరిష్కృతంగా ఉన్న భూ సమస్యలకు భూ భారతి చట్టంతో పరిష్కారం అవుతాయన్నారు. భూమి ఎక్కడ, కొలతలు అధునాతన జిపిఎస్ ప్రక్రియ తో మరొకసారి సర్వే చేపట్టి, కొలతలు, హద్దులు శాశ్వతంగా నిర్ణయించడం ఆ తర్వాత యాజమాన్యం నిర్ధారించడం చేపట్టడం జరుగుతుందన్నారు. కొనుగోలు రిజిస్ట్రేషన్ ద్వారా అయితే తహసీల్దార్ కార్యాలయంలోనే ప్రక్రియ పూర్తవుతుందని రిజిస్ట్రేషన్ కానప్పుడు విచారణ చేపట్టడం జరుగుతుందని తెలిపారు. సాదా బైనామా దరఖాస్తులకు విచారణ చేసి సంబంధిత అందరికి నోటీసులు జారీచేసే ఆ తదుపరి నిర్ణయం తీసుకుంటారని అన్నారు. వారసత్వం ద్వారా భూమి ఉంటే కుటుంబ సభ్యులందరు ఒప్పుకుంటే ప్రక్రియ పూర్తి చేస్తామని తెలిపారు. 12 సంవత్సరాలుగా పొజిషన్లో ఉండి సమగ్ర విచారణ చేపట్టి నిజంగా పేదవారైతే పట్టాలు ఇస్తామని కలెక్టర్ తెలిపారు. అటవీ భూములకు సంబంధించి జాయింట్ సర్వే చేపట్టి సమస్యల పరిష్కారం చేస్తామన్నారు. నిషేధిత భూముల విషయంలో స్థలం విస్తీర్ణం పట్టా అన్ని ఉంటే చర్యలు తీసుకుంటామని అన్నారు. కోర్టులకు దరఖాస్తు చేసుకోవడానికి న్యాయ సహాయం పొందడానికి చర్యలు చేపడతామన్నారు. భూ సమస్యల దరఖాస్తులు చేసేప్పుడు తప్పులు చేస్తున్నట్లు వీటిని నివారించడానికి దరఖాస్తుదారునికి సహాయం కొరకు కలెక్టరేట్ లో సహాయక కేంద్రాన్ని ఏర్పాటుచేసినట్లు తెలిపారు. ఆర్డీవో, మండల తహసీల్దార్ కార్యాలయాల్లో సహాయక కేంద్రాల ఏర్పాటుకు చర్యలు తీసుకోనున్నట్లు కలెక్టర్ అన్నారు. రాష్ట్రం అంతటికీ ఒకేలా కాకుండా విభిన్న ప్రాంతాలకు వేర్వేరు సమస్యలు వుంటాయని కలెక్టర్ అన్నారు. అవగాహన సదస్సులో రైతులు ఇచ్చే ప్రతి సూచన సలహాలను ప్రభుత్వానికి నివేదిస్తామన్నారు. రైతులు భూ యజమానులు సంతోషంగా ఉండేలా ప్రభుత్వ యంత్రాంగం కృషి చేస్తుందని, కౌలు కౌలు రైతుల విషయంలో ప్రభుత్వం నుండి వచ్చే ఆదేశాల ప్రకారం చర్యలు తీసుకుంటామని కలెక్టర్ అన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ మాట్లాడుతూ భూ భారతి - కొత్త ఆర్ఓఆర్ చట్టంలో రెండంచెల అప్పీలు వ్యవస్థ ఉందన్నారు. ఆర్డీవో నిర్ణయాన్ని కలెక్టర్ వద్ద కలెక్టర్ నిర్ణయాన్ని ల్యాండ్ ట్రిబ్యునల్ వద్ద అప్పీల్ చేసుకోవచ్చన్నారు. 2020 ధరణి రికార్డు ప్రామాణికంగా తీసుకోనున్నట్లు ఆ తర్వాత ఎప్పటికప్పుడు రికార్డు ను మార్పుల కనుగుణంగా అప్ డేట్ చేయనున్నట్లు తెలిపారు. రికార్డులో ఉన్న తప్పులకు సమస్యలకు సవరణలకై చట్టం వచ్చిన సంవత్సరం లోపు అనగా 13 ఏప్రిల్, 2026 లోపు దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుందన్నారు. దరఖాస్తులకు విచారణ జరిపి 60 రోజుల్లో ఉత్తర్వులు ఇస్తారన్నారు. అన్ని సమస్యలపై సివిల్ కోర్టులకు వెళ్లకుండా, రెవెన్యూ కోర్టులలో పరిష్కారం కై చట్టంలో అవకాశముందన్నారు. ఆబాది నాన్ అగ్రికల్చర్ భూములకు ప్రత్యేక పోర్టల్ ఉంటుందన్నారు. గత చట్టానికి భిన్నంగా మెరుగైన చట్టం భూ భారతి చట్టమని అదనపు కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం ఆర్డీవో జి నర్సింహారావు భూ భారతి - కొత్త ఆర్ఓఆర్ చట్టం గురించి చట్టంలోని కీలక అంశాలు రికార్డుల సవరణలు రిజిస్ట్రేషన్ ప్రక్రియ సాదా బైనామ క్రమబద్ధీకరణ మ్యుటేషన్ భూదార్ కార్డు,%శ్రీ% గ్రామ రెవెన్యూ రికార్డు/ఖాతాలు సమర్థ అధికారి అప్పీల్ వ్యవస్థ సేవల వివరణ పై పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా రైతులకు అవగాహన కల్పించారు. రైతుల సందేహాలను అధికారులు నివృత్తి చేశారు. ఈ కార్యక్రమంలో రఘునాథపాలెం మండల తహసీల్దార్ విల్సన్ ఎంపిడివో అశోక్ కుమార్ మండల వ్యవసాయ అధికారి ఉమామహేశ్వర రెడ్డి అధికారులు రైతులు తదితరులు పాల్గొన్నారు.




## నూతన వధవరులను ఆశీర్వదించిన మాజీ మంత్రి ఎర్రబెల్లి

రాయపర్తి అక్షిత ప్రతినిది

మండలంలోని మైలారం గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు గుంజాల రాజిరెడ్డి కుమారుడు విజయ్ రెడ్డి వివాహ రిసెప్షన్ కార్యక్రమంలో మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు మునావత్ నరసింహ నాయక్, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు, మాజీ జెడ్పిటిసి రంగు కుమార్ గౌడ్, ఎస్ఆర్ ఆర్ ఫౌండేషన్ వర్కింగ్ ప్రెసిడెంట్ లేతాకుల రంగారెడ్డి, చెలువేరు సాయి, తాళ్లపల్లి సంతోష్ గౌడ్, స్థానిక నాయకులు పాల్గొన్నారు.



# ఇంటర్ ఫలితాలలో స్టేట్ ర్యాంకులు సాధించిన ఎన్ ఆర్ ఎస్ కాలేజ్.





**కోదాడ అక్షిత ప్రతినిధి**

మంగళవారం ప్రకటించిన ఇంటర్మీడియట్ ఫలితాలలో సూర్యాపేట జిల్లా కోదాడ పట్టణానికి చెందిన ఎన్ ఆర్ ఎస్ జూనియర్ కాలేజ్ విద్యార్థులు రాష్ట్రస్థాయి ర్యాంకులు సాధించారు. జూనియర్ ఇంటర్ ఎం పీ సీ విభాగంలో కొమ్మినేని సంతోష్, పీ. అమృత సుధ వర్షిణి లు 470 మార్కులకు గాను 468 మార్కులు సాధించి స్టేట్ ఫస్ట్ ర్యాంక్ సాధించారు. అదే విధంగా కాలేజ్ కు చెందిన ఎల్. రక్షిత, శరణ్య లు 467 లు సాధించి స్టేట్ సెకండ్ ర్యాంక్ సాధించారు. అదే విధంగా కాలేజ్ కు చెందిన హర్షిత, ప్రాచీ లు 465, యశశ్విని, సౌజన్య, జస్వంత్ లు 464, బీ. గణేష్ 463, దీక్షిత 462, సింధు శ్రీ , శ్రీజిత 461, ప్రలేక్య 460 మార్కులు సాధించి రాష్ట్ర స్థాయిలో ర్యాంకులు సాధించారు. అదే విధంగా ఇంటర్ సెకండ్ ఇయర్ ఎం పీ సీ విభాగంలో కే. గాయత్రి 988 , ప్రవల్లిక రెడ్డి లు 987 మార్కులు సాధించి రాష్ట్ర స్థాయి లో ర్యాంకులు సాధించారు. బైపీసీ విభాగంలో పీ. పల్లవి 986 సాధించి స్టేట్ ర్యాంక్ సాధించింది. ఈ సందర్భంగా కాలేజీ చైర్మన్ వడ్డే రాజేష్ చౌదరి, డైరెక్టర్ యర్రమాసు మనోహర్ రెడ్డి, కరెస్పాండెంట్ వేణుగోపాల్ రావు, అకడమిక్ అడ్వైజర్ మైనం రామయ్య లు మాట్లాడుతూ తమ కాలేజ్ స్థాపించిన రెండు సంవత్సరాలలోనే ఇంటర్ ఫస్ట్ ఇయర్, సెకండ్ ఇయర్ లలో తమ విద్యార్థులు రాష్ట్ర స్థాయి ర్యాంకులు సాధించారన్నారు. అదే విధంగా జేఈఈ మెయిన్స్ ఫలితాలలో జాతీయ స్థాయిలో 207, 1450 ర్యాంకులను సాధించారని ఈ విజయాలు తమకు గర్వకారణమని తెలిపారు. తమ అధ్యాపకుల కృషి, అంకితభావం, విద్యార్థుల పట్టుదలతో ఈ విజయం సాధ్యమైనట్లు వారు తెలిపారు. ఈ సందర్భంగా ర్యాంకులు సాధించిన విద్యార్థులను కళాశాల యాజమాన్యంతో పాటు వైస్ ప్రిన్సిపాల్ గంధం వెంకటరమణ (జీ వీ) , క్యాంపస్ ఇన్చార్జి పీ. యెన్. ఆర్, లెక్చరర్లు, సిబ్బంది అభినందించారు.

# వైకుంటపురం గ్రామపంచాయతీ పరిధిలో విధులు నిర్వహిస్తున్న గ్రామ కార్యదర్శి అవినీతిని అరికటండి.

**సామాజిక కార్యకర్తల తక్కెళ్ళ నాగార్జున**



**నేరేడుచర్ల అక్షిత ప్రతినిధి.**

స్థానిక వైకుంటపురం గ్రామపంచాయతీలో విధులు నిర్వహిస్తున్న గ్రామ కార్యదర్శి అవినీతి అరికట్టి గ్రామ ప్రజలకు అవినీతి నుంచి కాపాడాలని నేరేడుచర్ల ఎంపీ ఓ గారికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి గ్రామ కార్యదర్శి అధికారాన్ని అడ్డుపెట్టుకొని ప్రజల వద్ద నుండి ఇంటి పరిమిషన్ల కోసం డబ్బులను వసూలు చేసి తర్వాత కూడా పనిచేయకుండా విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తూన్న గ్రామ కార్యదర్శిని వెంటనే విధుల నుండి తొలగించాలని డిమాండ్ చేస్తున్నాము.

# ఇంటర్ ఫలితాలలో ఖమ్మం మైనారిటీ జూనియర్ కళాశాల బాలికలు 1 విద్యార్థినుల హవా

**ఖమ్మం /అక్షిత బ్యూరో :**

మంగళవారం విడుదలైన 2024-2025 విద్యా సంవత్సర ఇంటర్మీడియట్ ఫలితాలయందు ఖమ్మం రాపర్తి నగర్ నందు గల తెలంగాణ మైనారిటీ గురుకుల కళాశాల ఖమ్మం గర్ల్స్ వన్ విద్యార్థినిలు రాష్ట్రస్థాయిలో ఉత్తమమైన ఫలితాలను సాధించారు.ఎంపీసీ బైపీసీ గ్రూపులనందు1000 మార్కులకు గాను సాలె శరణ్య 990 హసీనా 988 ఎమ్.కల్పన 985 మార్కులతో మరియు ప్రథమ సంవత్సరం ఎంపీసీ నందు 470 కు గాను సన్నీ 465 ఫర్జిన్ ఫిర్దోజ్ దీప్తి శ్రీ 461 మార్కులు బైపీసీ లో 440 కు గాను కుసుమ 427 గ్రీష్మ షోను లు 425 మార్కులతో స్టేట్



ర్యాంకులతో పాటుగా రెండవ సంవత్సరంలో 31 మంది విద్యార్థినులు 900 పైగా మార్కులతో మరియు మొదటి సంవత్సరంలో 23 మంది విద్యార్థినులు 400 పైగా మార్కులతో విజయ కేతనం ఎగురవేశారని కళాశాల ప్రిన్సిపల్ చుండు అఖిల తెలిపారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న గురుకుల విద్యాసంస్థలలో చదువుతున్న తమ విద్యార్థినులు రాష్ట్రస్థాయిలో అత్యుత్తమ ఫలితాలు సాధించడం గర్వకారణమని తెలిపారు. అత్యుత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థినులను కళాశాల ప్రిన్సిపల్ చుండు అఖిల అధ్యాపక బృందం మరియు కళాశాల సిబ్బంది అభినందించారు.

# నలుగురు యువకుల అరెస్టు రిమాండ్...

**జనగామ/ బచ్చన్నపేట, అక్షిత ప్రతినిధి:**

జనగామ జిల్లా బచ్చన్నపేట మండల కేంద్రంలోని... బస్టాండ్ ఆవరణలో... ఇష్టారాజ్యంగా అక్రమంగా ద్విచక్ర వాహనాలు, కార్లు, ఆటోలు... పార్కింగ్ చేస్తూ బస్సుల రాకపోకలకు ఇబ్బందులు కలిగిస్తూ...ఇబ్బందులు పెడుతున్నందున... పోలీసులు నలుగురిని అరెస్టు చేసి రిమాండ్ కు తరలించారు. నర్మెట్ట సీఐ అబ్బయ్య తెలిపిన వివరాల ప్రకారం ఆదివారం రోజున సాయంత్రం ఏడు గంటలకు మండల కేంద్రంలోని బస్టాండ్ ఆవరణలో అక్రమంగా వాహనాలు నిలిపి అప్పుడే వచ్చిన ఆర్టీసీ బస్సు రివర్స్ తీసుకోపోతుండగా... తమ వాహనానికి తాగిందని మద్యం మత్తులో ఉన్న నలుగురు వ్యక్తులు... డ్రైవర్ కండక్టర్లను చితక బాధడంతో వారికి తీవ్ర గాయాలైనట్లు తెలిపారు. ఈ క్రమంలో స్థానిక ఎస్సై ప్రత్యేక చొరవ తీసుకోవడంతో... నలుగురు వ్యక్తులైన నర్మట మండల్ అమ్మపురం గ్రామానికి చెందిన పండ్ల బాలకృష్ణ , కొల్లూరి ప్రదీప్ బచ్చన్నపేట కర్రె మహేష్ బచ్చన్నపేట, సందుపట్ల మల్లేష్ మల్యాజ్గిరిలను గుర్తించి వారిని అరెస్టు చేసి రిమాండ్ పంపించినట్లు తెలిపారు. ప్రభుత్వ అధికారుల పైన... డ్యూటీలో ఉన్న ఆర్టీసీ ఉద్యోగుల పైన... ఎవరైనా ఇలాంటి ఘటనలకు పాల్పడితే చట్టపరమైన కఠిన చర్యలు ఉంటాయని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్సై ఎస్.కె అమీద్, పంచాయతీ సెక్రెటరీ నరసింహా చారి, పోలీస్ సిబ్బంది తదితరులున్నారు.



# ప్రాథమిక పాఠశాల హన్మంతాపూర్ లో గ్రాడ్యుయేషన్ డే...!

**జనగామ, అక్షిత ప్రతినిధి:**

జనగామ జిల్లా నర్మెట్ట మండలంలోని హన్మంతాపూర్ ప్రాథమిక పాఠశాలలో ఐదవ తరగతి విద్యార్థులకు వీడ్కోలు... గ్రాడ్యుయేషన్ డే వేడుకల సమావేశం ప్రధానోపాధ్యాయుడు దూడల రమేష్ గౌడు అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయురాలు సామల కమల పాల్గొని మాట్లాడుతూ... విద్యార్థులు క్రమశిక్షణతో మెలిగి జీవితంలో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని... ప్రాథమిక విద్యలో రాటుదేలితేనే ఉన్నత విద్యాభ్యాసం తేలికవుతుందని అన్నారు. అనంతరం వారికి సర్టిఫికెట్స్, మెమోంటోస్ అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అమ్మ ఆదర్శ పాఠశాల చైర్ పర్సన్ వి.ఆశలత ఉపాధ్యాయులు పి.విద్యావతి, గుర్రాల కర్ణాకర్, మినలాపురం పవన్ ,సి ఆర్ పి రవీందర్ లాల్, అంగన్వాడి టీచర్స్ మమత, సంధ్య ఆయాలు అనిత, స్వప్న, ఐలమ్మ, విద్యార్థుల తల్లిదండ్రులు... పాల్గొన్నారు.



# తెలంగాణ ఉద్యోగ గెజిటెడ్ ఉపాధ్యాయ కార్మిక సంఘం జిల్లా కమిటీ సమావేశం

**సూర్యాపేట,అక్షిత ప్రతినిధి:**

సూర్యాపేట పట్టణంలోని కలెక్టరేట్ రోడ్ లోని త్రిబుల్ ఆర్ ఫంక్షన్ హాల్ లో తెలంగాణ ఉద్యోగుల గెజిటెడ్ ఆఫీసర్స్ ఉపాధ్యాయ కార్మికుల మరియు పెన్షనర్ల జాయింట్ యాక్షన్ కమిటీ సూర్యాపేట జిల్లా నూతన కమిటీ సమావేశం నిర్వహించారు ఈ సమావేశం ఉద్దేశించి కమిటీ చైర్మన్ జానీ మియా మాట్లాడుతూ తెలంగాణ ఉద్యోగుల గెజిటెడ్ ఆఫీసర్ల హక్కుల కోసం జాయింట్ యాక్షన్ కమిటీ ద్వారా నిరంతరం పోరాడి హక్కుల కోసం ఐక్య ఉద్యమంగా ఉండాలని తెలియజేశారు జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో పట్టణ కమిటీ సభ్యులు తదితర ఉద్యోగుల నాయకులు పాల్గొని మన సంఘం ఐక్యత కోసం పోరాడి ఉద్యోగ కార్మికులకు కావలసిన విధి విధానాల కోసం ఐక్యంగా పోరాడాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టీజీ ఈ జె ఎ సి జిల్లా చైర్మన్ జానిమియా, ప్రధాన కార్యదర్శి భూపాల్, ఉపాధ్యక్షులు బి. పాండు నాయక్, కార్యదర్శి డి. శ్యామ్, కార్యదర్శి డి. స్వామి, కో చైర్మన్ జితేందర్ రెడ్డి, ఉప కార్యదర్శి నాగేందర్, కో చైర్మన్ వీరన్న, కమిటీ సభ్యులు ఎన్. సోమయ్య, పి. వెంకటేశ్వర్లు, ఎం. సుధాకర్ రెడ్డి, జి. జహంగీర్, గౌస్, స్వప్న తదితరులు పాల్గొన్నారు.



# బీసీ బిల్లు పై కేంద్రం స్పందించాలి

## బీసీ యువజన సంఘం రాష్ట్ర కార్యదర్శి ఆనగంటి కృష్ణ

**మునుగోడు, అక్షిత ప్రతినిధి:**



తెలంగాణలో బీసీలకు విద్య ఉద్యోగ రాజకీయ రిజర్వేషన్లు పెంచుతూ రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీలో చేసిన చట్టాన్ని తమిళనాడు తరగాలో 9వ షెడ్యూల్లో చేర్చి బీసీ రిజర్వేషన్లు రాజ్యాంగ భద్రత కల్పించలపై కేంద్ర ప్రభుత్వం తక్షణమే స్పందించాలి మంగళవారం నాడుమండల కేంద్రంలో విలేకరుల ఏర్పాటు చేసిన సమావేశంలో బీసీ యువజన సంఘం రాష్ట్ర కార్యదర్శి ఆనగంటి కృష్ణ మాట్లాడుతూ బీసీ రిజర్వేషన్ల బిల్లును కేంద్రం వెంటనే స్పందించాలని వారు డిమాండ్ చేశారు.తెలంగాణ అసెంబ్లీలో ఆమోదించిన బిల్లును రాష్ట్ర గవర్నర్ కూడా ఆమోదించి రాష్ట్రపతికి పంపించి వారం రోజులు గడుస్తున్న ఈ బిల్లుపై ఇప్పటివరకు కేంద్ర ప్రభుత్వం స్పందించకపోవడం విచారకరమని అన్నారు. అసెంబ్లీలో చేసిన బిల్లును రాష్ట్ర బిజెపి మద్దతు కూడా తెలిపిందని కేంద్ర ప్రభుత్వం ఎందుకు వ్యతిరేకంగా వ్యవహరిస్తుందని అన్నారు. బీసీ బిల్లును వెంటనే ఆమోదించాలని వారు డిమాండ్ చేశారు.

# కొమురవెల్లిలో ధరిత్రి దినోత్సవం

**కొమురవెల్లి అక్షిత న్యూస్:**

ధరిత్రీ దినోత్సవం సందర్భముగా కొమురవెల్లి మండలములో ప్లాస్టిక్ మరియు ఇతర చెత్తను తొలగించినారు.ఎల్ఆర్ఎస్ లో భాగంగా అయినాపుర్ గ్రామమని సందర్శించినారు.మరియు మండలములో లేఅవుట్లను సందర్శిచారు.మరియు మండల కార్యాలయంలో పంచాయతీ, కార్యదర్శులకు పైవిషయలపైసమీక్షించారు.ఈ కార్యక్రమములో డిపిఓ బి.దేవకీ దేవి, డిఎల్ పిఓ



ఎం.మల్లికార్జునరెడ్డి, ఎంపీడీవో శ్రీనివాస్ వర్మ, కొమురవెల్లి సబ్-ఇన్స్పెక్టర్ ఎల్ రాజు గౌడ్, పంచాయితీ కార్యదర్శులు మరియు గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

# సస్పెండ్ చేయించాడు అనే ఆక్రోషంతో యువకుడి హత్య

**వరంగల్, అక్షిత బ్యూరో:**

తన బంధువుతో అక్రమ సంబంధం కోనసాగిస్తున్నాడని ఉన్నత అధికారులకు ఫిర్యాదు చేసి కానిస్టేబుళ్ సస్పెండ్‌కు కారణమైన సాయి ప్రకాశ్ అనే యువకుడుని దారుణంగా హత్య చేసిన కానిస్టేబుల్‌తో సహ ఐదుగురిని అరెస్టు చేసిన హన్మకొండ పోలీసులు. వీరి నుండి పోలీసులు నిందితులు వినియోగించిన ఒక కారు, రెండు ఆటోలు, రెండు ద్విచక్ర వాహనాలు, ఒక ఎయిర్ పిస్తోల్‌లు పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.పోలీసులు అరెస్టు చేసిన వారిలో .ప్రస్తుతం ములుగు వెంటాపురం పోలీస్ స్టేషన్‌లో విధులు నిర్వహిస్తున్న కానిస్టేబుల్ బాషబోయిన శ్రీనివాస్, చింతగట్టు,హన్మకొండ జిల్లా దేవిలీ సాయి, గుంటూరు జిల్లా, ఆ.ప్ర, ఆలోత్ అరుణ్‌కుమార్ ఆలియాస్ పండు, హన్మకొండ, సబావత్ అఖిల్ నాయక్, హన్మకొండ, రాజు, హన్మకొండ, చింతం నిర్మల, వెంటాపురం (వాజేడు), ములుగు జిల్లాకు చేందిన వారిగా పోలీసులు గుర్తించారు.ఈ కేసులో నిందితులను పట్టుకోవడంలో ప్రతిభ కబరిచిన హన్మకొండ ఏసిపి దేవేందర్ రెడ్డి, ఇన్స్‌స్పెక్టర్ సతీస్‌తో పాటు ఇతర పోలీస్ సిబ్బందిని పోలీస్ కమిషనర్ అభినందించారు.ఈ ప్రెస్ మీట్ లో ఈస్ట్ జోన్ డీసీపీ అంకిత్ కుమార్, ఏ. ఎస్పీ పాల్గొన్నారు.



# దళిత రత్న అవార్డు గ్రహీతను సన్మానించిన పెద్దలు...

**నంగునూర్, అక్షిత ప్రతినిధి:**

దళిత జన సమితి అధినేత రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు మరియు దళితరత్న అవార్డు గ్రహీత బొజ్జ యాదగిరికి రాష్ట్ర ప్రభుత్వం గత వారం రోజుల క్రిందట ఏప్రిల్ 14న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్, బాబు జగ్జీవన్ రామ్ గార్ల జయంతి ఉత్సవాల కమిటీ ఆధ్వర్యంలో హైదరాబాద్ రవీంద్రభారతిలో తన సేవలను గుర్తించి తను చేసిన ప్రజా సమస్యలపై పోరాటాలను ప్రభుత్వం గుర్తించి తనకు దళిత రత్న అవార్డు అందించిన శుభ సందర్భంగా, ఘనపూర్ గ్రామ పెద్దలు మరియు నంగునూరు మండల్ పెద్దలు మండల్ సీనియర్ నాయకులు ఘనపూర్ గ్రామ నివాసి మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కరెడ్ల లక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో అందరూ కలిసి బొజ్జ యాదగిరిని ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలియజేసారు.

ఈ కార్యక్రమంలో దళిత జన సమితి స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ బొజ్జ రమేష్, మండల్ మాజీ సర్పంచ్ వీర గౌడ్ , మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పురేందర్, మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ రామ్ రెడ్డి, మాజీ గ్రామపంచాయతీ నెంబర్ మల్లేశం, మండల్ దళిత సంఘాల సీనియర్ నాయకులు తిరుపతి, రాజమౌళి, బాబు, పాల్గొన్నారు.



# రజక సంక్షేమ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్‌గా చేరాల ప్రకాష్

**భూధాన్ పోచంపల్లి, అక్షిత ప్రతినిధి :**

రజక సంక్షేమ సంఘం తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గా పోచంపల్లికి చెందిన సీనియర్ జర్నలిస్టు చేరాల ప్రకాష్ ను నియమిస్తూ రాష్ట్ర అధ్యక్షుడు ముప్పు బిక్షపతి మంగళవారం నియామక ఉత్తర్వులను అందజేశారు. ఈ సందర్భంగా ప్రకాష్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బాధ్యతలను అప్పగించినందుకుగాను రాష్ట్ర అధ్యక్షుడు ముప్పు బిక్షపతికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా చేరాల ప్రకాష్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలోని రజకుల ఐక్యతను కాపాడుతూ వారి సంక్షేమ అభివృద్ధి కి కృషి చేయడంతో పాటు రజకులను ఎస్సీ జాబితాలో చేర్పించేందుకు గాను నిరంతరం కృషి చేస్తానని ఆయన తెలిపారు.



# పౌష్టికాహారం ద్వారానే చిన్నారుల ఎదుగుదల

## సిడిపిఓ రమాదేవి

**చేర్యాల, అక్షిత ప్రతినిధి:**

అంగన్వాడీల ద్వారా అందించే పౌష్టికాహారం తోనే పిల్లల ఎదుగుదల ఉంటుందని చేర్యాల సిడిపిఓ రమాదేవి అన్నారు. మండలంలోని ఐసిడిఎస్ చేర్యాల ప్రాజెక్టు ఆధ్వర్యంలో మంగళవారం ముత్యాల గ్రామ రైతు వేదికలో పోషణ పక్వాడ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయగా, ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సిడిపిఓ రమాదేవి హాజరై మాట్లాడుతూ చిరుధాన్యాలు, ఆకుకూరల వల్ల కలిగే ప్రయోజనాలు, వాటి వినియోగంపై అవగాహన కల్పిస్తూ, అంగన్వాడీల ద్వారా అందించే పౌష్టికాహారం తోనే పిల్లల ఎదుగుదల ఉంటుందని తల్లులకు సూచించారు. అనంతరం పిల్లలకు సామూహిక అక్షరాభ్యాసం, అన్న ప్రసన్న కార్యక్రమాలను నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్, పోషణ అభియాన్ బ్లాక్ కోఆర్డినేటర్ కనకరాజు, సూపర్వైజర్స్ పుష్పలత, రేణుక, ఉమాదేవి, నాగమణి, మాధవి, హెల్త్ సూపర్వైజర్స్, ఉపాధ్యాయులు, అంగన్వాడి టీచర్లు, ఆశాలు, మరియు గర్భిణీ స్త్రీలు, పిల్లల తల్లులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# బాధితుల నుండి వినతులను స్వీకరించిన కొండా మురళి

**వరంగల్, అక్షిత బ్యూరో:**

మంగళవారం మాజీ ఎమ్మెల్సీ కొండా మురళి హనుమకొండ రామ్ నగర్ లో తమ నివాసంలో ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. ప్రజలు తమ సమస్యలను మాజి ఎమ్మెల్సీ కొండా మురళికి విన్నవించారు. స్పందిస్తూ వెంటనే సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్యలను పరిష్కరానికి కృషి చేశారు. ఈ సందర్భంగా కొండా మురళి మాట్లాడుతూ, ఎలాంటి పైరవీలు చేయకుండా ఆఫీస్ కి వచ్చి తనను సంప్రదించవచ్చునని ప్రజలకు స్పష్టం చేశారు. బడుగు, బలహీన వర్గాలజీవితాల్లో వెలుగులు నింపేందుకే కాంగ్రెస్ ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధతో సంక్షేమ పథకాలను అమలుచేస్తున్నదని ప్రజా ప్రభుత్వంలో ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నెరవేరుస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల మదిలో నిలుస్తుందని తెలిపారు. రాబోయే రోజులలో మరిన్ని సంక్షేమ పథకాల అమలుకు ప్రయత్నం చేస్తూనే అప్పుల రాష్ట్రాన్ని అభివృద్ధి రాష్ట్రంగా తీర్చిదిద్దేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మంత్రులు తీవ్రస్థాయిలో కృషి చేస్తున్నారని కాంగ్రెస్ ప్రభుత్వంలో ప్రతి ఒక్క నిరుపేదకు లబ్ధి చేకూరుతుందన్నారు.

# ఏప్రిల్ 27 న వరంగల్ సభకు వేలాదిగా తరలి రావాలి : ఒంటెద్దు నరసింహారెడ్డి.

నేరేడుచర్ల అక్షిత ప్రతినిధి.

ఈనెల 27న వరంగల్లో కెసిఆర్ సారథ్యంలో బిఆర్ఎస్ పార్టీ ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న రజతోత్సవ సభకు హుజూర్నగర్ నియోజకవర్గం నుండి వేలాదిగా తరలి రావాలని,బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు నియోజకవర్గ కోఆర్డినేటర్ ఒంటెద్దు నరసింహారెడ్డి పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా నేరేడుచర్లలో చలో వరంగల్ గోడ పెయింటింగ్ ప్రదర్శించడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో ....బి ఆర్ ఎస్ మండల పార్టీ అద్యక్షులు అరిబండి సురేష్ బాబు, డిసిసిబి డైరెక్టర్ దొండపాటి అప్పిరెడ్డి, సీనియర్ నాయకులు చెన్నబోయిన సైదులు,మాజీ మున్సిపల్ చైర్మన్ చందమల్ల జయబాబు, మాజి మార్కెట్ కమిటీ చైర్మన్ నాగండ్ల శ్రీధర్, పట్టణ పార్టీ ప్రధాన కార్యదర్శి చిత్తలూరి సైదులు, ఉపాధ్యక్షులు వస్కుల సుదర్శన్, రాపోలు నవీన్ కుమార్, పల్లెపంగు నాగరాజు,పంగ శ్రీను, పిచ్చి రెడ్డి, ఇంజమూరి రాజేష్, చిట్యాల శ్రీను, హుస్సేన్, ఆరె సైదులు, భరత్ తదితరులు పాల్గొన్నారు.

# చిన్నారులకు అక్షరాభ్యాసం

**మిర్యాలగూడ, ఏప్రిల్ 22 అక్షిత ప్రతినిధి :**



మిర్యాలగూడ ఐసిడిఎస్ అర్బన్ ప్రాజెక్టు పరిధి మిర్యాలగూడ పట్టణంలోని ఈదులగూడెంలో 1, 2, 3, 4 అంగన్వాడి కేంద్రాల్లో ఐసిడిఎస్ ప్రాజెక్టు ఆఫీసర్ రేఖల మమత ఆదేశానుసారం పోషణ పక్షం షెడ్యూల్ లో భాగంగా మంగళవారం గ్రాడ్యుయేషన్ డే నిర్వహించారు. అంగన్వాడి కేంద్రాలలో అక్షరాభ్యాస కార్యక్రమం చేయడం జరిగింది కార్యక్రమంలో అంగన్వాడి టీచర్లు బొంద పార్వతి, సిహెచ్ రామానుజమ్మ, జి.రజిత, ఎం.లలితమ్మ హెల్పర్స్ జి లక్ష్మి, వి.లక్ష్మీలు పాల్గొన్నారు. మిర్యాలగూడ ఎన్ఎస్పి క్యాంపు సెక్టార్ పరిధిలోని శాంతినగర్ అంగన్వాడీ కేంద్రం పరిధిలో పోషణ పక్షం కార్యక్రమం షెడ్యూల్ లో భాగంగా అంగన్వాడి కేంద్రంలో ప్రీస్కూల్ సంసిద్ధ కార్యకలాపాలు గ్రాడ్యుయేషన్ డే నిర్వహించారు. సెక్టార్ సూపెర్వైజర్ ఎం లీలాకుమారి మాట్లాడుతూ పూర్వప్రాథమిక విద్య పై ఆటవస్తువులు, పూర్వప్రాథమిక బుక్స్ ప్రదర్శన నిర్వహించి అవగాహనకల్పించారు. విద్య సంవత్సరంలో అంగన్వాడి కేంద్రంలో శారీరక, సామాజిక, వ్యక్తిగత, భావోద్వేగ, మేధోవికాసం నేర్చుకున్న నైపుణ్యాలను బట్టి పిల్లలకు 5 స్టార్స్ ఇచ్చారు. అంగన్వాడిలో తీసే బరువులు, ఎత్తులు, జబ్బ చుట్టు కొలతల బట్టి తీవ్ర లోప పోషణ పిల్లలకు బాలామృతం ప్లస్ ఇవ్వబడునని తెలిపారు. కార్యక్రమములో సూపెర్వైజర్ సిహెచ్.పద్మ. అంగన్వాడీటీచర్స్. జి.విజయ, బి.రజిని, కె.స్వరూప, జె.నాగలక్ష్మి, ఎన్.భారతి, ఆయా మంగమ్మ, ఆర్పి విజయలు పాల్గొన్నారు. మిర్యాలగూడ పట్టణం ఇస్లాంపురం సెక్టార్ పరిధిలో, ముత్తిరెడ్డి కుంట 1. 2, 3 అంగన్వాడీ కేంద్రాల్లో అంగన్వాడి కేంద్రంలో ప్రీస్కూల్ సంసిద్ధ కార్యకలాపాలు గ్రాడ్యుయేషన్ డే నిర్వహించడంపై ప్రోత్సహించే ఆట ఆధారిత అభ్యాసంపై పిల్లలకు ప్రదర్శన నిర్వహించారు. అంగన్వాడి కేంద్రంలో పిల్లల పోర్ట్ పోలియోను ప్రదర్శించారు. కార్యక్రమంలో సూపర్.వైజర్ నాగమణి పాల్గొన్నారు. అంగన్వాడీ టీచర్లు రెహానా సుల్తానా, అంజలిదేవీ, నాగమణి, అంగన్వాడి హెల్పర్స్ హైమావతి, నాగలక్ష్మీ, సైదమ్మ, గర్భవతులు, బాలింతలు, కిశోర బాలికలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# ఘనంగా మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేనారెడ్డి జన్మదిన వేడుకలు

**సూర్యాపేట, అక్షిత ప్రతినిధి:**



సూర్యాపేట పట్టణంలోని స్థానికకొత్తబస్టాండుఏరియాలో ప్లైఓవర్ వద్ద జిల్లా కాంగ్రెస్ నాయకులు జిల్లా ఆర్యవైశ్య సంఘం ఉపాధ్యక్షులు పబ్లిక్ క్లబ్ డైరెక్టర్ రాచకొండ శ్రీనివాస్ ఆధ్వర్యంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణరెడ్డి జన్మదిన వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించారు ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా రాష్ట్ర పీసీసీ సభ్యులు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణరెడ్డి పాల్గొనగా ఫ్రూట్ కటింగ్ నిర్వహించి దాదాపు 300 మంది బాటసారులకు అన్నదానం నిర్వహించారు ఈ సందర్భంగా పబ్లిక్ క్లబ్ డైరెక్టర్ రాచకొండ శ్రీనివాస్ మాట్లాడుతూ రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు కొప్పుల వేనారెడ్డి జన్మదిన వేడుకల సందర్భంగా శరణార్థులకు బాటసారిలకు అన్నదానం నిర్వహించడంఅభినందనీయమని తెలియజేశారు. ఈ కార్యక్రమంలోముఖ్యఅతిథులుగా మున్సిపల్ మాజీ కౌన్సిలర్ కక్కిరేణి శ్రీనివాస్, రుద్రంగి రవి, బేలిదే శ్రీనివాస్, బిక్కుమల్ల కృష్ణ, వెంపటి శబరినాథ్, చల్లా లక్ష్మయ్య, వంగవీటి రమేష్, శ్రీరంగం రాము, వెంపటి రవితేజ, యమ సంతోష్, తెరటపల్లి సతీష్, గజ్జి నాగేందర్, జూలకంటి నాగరాజు, గుండా లక్ష్మయ్య, బజ్జూరి శ్రీనివాస్, బెల్లీదే శ్రీనివాస్ బంక్, ం పాల్గొన్నారు.

# అర్హులైన పేదలకు సంక్షేమ పథకాల అందిస్తాం

## ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు

**వరంగల్, అక్షిత బ్యూరో:**

పార్టీలకతీతంగా అర్హులైన పేదలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందిస్తున్నామని వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు అన్నారు. మంగళవారం సుబేదారిలోని తన క్యాంప్ కార్యాలయంలో గ్రేటర్ వరంగల్ 14వ డివిజన్ పరిధిలోని 9మంది లబ్ధిదారులకు ఎమ్మెల్యే సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆరోగ్యశ్రీ పథకాన్ని రూ.5లక్షల నుండి 10లక్షలకు పెంచాలని అన్నారు. నియోజకవర్గ పరిధిలోని సుదీర్ఘ ప్రాంతాల నుండి డబ్బులు ఖర్చు చేసి నా వద్దకు రాకుండా ఏ సమస్య ఉన్న తన టోల్ ఫ్రీ నెంబర్ 8096107107 కు ఫోన్ చేసి సమస్యను పరిష్కరించుకోవాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ 14వ డివిజన్ అధ్యక్షుడు సయ్యద్ ఇంతియాజ్ ఎన్టీఆర్ నగర్ శాఖ అధ్యక్షుడు ఈర్ల రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

